సమీక్ష గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 226 పేజీలు: 12 వెల: 6.50

'ప్రకాశం' వద్ద ముమ్మరంగా బోట్ల వెలికితీత పనులు 2లో
రూ. 2వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు 9లో



# కామ్రేడ్ ఏచూరి ఇక లేరు

**ఎయిమ్స్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూసిన సిపిఎం అగ్రనేత**

**పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చిరకాలం సేవలు**

**రాజ్యసభ సభ్యునిగా, ఆర్థికవేత్తగా బహుముఖ ప్రశంసలు అందుకున్న నేత**

**ఎయిమ్స్‌కు అప్పగించనున్న ఏచూరి భౌతిక కాయం**

**ప్రధాని మోదీ, సిఎం మమత, సిఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రుల సంతాపం**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నేత, మార్క్సిస్టు యోధుడిగాపేరున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టున(సిపిఐఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూ శారు. గత కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఏచూరి గురువారం మధ్యాహ్నం 3.15 మరణించారు. 72 సంవత్సరాల సీతారాం ఏచూరి విద్యార్థి నాయకుడి నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. చిన్నప్పటి నుంచి ప్రశ్నించేతత్వం ఉన్న ఏచూరి విద్యార్థి దశలో భారత విద్యార్థి ఫెడరేషన్‌లో చేరి విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఎస్‌ఎఫ్‌ఐలో పచేస్తున్న క్రమంలోనే సిపిఎం పార్టీలో చేరిన ఏచూరి అంచలంచెలుగా ఎదుగుతూ కేంద్రకమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా.. చివరికి పార్టీ అత్యున్నతపదవి అయిన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2015లో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి.. మరణించే వరకు అదే పదవిలో కొనసాగారు. ఏచూరి పార్థివ దేహాన్ని ఈ నెల 14న ఢిల్లీలోని పార్టీ జాతీయ కార్యాలయం ఏకేజీభవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచను న్నారు. అనంతరం ఆయన దేహాన్ని పరిశోధనల కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి అందజేయనున్నారు. సీతారాం ఏచూరి పార్థివ దేహానికి అంత్యక్రియులు ఉండవని పార్టీ ప్రకటించింది.

**1952లో చెన్నైలో పుట్టిన ఏచూరి..**

సీతారాంఏచూరి 1952, ఆగస్టు 12న చెన్నైలో జన్మించచారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ..

>>2

# రైతుల కోసం ఎంఎస్‌ఎంఇ పార్కులు

**గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు**

**హార్టీకల్చర్, ఆక్వా పంటల ఫుడ్ ప్రాసెసింగ్‌కు సహకారం**

**వ్యవసాయ ఉత్పత్తులకు ఆహార శుద్ధి**

**సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**



గురువారం సచివాలయంలో ఎంఎస్‌ఎంఇ , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల భాగస్వామ్యంతో గ్రామాలలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆ దిశలో వారిని ప్రోత్సహించేందుకు ఎంఎస్‌ఎంఇ పార్కులు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్‌ఎంఇల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న ఎంఎస్‌ఎంఇ పార్కులను త్వరత గతిన పూర్తిచేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రమలను ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్

>>2

# ఇది జాతీయ విపత్తు

**కేంద్రం తగిన సాయం అందించాలని కోరిన సిఎం చంద్రబాబు**

**ముఖ్యమంత్రితో కలిసి వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం**

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వరదల వలన చోటు చేసుకున్న పరిస్దితులను జాతీయ విపత్తుగా గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం ఎపి లోని ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు.బాపట్ల జిల్లాల్లో రెండురోజుల పాటు పర్యటించింది. గురువారం సాయంత్రం ఈబృందం సిఎం చంద్రబాబును ఆయన చాంబర్‌లో కలుసుకుంది.రాష్ట్రంలో ఎన్యూమరేషన్ గురించి సిఎం చంద్ర బాబుకు వివరించింది.ఇందుకు సంబంధించిన పలు అంశాలను సిఎంకు తెలిపింది.వరద బాధితుల్లో ప్రభుత్వం కచ్చితంగా తమకు అండగా ఉంటుందనే నమ్మకం కన్పించిందని సిఎం చంద్రబాబు కేంద్ర బృందం తెలిపింది. ఇది గొప్ప విషయంగా వ్యాఖ్యానించారు.60 ఏళ్ల తరువాత భారీ విపత్తును చూసినట్లు ప్రజలు తమకు తెలిపారని వారు సిఎం చంద్రబాబుకు తెలిపారు.వారిలో భయం,ఆందోళన లేవని కచ్చితంగా ప్రభుత్వం అండగా ఉంటుందనే విశ్వాసం కన్పించిందన్నారు.ఇప్పటికే వరద నష్టం గురించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. రూ.6882 కోట్లు వరద సహాయాన్ని ఇవ్వాలని కోరింది.ఈ నివేదిక కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు అందించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలు కారణంగా విపత్తు తలెత్తిందన్నారు.తమ రాష్ట్రంలో వచ్చిన విపత్తు సాధారణమైందిగా భావించవద్దని, గతంలో వచ్చిన వరద మాదిరిగా చూడవద్దన్నారు.రికార్డు స్దాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతాకుతలం చేసాయన్నారు. కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందానికి చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్లు వర్షం కురిసిందన్నారు. కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడు

>>2



గురువారం కేంద్ర బృందానికి వరద విపత్తుపై ప్రభుత్వ నివేదికను అందిస్తున్న సిఎం చంద్రబాబు



**ఆసియా పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ఆసియా పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న రెండవ ఆసియా, పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సులో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. రామ్మోహన్ నాయుడి పేరును సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ బలపరిచింది.

మిగతా సభ్యదేశాలన్నీ ఆమోదం తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవ మైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం తరఫున దక్కిన ఈ గౌరవాన్ని తాను బాధ్యతగా స్వీకరిస్తానని పేర్కొన్నారు. విమాన యాన రంగాన్ని సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు సభ్యదేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# బదలీల గడువు పొడిగింపు

**ఉద్యోగులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం**

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల బదిలీల చేపట్టేందుకు గడువును మరోసారి పొడిగించింది. గతంలో గడువు పొడిగించిన ప్రకారం. ఈ నెల 15వ తేదీ వరకు బదిలీలపై నిషేధం ఎత్తివేసింది. అయితే, 16వ తేదీ నుంచి బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్ అయితే ఉద్యోగుల బదిలీల గడువును మరోసారి పొడిగించిది రాష్ట్ర ప్రభుత్వం. సెప్టెంబరు 22 తేదీ వరకు గడువును పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇక సెప్టెంబరు 23 తేదీ నుంచి బదిలీలపై నిషేదం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఎక్సైజ్ శాఖ బదిలీల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అక్టోబర్ 1 తేదీన ఆ శాఖ బదలీల్లో నిషేధం వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. కాగా బదలీల్లో గందరగోళ పరిస్థితులు ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. వివిధ శాఖలు బదిలీలతో ఇబ్బందులు పడుతుంటే మరికొందరు ఉద్యోగులు వివిధ ఉద్యోగ సంఘాలను అడ్డంపెట్టుకుని బదలీ కాకుండా చూసుకుంటున్నారట. దాని కోసం ఆయా ఉద్యోగ సంఘాల నుంచి ఆఫీసర్ బేరర్స్ లెటర్స్ సంపాదించి బదలీల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి ఉద్యోగ సంఘాలకు ఇటువంటి వాటి ప్రోత్సహించవద్దని హెచ్చరించింది.తప్పుడే మార్గంలో ఉద్యోగులకు ఆఫీసర్ బేరర్స్ ఇతర పోస్టుల్లో లెటర్స్ ఇవ్వొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, వరదల నేపథ్యంలో ప్రభుత్వం యంత్రాంగం మొత్తం వరద సహాయక చర్యల్లో ఉండడంతో ఇప్పుడు మరోసారి ఉద్యోగుల బదిలీల గడువును ప్రభుత్వం పొడిగించినట్టుగా సమాచారం.



ఘాట్ రోడ్‌లో కారుపై పడిన కంటైనర్

**భాకరాపేట ఘాట్‌లో ఘోర ప్రమాదం**

# కారుపై పడిన కంటైనర్

**ముగ్గురు దుర్మరణం**

**మరొకరి పరిస్థితి విషమం**

**చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రక్తదాహం తీరని రహదారిపై ఛిద్రమైన దేహాలు చూపరులను భీతావహులను చేస్తూ భాకరాపేట ఘాట్ రోడ్డులో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరు పతి జిల్లా, చంద్రగిరి మండలం, తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి భాకరాపేట ఘాట్ రోడ్డుపై మలుపు వద్ద అదుపు తప్పిన కంటైనర్ ఎదురుగా వస్తున్న కారుపైపడింది. ఈ ప్రమా దంలో ముగ్గురు మునివెంకటరెడ్డి, రమేష్‌మూర్తి, సహా మరొకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తేజేష్ కుమార్‌ను విషమ పరిస్థితుల్లో తిరుపతి రుయాకు తరలించారు. ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు వివరాలమేరకు..కలకడ నుండి చెన్నైకి టమోట లోడ్‌తో వస్తున్న కంటై

>>2

# వరద నష్టంపై అమిత్‌షాకు నివేదిక



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నివేదికను అందిస్తున్న మంత్రి శివరాజ్ చౌహాన్

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణను అతలాకుతలం చేసిన వర్షాలు, వరదల ప్రభావం గురించి కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నివేదిక సమర్పించారు.

ఈ విషయాన్ని ఆయన తన ఎక్స్ ఖాతాలో లో వెల్లడించారు. రెండు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీ లించిన ఆయన జరిగిన నష్టంపై హోంమంత్రికి ప్రాథమిక నివేదికి అందించినట్లు తెలిపారు.ఏపీలో వరద నష్టం జరిగిన ప్రాంతాల్లో శివరాజ్ చౌహన్ పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేసారు.

క్షేత్రస్దాయిలో వరద కారణంగా కలిగిన దుస్దితిని గమనించారు.విజయవాడ కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సీఎం చంద్రబాబుతో కలిసి సమావేశమయ్యారు.

అధికారుల నుంచి ఆయన పలు అంశాలపై సమా చారాన్ని తీసుకున్నారు. వరదల స్దితిపై నివేదికను రూపొందించి, వెంటనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి రాష్ట్రానికి తగిన పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# మంత్రి సంధ్యారాణికి తప్పిన ప్రమాదం



మంత్రి సంధ్యారాణి

**పోలీసు సిబ్బందికి గాయాలు**

**కాన్వాయ్‌ని ఢీకొన్న వాహనం**

**రామభద్రపురం (ఉమ్మడి విజయనగరం జిల్లా) సెప్టెంబరు12 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి ప్రమాదం తప్పింది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. కానీ ఈ రోడ్డు ప్రమాదంలో ఆమె కాన్వాయ్‌లోని పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో ఉన్న పోలీసు సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈఘటనకు సంబంధించిన

>>2



ప్రమాదానికి గురైన ఎస్కార్ట్ వాహనం

# 5.64 లక్షల ఎకరాల్లో భారీగా పంటనష్టం


**తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న మాగాణి పైర్లు**

**రూ. 1244 కోట్లమేర నష్ట పోయిన రైతులు**

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీవర్షాలు కారణంగా ఏపీలో భారీ నష్టం వాటిల్లింది.అంచనాలకు మించి ఈ నష్టం ఉంది.మాగాణి పైర్లు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. 19 జిల్లాల్లోని 5.64 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఒక్క వ్యవసాయ శాఖ పరిధిలోనే 5.33 లక్షల టన్నుల ఉత్పత్తికి నష్టం కలిగింది. సుమారు 3 లక్షల మంది రైతులు రూ. 1244 కోట్ల మేరకునష్టపోయారు. మత్స్యశాఖ పరిధిలో 9 జిల్లాల్లో చేపల చెరువులు ,పడవలు వలలు తదితర రూపంలో మత్స్యకారులకు నష్టం జరిగింది. రూ.142 కోట్ల ఉత్పత్తిని రైతులు నష్టపోయారని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రాష్ట్ర విపత్తు నిబంధనలు ప్రకారం రూ.390 కోట్ల పెట్టుబడి రాయితీ ఇవ్వాల్సి ఉంటుందని నివేదిక రూపొందించారు. వ్యవసాయ ఉద్యాన, మత్స్య శాఖల పరిధిలో మొత్తం పంట నష్టం రూ.1600 కోట్ల వరకు ఉంటుందని అంచనా. సీఎం చంద్రబాబు రైతులను ఆదుకునేందుకు మరింత సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పెట్టుబడి సాయం మరింత అధికంగా చెల్లించే అవకాశం ఉంది. అధికారులు, సిబ్బంది ప్రస్తుతం పంట నష్టం అంచనాల్లో నిమగ్నమయ్యారు. వరి , మిరప, పసుపు, పత్తి తదితర పంటలకు నిబంధనల ప్రకారం హెక్టారుకు రూ.17వేలు ఇవ్వాలి. రూ.25వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. అంటే ఎకరానికి రూ.10వేల వరకు అందుతుంది.

13-9pg2exHMNWJQE.qxd:13-9pg2exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో జరిగిన పౌర విమానయాన సదస్సులో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

# ప్రత్యేక యాప్ ద్వారా పెట్టుబడి సాయం

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వరి రైతులకు ఎకరాకు 10 వేల చొప్పున సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. ఆయన వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, డైరెక్టర్ ఢిల్లీరావు ఉద్యానశాఖ కమిషనర్ శ్రీనివాసులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు సాయం అందించే కమిషనర్ శ్రీనివాసులు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులకు సాయం అందించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. రైతుకు జరిగిన నష్టాన్ని యాప్‌లో నమోదు చేసి సామాజిక తనిఖీ నిర్వహించిన తర్వాత పెట్టుబడి సాయం చెల్లిస్తామని వివరించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు రూ.390 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనాల రూపొందించామని అధికారులు మంత్రికి వివరించారు. రైతులకు పంట నష్టాన్ని వెంటనే అందిస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పంట నష్టం అంచనా విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఏఒక్కరైతుకు అన్యాయం జరుగకూడదన్నారు.

# ఎంఎస్ఎంఇ పార్కులు

>> ఎంఇ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం ఆదేశించారు. నిర్దేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే ఆటోమేటిక్‌గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలని వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉందని దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లస్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఇకి క్రెడిట్ గ్యారెంటీకి రూ.100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా, వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్ ఆక్వా కల్చర్ ఉత్పత్తులకు ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సీఎంఅన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సీఎం అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని వాటిని ప్రోత్సహించాలని సీఎం అన్నారు. ఆయాప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప , పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రుల, అధికారులు పాల్గొన్నారు.



గురువారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులను జ్ఞాపికతో సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# సిఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఆయన సతీమణి పద్మావతిరెడ్డి సిఎం చంద్రబాబును గురువారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సచివాలయంలోని సిఎం చంద్రబాబు కార్యాలయంలో ఉత్తమ కుమార్‌రెడ్డి ఆయన సతీమణి చంద్రబాబును కలుసుకున్నారు. వారిని సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి,జ్ఞాపికను అందించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు అడుగులు వేయాలని చంద్రబాబు,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడినట్లు సమాచారం.ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు వరదల వల్ల కలిగిన నష్టంపైన ఉభయులు మధ్య ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

# ముమ్మరంగా బోట్ల వెలికితీత పనులు

## - మంత్రి నిమ్మల

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన బోట్లను వెలికి తీసే పనుల ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పడవ తొలగింపు పనులను ఆయన గురువారం పరిశీలించారు. డైవింగ్ టీమ్ నది లోపలకెళ్లి నిరంతరం బోటును కోస్తున్నారని చెప్పారు. పడవ దృఢంగా ఉండటం వల్ల కోత ఆలస్యమవుతోందని తెలిపారు. ఇప్పటివరకు ఒక బోటును 70శాతం మేర కోశారని పేర్కొన్నారు. మరో 10 మీటర్ల వరకు కోయల్సి ఉందని చెప్పారు. అది రెండు బాగాలయ్యాక బయటకు తరలించే పనులు ప్రారంభిస్తామని వివరించారు. కచ్చులూరులో గోదాట్లో మునిగిన బోటును తొలగించిన అబ్బులను రప్పిస్తున్నామన్నారు. కాసేపట్లో అబ్బులు టీమ్ వచ్చి బోట్లను బయటకు తీసే పని ప్రారంభిస్తుందని నిమ్మల రామానాయుడు చెప్పారు.

# ప్రకాశం బ్యారేజీని సందర్శించిన కేంద్ర సహాయక బృందం

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరంలోని ప్రకాశం బ్యారేజీని కేంద్ర సహాయకబృందం సందర్శించింది. బ్యారేజీ నీటి ప్రవాహం తదితర విషయాలను జలవనరుల శాఖ అధికారులు వారికి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఇఎన్‌సీ వెంకటేశ్వర్లు కేంద్రబృందానికి అందజేశారు. ఈ నెల 1న రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కు వరద వచ్చిందని తెలిపారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పరిస్థితి ముంపునకు సంబంధించిన వివరాలను కేంద్ర బృందం దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

# ఏచూరి ఇక లేరు

>> తల్లి కల్పకం ఏచూరి, తండ్రి ఆర్‌టిసిలో ఇంజనీర్‌గా పనిచేయగా.. తల్లి ప్రభుత్వ ఉద్యోగిగా చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మోహన్ కందా ఐఎఎస్ సీతారాం ఏచూరి మేనమామ. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే కొనసాగింది. హైదరాబాద్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్‌ను పూర్తి చేశారు ఏచూరి, అనంతరం 1970 ఢిల్లీ వెళ్లి అక్కడి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో చేరి.. సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో జాతీయస్థాయిలో ర్యాంకర్‌గా నిలిచారు.

ఆ తరువాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో అర్థశాస్త్రంలో బిఎను పూర్తి చేసిన ఏచూరి .. అక్కడి నుంచి ఎంఏ చదవడానికి జేఎన్‌యూలో చేరారు. పీహెచ్‌డీలో చేరినప్పటికీ ఎమర్జెన్సీ సమయంలో అతను అరెస్టు కావడంతో.. పీహెచ్‌డీని పూర్తి చేయలేకపోయారు సీతారాం ఏచూరి.

**1974లో ఎస్ఎఫ్ఐలో చేరిక**

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)లో 1974లో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1975లో జేఎన్‌యూలో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో విజయం సాధించారు.

వరసుగా మూడుసార్లు జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ సమయంలోనే సిపిఎం పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితుడైన ఏచూరి సీపీఎం పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు.

ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ అధ్యక్షుడిగా ఆ తరువాత జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సీపీఎంలో కొనసాగుతున్న సీతారం ఏచూరి 1984లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం 8 సంవత్సరాల తరువాత 1992లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ జాతీయ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరణించే వరకు ఆయన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2005 నుంచి 17 వరకు 12 సంవత్సరాలపాటు అంటే రెండు దఫాలు పశ్చిమబెంగాల్ నుంచి రాజ్యసభ్యుడిగా కొనసాగారు.

**ఏచూరి కుటుంబం..**

సీతారాం ఏచూరి మొదటి భార్య వీణా మంజుదార్ కూతరు ఇంద్రాణి మంజుదార్. వారికి ఇద్దరు సంతానం. ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు ఆశిష్ 2021లో కొవిడ్‌తో మరణించాడు. రెండో భార్య సీమా చిస్తి. గతంలో ఆమె బిబిసి హిందీ ఢిల్లీ ఎడిటర్‌గా పనిచేశారు. కుమార్తె ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా.. ఒక కుమారుడు జర్నలిస్టుగా కొనసాగుతున్నారు.

**ప్రజా సమస్యలే ఏజెండాగా..**

పుట్టిన సామాజికవర్గానికి కాకుండా తాను నమ్ముకున్న శ్రామిక వర్గానికి నిత్య అండగా నిలబడ్డారు సీతారాం ఏచూరి. ఎప్పుడు పేద ప్రజల తరపునే ఉంటూ .. తన జీవిత కాలం పేదల సమస్యల పరిష్కారానికి అంకితమిచ్చారు. ప్రజా సమస్యలతోపాటు.. ఇతర అంశాలపై పార్లమెంట్‌లోనూ తన గళం విప్పారు సీతారాం ఏచూరి.

2005 నుంచి 2017 వరకు 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం హయాంలో కామన్ మినిమమ్ ప్రొగ్రామ్(సీఎంపీ)ని రూపొందించడంలో ఏచూరి మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరంతో కలిసి కీలకంగా వ్యవహారించారు. ఈ సమయంలో ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది.

ఆ తరువాత 2004లో యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్(యూపీఏ) సంకీర్ణ ప్రభుత్వం నిర్మాణంలోనూ సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారు. సీతారాం ఏచూరి 8 బాషల్లో అనర్ఘళంగా మాట్లాడగలరు.

**ఏయిమ్స్‌కి ఏచూరి పార్థీవ దేహం..**

సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్థీవ దేహాన్ని ఈ నెల 14న పార్టీ జాతీయ కార్యాలయం ఏకే గోపాలన్ భవన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. ఉదయం 11 గంగటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం ఏచూరి కోరిక మేరకు ఆయన భౌతిక కాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం ఏయిమ్స్‌కి అప్పగించనున్నారు.

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణంతో పార్టీ వారం రోజులపాటు సంతాప దినాలుగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వారం రోజులపాటు సంతాప సూచకంగా పార్టీ ఆఫీసుల్లో ఎర్ర జెండానను అవనతం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

# జాతీయ విపత్తు

>> రాలేదన్నారు. బ్యారేజీ సామర్థ్యం గరిష్టంగా 11,90 లక్షల కూసెక్కులు అన్నారు.మొన్నటి వరదలకు11,43 లక్షల కూసెక్కుల వరద వచ్చిందన్నారు.ఇదే ఇప్పటి వరకు రికార్డు అన్నారు.నదికి ఒక వేళ 14లక్షల క్యూసెక్కుల వస్తే పరిస్థితి ఏమిటనేది ఆలోచించాలన్నారు. రోడ్లు ,ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతింది.పంటలకు తీరని నష్టం వాటిల్లింది. సర్వం కొల్పోయి తీరని నష్టంలో ఉన్న రైతులను ఆదుకునేందుకు మంచి ప్యాకేజీ ఇవ్వాలన్నారు.కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. అంతే కాకుండా ఇళ్లు దెబ్బతిని,గృహ వస్తువులు,విద్యుత్తు సదుపాయం కొల్పొయిన సామాన్య,మధ్యతరగతి వారిని ఆదుకోవాలన్నారు.ఎంతో కష్టపడి ప్రజలకు వరద సహాయక చర్యలు అందించామన్నారు. మంత్రులు, ఎంఎల్ఏలు,ఎంపీలు అని లేదు,చిన్న ఉద్యోగి,ఐఎస్,ఐపిఎస్ అధికారి అనిలేదు,మాతో పాటు వరద సహయక చర్యల్లో నిద్రాహరాలు మాని పాల్గొన్నారు.అందుకే ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని నమ్ముతున్నారన్నారు.మీరు క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా చూసారు. మా పరిస్థితిని కేంద్రానికి వివరించండి.రాష్ట్రానికి అండగా నిలవండంటూ సిఎం చంద్రబాబు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 13-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
దశమి రా.10.30
పూర్వాషాఢ రా.9.35
వర్జ్యం : ఉ.7.21-8.56
దు.ఉ.8.31-9.20 (2) మ.12.37-1.26
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

**వృశ్చికం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి-వ్యాపారాలలో లాభాలుపొందుతారు.

**కుంభం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 180576
2nd Prize Rs.7000/- 15983
3rd Prize Rs.3500/-
18665 31452 62238 71933 74573
75484 75639 89225 90928 91527
4th Prize Rs.200/-
1087 1266 2696 3305 4068
6744 7349 8229 9094 9704
5th Prize Rs.100/-
0504 4547 4635 4832 6017
6049 6768 7377 8204 9993
6th Prize Rs.50/-
0168 1740 4092 6267 7562 8971
0444 1758 4153 6285 7566 9031
0585 2073 4361 6383 7596 9206
0597 2366 4790 6441 7688 9236
0628 2369 4987 6446 7731 9338
0639 2513 5039 6463 7817 9402
0763 2515 5147 6464 7922 9413
0810 2520 5178 6611 7944 9477
0837 2655 5194 6800 8143 9498
0906 2846 5203 6865 8200 9504
0931 3587 5264 6875 8254 9607
1177 3595 5339 6903 8281 9737
1359 3635 5474 7053 8435 9763
1382 3679 5738 7185 8503 9916
1532 3785 5870 7223 8561 9932
1552 3817 5905 7336 8714
1701 3978 6146 7387 8919

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 852628
2nd Prize Rs.7000/- 61861
3rd Prize Rs.3500/-
14749 19562 29483 45959 56294
57195 59985 63673 74782 85477
4th Prize Rs.200/-
0368 0724 0837 0959 1623
5584 6589 8881 9541 9855
5th Prize Rs.100/-
3185 4443 4871 5445 6465
7611 8655 8953 9177 9727
6th Prize Rs.50/-
0004 1409 3588 5336 7149 8285
0060 1525 3620 5345 7165 8329
0074 1578 3676 5389 7237 8348
0128 1737 3719 5522 7266 8355
0150 1969 3720 5710 7287 8392
0231 2062 3821 5836 7386 8731
0277 2336 4149 5927 7487 9022
0295 2386 4185 6002 7491 9059
0511 2444 4348 6084 7550 9088
0523 2448 4418 6269 7555 9119
0621 2509 4523 6407 7648 9324
0696 2753 4532 6697 7666 9549
1056 2766 4541 6812 7887 9691
1207 2832 4704 6887 7958 9904
1251 2890 4837 6944 8005 9963
1257 3013 5086 6988 8031
1292 3576 5176 7112 8213

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 671146
2nd Prize Rs.7000/- 52703
3rd Prize Rs.3500/-
02324 09626 13413 17750 33157
33750 47403 54506 70660 77315
4th Prize Rs.200/-
0588 1851 2641 3323 3958
4085 7688 8009 8308 9963
5th Prize Rs.100/-
0087 1081 1223 4751 5094
6469 7083 7578 7824 9479
6th Prize Rs.50/-
0180 1766 3831 5803 7364 8993
0221 1800 3844 6318 7534 9009
0247 1995 3860 6355 7547 9020
0307 2392 3996 6413 7551 9039
0419 2579 4078 6563 7562 9059
0662 2590 4209 6631 7579 9161
0745 2671 4215 6765 7779 9186
0997 2753 4342 6792 8062 9199
0999 2755 4463 6817 8142 9385
1030 2821 4504 6840 8202 9401
1071 3125 4629 6880 8208 9564
1085 3145 5177 7066 8263 9574
1335 3301 5290 7070 8340 9745
1399 3374 5407 7182 8640 9773
1446 3429 5470 7267 8900 9981
1602 3440 5545 7281 8928
1729 3674 5663 7328 8933

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 777256
2nd Prize Rs.7000/- 60339
3rd Prize Rs.3500/-
45369 60646 60725 64375 68430
71226 88221 89474 89837 92534
4th Prize Rs.200/-
0627 2261 3300 5197 5968
6761 8041 8675 8842 9859
5th Prize Rs.100/-
0249 0296 0635 1822 1943
4071 4852 6742 6803 7274
6th Prize Rs.50/-
0032 1254 3398 5341 7317 8272
0109 1287 3400 5539 7378 8276
0248 1398 3408 5542 7399 8426
0574 1445 3503 5853 7419 8471
0601 1730 3521 6008 7540 8508
0656 1872 3524 6131 7580 8612
0746 2338 3664 6256 7624 8690
0765 2372 3707 6436 7644 8878
0860 2462 4115 6522 7734 8937
0902 2593 4160 6542 7752 9216
0917 2600 4392 6607 7763 9381
0970 2700 4674 6709 7815 9534
1067 2799 4683 6858 7927 9577
1090 2849 4765 7166 7982 9824
1119 2859 4904 7170 8051 9931
1184 3120 5115 7179 8160
1200 3385 5211 7202 8166

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 451966
2nd Prize Rs.7000/- 76457
3rd Prize Rs.3500/-
00630 00960 05794 21094 23930
71519 80923 88354 94602 99004
4th Prize Rs.200/-
0369 1259 1369 2545 2811
3449 4806 5892 8189 8573
5th Prize Rs.100/-
0809 0860 3547 4453 4536
6983 7351 7642 8152 9818
6th Prize Rs.50/-
0010 1958 4422 5300 6688 8436
0199 2193 4493 5447 6829 8523
0204 2335 4494 5593 6936 8665
0470 2820 4592 5735 7259 8744
0478 2863 4612 5838 7300 8817
0539 2984 4722 5883 7589 8860
0771 3090 4793 5988 7625 8871
0943 3118 4851 6055 7630 8949
1029 3332 4885 6138 7792 9361
1046 3334 4887 6153 7798 9378
1172 3506 4902 6166 7864 9438
1185 3534 4911 6192 7880 9462
1502 3573 4946 6219 8125 9635
1514 3699 5033 6493 8228 9640
1622 4087 5055 6613 8250 9877
1647 4127 5108 6619 8254
1767 4369 5157 6637 8421

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 438973
2nd Prize Rs.7000/- 60684
3rd Prize Rs.3500/-
02644 02848 03852 16290 29136
29552 38968 45966 53646 92485
4th Prize Rs.200/-
1867 2390 3244 5280 5551
6546 6621 8498 8582 9183
5th Prize Rs.100/-
0567 0786 0907 1537 4297
5002 5567 6937 8402 8694
6th Prize Rs.50/-
0359 1878 3150 5353 7079 8663
0438 1879 3194 5367 7110 8754
0459 1943 3337 5394 7132 8758
0498 2014 3342 5440 7176 8875
0570 2095 3399 5611 7185 8942
0593 2146 3488 6008 7209 9027
0725 2147 3664 6057 7523 9122
0972 2358 3760 6329 7662 9135
0987 2387 3809 6566 7708 9252
0992 2458 4127 6579 7741 9349
1065 2486 4372 6588 7857 9408
1145 2803 4704 6604 7924 9460
1298 2839 4855 6891 7996 9474
1536 2869 4920 6924 8136 9527
1605 2897 5079 7015 8186 9550
1681 2913 5278 7023 8465
1769 3092 5295 7046 8640

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 127415
2nd Prize Rs.7000/- 49449
3rd Prize Rs.3500/-
02263 18952 26845 28195 30234
35949 48449 50150 67139 97841
4th Prize Rs.200/-
0991 2887 3544 5532 5888
6427 6515 6536 8159 8180
5th Prize Rs.100/-
0316 2205 3033 4789 7255
8111 8173 8240 8791 9364
6th Prize Rs.50/-
0005 2331 3744 5735 6871 8416
0036 2411 3797 5790 6982 8792
0093 2490 3982 5890 6983 8818
0658 2520 4003 5924 7159 8883
0702 2867 4129 6013 7170 9091
0732 3122 4202 6061 7198 9126
1164 3126 4510 6306 7247 9249
1263 3170 4735 6378 7297 9314
1337 3179 4893 6468 7316 9383
1530 3231 4971 6483 7537 9437
1634 3275 5176 6555 7759 9542
1689 3315 5322 6563 7978 9569
1747 3321 5539 6584 8060 9625
1868 3342 5546 6656 8118 9659
1931 3505 5614 6672 8132 9720
2027 3592 5677 6777 8142
2081 3741 5690 6836 8385

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 858160
2nd Prize Rs.7000/- 05721
3rd Prize Rs.3500/-
02985 07559 12961 30835 32275
33216 40268 65083 83427 97840
4th Prize Rs.200/-
0303 0398 0494 1337 2026
2028 3054 3293 4000 9851
5th Prize Rs.100/-
0465 2771 3283 6526 6555
6784 8179 8614 8845 9016
6th Prize Rs.50/-
0622 2301 4241 5676 7653 9066
0669 2318 4315 5901 7774 9086
0673 2397 4401 6186 7846 9129
0930 2567 4408 6207 7938 9340
1175 2788 4624 6379 8114 9346
1312 2861 4636 6596 8231 9399
1348 2986 4780 6645 8246 9433
1435 3026 4811 6708 8350 9454
1570 3212 4833 6744 8390 9473
1669 3269 4866 6959 8474 9590
1740 3356 4876 6995 8515 9603
1813 3545 5224 7033 8758 9604
1856 3550 5288 7242 8778 9640
1884 3635 5396 7286 8810 9732
1954 3675 5473 7311 8873 9952
2005 3844 5516 7382 8926
2266 4031 5593 7446 8932

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 927804
2nd Prize Rs.7000/- 80030
3rd Prize Rs.3500/-
04852 08530 08602 21166 40829
43869 46349 47104 72707 81288
4th Prize Rs.200/-
0130 1344 3499 5316 5529
6041 6347 6616 8553 8971
5th Prize Rs.100/-
0698 0941 2346 4459 4492
5158 7684 7796 8317 9854
6th Prize Rs.50/-
0044 1722 3825 5302 7453 9059
0078 2190 3834 5468 7599 9073
0142 2193 4228 5535 7696 9161
0176 2337 4244 5563 7717 9240
0313 2405 4326 5805 7865 9300
0315 2595 4404 5891 8001 9329
0525 2718 4514 5918 8112 9394
0583 2812 4554 6247 8259 9633
0595 2957 4590 6274 8408 9667
0695 3008 4676 6557 8606 9721
0715 3281 4681 6803 8617 9858
0812 3312 4708 6838 8728 9859
1114 3331 4777 7140 8737 9871
1168 3364 4808 7152 8805 9899
1289 3470 4934 7173 8907 9977
1615 3504 5000 7232 8966
1634 3738 5070 7335 9004

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 886321
2nd Prize Rs.7000/- 56044
3rd Prize Rs.3500/-
15967 18220 47166 57619 59642
79300 81581 84972 87211 95790
4th Prize Rs.200/-
1107 1617 1803 2095 3695
4590 4845 8254 8291 9288
5th Prize Rs.100/-
0603 2158 3117 3479 5785
5890 6130 6605 9158 9575
6th Prize Rs.50/-
0004 1345 2107 4128 6106 7641
0248 1388 2244 4441 6352 7782
0342 1389 2375 4469 6440 7852
0346 1532 2381 4533 6462 8230
0484 1615 2385 4732 6492 8233
0511 1616 2724 4736 6502 8310
0550 1623 2875 4857 6599 8338
0702 1693 3045 4990 6643 8400
0775 1698 3113 5271 6680 8537
0843 1779 3367 5305 6683 8875
0857 1793 3502 5308 6773 8960
0990 1859 3561 5575 6884 9233
1056 1898 3562 5730 6914 9620
1098 1899 3710 5779 7052 9964
1162 2032 3776 5780 7328 9991
1227 2084 3862 5873 7607
1236 2096 3983 5924 7621

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 281950
2nd Prize Rs.7000/- 57474
3rd Prize Rs.3500/-
13184 24336 35168 46321 46800
68297 79347 79758 81216 92901
4th Prize Rs.200/-
0753 1738 2650 3528 4082
4760 5384 6008 6558 7553
5th Prize Rs.100/-
0181 2481 2829 6175 6194
6423 6761 7561 7712 7912
6th Prize Rs.50/-
0047 2204 3609 4889 7128 8408
0050 2327 3610 4999 7180 8467
0110 2427 3813 5011 7299 8473
0204 2450 3913 5020 7460 8618
0233 2497 3956 5022 7542 8687
0296 2766 3980 5166 7722 8841
0440 2889 4109 5389 7746 9104
0509 2902 4244 5421 7747 9159
0556 3008 4562 5693 7763 9225
0608 3118 4595 5719 7802 9498
0840 3205 4603 5784 7824 9684
1150 3234 4610 6161 7852 9808
1276 3303 4615 6220 7873 9811
1279 3332 4664 6502 8048 9857
1327 3404 4707 6662 8215 9944
1965 3465 4829 6925 8361
2060 3535 4862 7032 8365

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 178695
2nd Prize Rs.7000/- 91788
3rd Prize Rs.3500/-
12300 23358 34446 45309 56334
56717 67738 78947 89882 91352
4th Prize Rs.200/-
0897 0899 1396 2433 3298
5515 5662 8009 8779 9926
5th Prize Rs.100/-
1327 1342 3183 3406 4037
4736 5089 5443 7273 9229
6th Prize Rs.50/-
0177 1511 3767 5073 6849 8089
0185 1542 3853 5082 6898 8250
0291 1657 3875 5450 6900 8253
0339 1745 3948 5499 6994 8275
0378 1777 3978 5527 7017 8327
0687 1860 4011 5542 7023 8352
0716 2086 4139 5689 7107 8608
0764 2332 4317 5766 7175 8865
0959 2428 4344 6012 7202 8924
1148 2527 4376 6041 7249 9032
1255 2572 4399 6288 7361 9109
1260 2754 4450 6324 7519 9423
1309 2755 4657 6399 7622 9628
1330 2827 4704 6600 7750 9787
1398 2939 4757 6626 7829 9916
1429 3018 4785 6834 7845
1449 3707 5062 6847 8039

# కారుపై పడిన కంటైనర్

>> నర్, తిరుపతి నుండి చిక్‌బళ్ళాపూర్ వెళుతున్న కారు భాకరాపేట ఘాట్‌పై ఎదురెదురుగా వస్తుండగా కంటైనర్ అదుపుతప్పి కారుపై ఒరిగిపోయింది. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్పీ హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని రెండు క్రేన్‌ల సహాయంతో కంటైనర్‌ను తొలగించారు. కారులో నలుగురు ప్రయాణికుల్లో ముగ్గురు దుర్మరణం చెందగా, ఒకరు కారులో చిక్కుకుని వున్నాడు. అతడిని అతి కష్టంమీద వెలికితీసి చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. కంటైనర్ డ్రైవర్ తీవ్రగాయాలతో బయటపడగా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో రోడ్డుకు రెండు వైపులా సుమారు 5 కిలోమీటర్లు మేరకు ట్రాఫిక్ స్థంభించింది.

ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డిఎస్పీ నరశింగప్ప, సిఐలు సుబ్బరామిరెడ్డి, ఇమ్రాన్ భాషా, తమ సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి సంధ్యారాణికి తప్పిన ప్రమాదం

>> వివరాలు ఇలా ఉన్నాయి. సాలూరులో నివాసం ఉంటున్న మంత్రి సంధ్యారాణి గురువారం ఉదయం మెంటాడ మండలంలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు తన కాన్వాయ్‌తో బయలుదేరారు. రామభద్రపురం మండలం బూసాయివలస గ్రామం వద్దకు చేరే సరికి ఒక ఐచర్ వాహనం ఆకస్మికంగా ప్రధాన రహదారి మీదకు వచ్చి, మంత్రి ఎస్కార్ట్‌గా వెళుతున్న పోలీసు వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎస్కార్ట్ వాహనంలో ఉన్న ఐదుగురు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన మంత్రి సంధ్యారాణి గాయపడిన పోలీసులను మెరుగైన చికిత్స కోసం విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్యం అందేవరకూ, వారంతా క్షేమంగా ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు ధృవీకరించేంత వరకూ ఆమె ఆస్పత్రిలోనే ఉన్నారు. కాగా అదృష్టవశాత్తూ గాయపడిన పోలీసు సిబ్బంది ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రోడ్డు ప్రమాదంలో పోలీసు సిబ్బంది గాయపడ్డారని తెలుసుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులైన పోలీసు సిబ్బందిని పరామర్శించారు. గాయపడిన పోలీసుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మరింత మెరుగైన చికిత్స అందించాలని కోరారు. గాయపడిన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులతో ఎస్పీ జిందల్ మాట్లాడి ఆందోళన చెందవద్దని, అవసరమైతే మరింత మెరుగైన వైద్య సహాయాన్ని అందిస్తామని ధైర్యం చెప్పారు.

13-9Pg3exHMNWJQE.qxd:13-9Pg3exHMNWJQE.qxd 01/01/01 9:08 AM Page 1



# సౌత్ ఆసియన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎస్ఆర్ఎం విద్యార్థి



**మంగళగిరి,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో బిఏ చదువుతున్న విద్యార్థి వి.హిమతేజ సౌత్ ఆసియన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2024 పోటీలకు ఎంపి కయ్యాడు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సెప్టెంబర్ 12నుంచి ఈ పోటీలు జరుగుతాయన్నారు. భారత్ తరుపున ఎంపికైన రన్నర్స్ లో హిమతేజ ఒకరు కావడం విశేషం,4ఇంటు 400మీటర్ల రన్నింగ్ విభాగంలో హిమతేజ ప్రతిభను కనబరిచి సౌత్ ఆసియన్ పోటీలకు ఎంపికయ్యాడు.సుమారు పదికి పైగా దేశాల క్రీడాకారులు పాల్గొంటున్న పోటీలకు హిమతేజ ఎంపిక కావడం హర్షణీయమని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ ధీరజ్ పేర్కొన్నారు.



## అటవీ సిబ్బంది త్యాగాలు మరువలేనివి

### :ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అడవుల్లో ఉన్న అమూల్యమైన శ్రీగంధం, ఎర్రచందనం లాంటి వృక్షజాతులు, వన్యప్రాణుల్ని కాపాడటంలో అటవీ సిబ్బంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కొనియాడారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి సేవల్ని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రానికి 37,421 చ.కి.మీ. సుసంపన్నమైన అటవీ సంపద ఉంది. అంకితభావంతో ఆ వనరుల్ని సంరక్షించే క్రమంలో మా ధైర్యవంతులైన సిబ్బంది కొందరు ప్రాణత్యాగాలు చేశారు. వారి ధైర్యం, నిబద్ధత మనందరికీ ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుంది అని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏలేరు వరద ఉద్ధృతి ముంపు ప్రాంతాల్లో పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆరా తీశారు.



# జీవిఎంసిలోకి 64పంచాయితీలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** భీమిలి నియోజకవర్గం లోని 64పంచాయితీలు గల ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాలు జీవీఎంసీలో విలీనానికి ప్రతిపాధించిట్లు భీమలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జీవీఎంసీ లో విలీనానికి ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గం మంతా జీవీఎంసీ పరిధిలోకి రానుందని వెల్లడించారు గురువారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం మండలంలోని 26, పద్మనాభం మండలంలో 22, భీమిలి రూరల్ 16పంచాయితీలు జీవీఎంసీ లో కలపడంపై ఆయా ప్రాంతాల నాయకులు ప్రజా ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయపాలు కూడా తీసుకున్నానని వివరించారు. విలీనానికి వీరందరూ మద్దతు ప్రకటించిన తర్వాతే మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణకు లేఖ రాశనని చెప్పారు. 1.25లక్షల ఓటుర్లు , 2లక్షల జనాభా గల ఈ ప్రాంతాలు విలీనం తర్వాత పదేళ్లపాటు పన్నులు పెరగకుండా మినహాయింపు తీసుకుంటామని ప్రకటించారు 2017లో తమ ప్రభుత్వ హాయంలోనే కాపులుప్పాడ , చేపలుప్పాడ, తదితర పంచాయితీల విలీనమై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. మధురవాడ, భీమిలి పట్టణ ప్రాంతాలు జీవీఎంసీ లో ఉండగా వీటి మధ్యలో ఉన్న ప్రాంతాలు పంచాయితీలలోఉండడం వల్ల పాలనాపరమైన

**- ఎయిర్‌పోర్టు పనులతో పాటు మౌలిక సౌకర్యాల కల్పన మొదలుకావాలి**

**: భీమిలి ఎమ్మెల్యే గంటా గంటా శ్రీనివాసరావు**

ఇబ్బందులు రాకుండా విలీన ప్రతిపాదన చేశామన్నారు. విలీనం తర్వాత ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పదకం పనులు మరో ఏడాదిన్నర చేసుకునే అవకాశముందని పేర్కొన్నారు. 2026 మార్చి నాటికి ప్రారంభమయ్యే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు తగ్గ మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు సమాంతరంగా ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లయ్ ఓంర్ బ్రిడ్జిలు మెట్రో పనుల ప్రణాళిక కూడా రూపొందించాలని చెప్పారు. అభివృద్ధిలో భాగంగానే భీమిలి మెయిన్‌రోడ్డు బీచ్ రోడ్డు లక్ష్మీనరసింహ స్వామి ఆలయం రోడ్డులను విస్తరిస్తున్నామని తెలిపారు. వరదల్లో ప్రజలను ఆదుకోకపోగా, సహాయక చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీపై బ్యాన్ విధించాలని గంటా డిమాండ్ చేశారు జగన్ ఆరోపించిన మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ పదం మొదటిసారి వింటున్నానని ప్రకృతి విలయాలు వ్యక్తుల వల్ల ఎలా నియంత్రించగలరని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబునాయుడ ఇంటిని కాపాడుకోవడానికి వరద నిటిని మళ్లించడం వల్ల విజయవాడకు వరదలు వచ్చాయనడం బుడమేరు వాగును నదిగా ప్రస్తావించిన జగన్మోహన్‌రెడ్డి అవగాహన మీద అనుమానం వస్తుందని తెలిపారు. వేలాదిమంది ప్రజలు కష్టాల్లో ఉంటే పట్టించుకోకుండా జైల్లో ఉన్న అనుచరుడిని పరామర్శించడాన్ని ఏరకంగా చూడాలని నిలదీశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కష్టార్జితం నుంచి 6కోట్ల విరాళం ప్రకటిస్తే రూ.లక్షకోట్లున్న జగన్ రూ.కోటి రూపాయలు మాత్రమే ప్రనకటించారని నాయకుల మధ్య తేడాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు.

సినిమా ఇమేజ్ గల పవన్‌కళ్యాణ్ పాల్గొంటే వరద సహాయ కార్యక్రమాల్లో తొక్కిసలాట జరిగే అవకాశం ఉందనే వరద ఏర్పాట్లను పరోక్షంగా పర్యవేక్షించారని దాన్ని కూడా రాజకీయం చేసిన కుసంస్కారి జగన్ అని దుయ్యబట్టారు. ప్రకృతి విపత్తు నుంచి ప్రజలను త్వరితగతిన తేరుకునేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచానికే రోల్ మోడల్ గా నిలిచారని గంటా శ్రీనివాస్ ప్రశంసించారు.

# సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## మంత్రి కొలుసు పార్థసారధి

**సచివాలయం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా సమాచార పౌరసంబంధాల శాఖలో పనిచేసే అధికారులు,ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకొని మరింత వృత్తి నైపుణ్యాన్ని పెంపొ ఒదించుకోవాలి ్సన అవసరం ఉందని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు.గురువారం రాష్ట్ర సచివాలయంలో సమాచార శాఖ క్షేత్రాధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాచార శాఖ అంటే ప్రభుత్వానికి కళ్ళు,చెవులు,వంటివని ప్రభుత ్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించుటులో ఈ శాఖ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఆయా రంగాలకు చెందిన నిపుణులతో ఉద్యోగులకు తగిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి పార్థసారధి సూచించారు.ప్రస్తుతం సమాచార శాఖ అమలు చేస్తున్న ప్రత్యేక వెబ్ సైట్‌ను మరింత సమర ్ధవంతంగా నిర్వహించడం ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని సకాలంలో ప్రజలకు చేరవేసేందుకు కృషిచేయాలని మంత్రి చెప్పారు .ప్రభుత్వం అమలుచేసే అభివృది ్ధ సంక్షేమ పథకాలకు సంబంధించిన శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రత్యేక డేటా బ్యాంకును ఏర్పాటు చేసుకునేందుకు తగిన మెకానీజాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకై ఒక ప్రత్యేకాధికారిని ఏరా ్పటు చేసుకోవాలని మంత్రి పార్థసారధి చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన విజయ గాధలను మీడియాలో ప్రచురిత మయ్యేలా చూడాలన్నారు.అనంతరం జర్న లిస్టుల ఆరోగ్య పథకం,అక్రిడేషన్ ఇతర అజెండా అంశాలపై చర్చించారు.వివిధ ఖాళీల భర్తీ,వాహనాలు సమకూర్చడం వంటి ఇతర వ్యవస్థాపరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని దానిపై ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పార ్ధసారధి చెప్పారు. సమావేశంలో సమాచార పౌరసంబందాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అక్టొబర్ 31లోగా నూతన అక్రిడేషణ్ విధానాన్ని రూపొందిస్తా మన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకంలో కొన్ని మార్పులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లాల వారీగా ఖాళీలు, సమా కూర్చాల్సిన వాహనాలు, ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో సమాచార సంయుక్త సంచాలకులు,ముఖ్య సమాచార ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్లు,రీజనల్ ఇన్ఫరే ్మషన్ ఇంజనీర్లు, ఏడీలు,డిఐ పిఆర్‌ఓ పాల్గొనా ్నరు.

# నీరు పుష్కలంగా ఉన్నా ఇవ్వలేని దుస్థితి

**- ఐఎబి సమావేశం వాయిదా బాధాకరం - తక్షణం నీటి విడుదల ప్రక్రియ, తేదీలు ఖరారు చేయాలి - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా రైతాంగానికి ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతాంగం ఏకంగా 5 లక్షల ఎకరాలకుపైగా విత్తనం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం తర్వాత తొలిసారి అనంతపురంజిల్లాకు విచ్చేసిన అనంతను గురువారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిపోయాక కుంగిపోవడం, గెలిచాక పొంగిపోవడం తమకు తెలియదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేద, బడుగు బలహీన వర్గాలకు, రైతాంగానికి తోడుగా ఉంటామని తెలిపారు. తమకు అధికారం కొత్త కాదు.. ప్రతిపక్షం కొత్త కాదని అన్నారు. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరూ



కలిసి కట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షించుకుంటామని, క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ సిపి పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయ్యిందని, కేవలం ఫించన్లు ఇవ్వడం మినహా చేసిందేమీ లేదని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన కూడా చేయలేకపోతున్నారని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, సమస్యలను పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే వైసిపి శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు అదుపతప్పాయని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సుమారు 5 లక్షల ఎకరాలకు పైగా విత్తనం వేయలేని పరిస్థితి నెలకొందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వేసిన పంట కూడా చేతికందే పరిస్థితి లేదని అన్నారు. అనంతపురం జిల్లాలో 68 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 52 శాతం వరకు మాత్రమే పంటల సాగు జరిగిందన్నారు. ఈ ఖరీఫ్‌లో జులై, ఆగస్టు మాసాల్లో విత్తనాలు వేయని పరిస్థితి నెలకొందని, జూన్‌లో సాగు చేసిన పంటలు కూడా చేతికందని దయనీయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబి) సమావేశం వాయిదా వేయడం బాధాకరమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. విజయవాడలో వరద సమస్య ఉందని మీటింగ్ వాయిదా వేశారని, ఇక్కడ రైతాంగంకూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉందని గుర్తు చేశారు. తక్షణం ఐఏబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు, తేదీలు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కూడా చర్చించినట్లు చెప్పారు. ఇటీవల తుంగభద్ర డ్యాం వద్ద గేట్ సమస్య వచ్చిందని, ఇప్పుడు డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు.



## వరద బాధితులకు అక్షయపాత్ర సహకారం

**- కోటియాభై లక్షల రూపాయల విలువైన పదివేల నిత్యావసర కిట్ల సరఫరా**

**మంగళగిరి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో విజయవాడ,గుంటూరు వరద బాధితుల సహాయార్థం పదివేల నిత్యావసర కిట్స్ ని రెడీ చేశారు.ఒక కిట్ రూ.1500లతో 20రోజులకు సరిపడా నిత్యావసరమైన సరుకులు అదనంగా పోషక విలువలతో కూడిన కుకీస్ పొందుపరిచి ఉంటాయి.ఈ కిట్ల మొత్తం ఖరీదు ఒక కోటి యాభైలక్షలని,వీటిని అక్షయపాత్ర మంగళగిరి సభ్యులు ప్రభుత్వ సహకారంతో వరదకు గురైన ప్రాంతాలకు వెళ్ళి పంపిణీచేస్తారని అక్షయపాత్ర మంగళగిరి క్లస్టర్ మరియు హరేకృష్ణ మూవ్‌మెంట్ గోకుల క్షేత్రం రీజనల్ ప్రెసిడెంట్ వంశీధర దాస వెల్లడించారు.

## 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత ఆరోగ్య బీమా ఉదాత్తమమైన పథకం :డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**ఆరు కోట్లమంది వయోధికులకు ప్రయోజనకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు**

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** పేద దనిక అనే తారతమ్యంలేకుండా 70 సంవత్సరాలు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచితంగా ఆరోగ్య బీమా కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదిస్తూ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తారని ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం విస్తరిస్తూ 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షలు ఉచిత ఆరోగ్య బీమాను ఇవ్వడం ద్వారా ఆరు కోట్ల మంది వయోధికులకు ప్రయోజనం కలుగుతుంది. వృద్ధాప్యం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించడానికి ఖర్చులు పెరుగుతున్నాయనే ఆందోళన చాలా కుటుంబాలలో ఉంటుంది. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పథకం ద్వారా అధిగమించవచ్చు. 4.5 కోట్ల కుటుంబాలకు ఊరటను ఇస్తుంది. సామాజిక, ఆర్థిక తారతమ్యాలకు తావు లేకుండా ఉచిత ఆరోగ్య బీమా ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి ఇవ్వాలనే ఉదాత్తమైన పథకాన్ని ప్రవేశపెడుతున్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకం ద్వారా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రజల క్షేమాన్ని, అభివృద్ధినీ ఎల్లవేళలా ఆకాంక్షిస్తుందని మరోమారు వెల్లడైంది.



## దళితులపై పోలీసుల దాడి దారుణం

### దళిత సంఘాలు

**వెంకటాచలం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** దళితలపై పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేసి కేసు నమోదు చేయడం దారుణమని దళిత సంఘాలు నాయకులు,దళితులు వాపోయారు. మండల పరిదిలోని గూడ్లూరువారిపాళెం గ్రామానికి చెందిన వేణుపై ముత్తుకూరు గ్రామానికి చెందిన హరిష్,సందిప్, మనోజ్, జిత్తు, చక్రి, తేజ, గొడవ పడ్డారు. దీంతో వేణు వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ముత్తుకూరు చెందిన యువకులు ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసేందుకు స్టేషన్ వద్దకు వెళ్లగానే ముత్తుకూరు ఎస్ఐ ఆరు మంది దళిత యువకులపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారని దళిత మహిళలువాపోయారు.అక్కడ నుండి యువకులను వెంకటాచలం పోలీసు స్టేషన్‌కు తరలించి స్టేషన్‌లో మళ్లీ వెంకటాచలం పోలీసులు దాడి చేయడం ఏమిటిన్ని ప్రశ్నం చారు. .వైద్య పరీక్షలు నిమిత్తం వెంకటాచలం ఆరోగ్య కేంద్ర వద్దకు తీసుకోని వెళ్లిన యువకులను చూసి తల్లితండ్రులు వంటి మీద ఉన్న గాయాలు చూసి బోరున విలపించారు.దళితులము కాబట్టి పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించారని వాపోయారు.కనీసం విచారించకుండా ఏకదాటిపై ముత్తుకూరు ఎస్ఐ,దాడి చేసి గాయ పరిచారని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకోని వెళ్లీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల వాహన సేవల్లో ఆకట్టుకునేలా కళాబృందాల ప్రదర్శన



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే కలియుగవైకుంఠం తిరుమల కొండపై ఎలాంటి సేవచేయాలన్నా ఆ దేవునికి సేవచేసినట్లేనని కోట్లాదిమంది భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తారు. అలాంటిది ఏకంగా తొమ్మిదిరోజులు తిరుమలలోనే బసచేసి దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో రోజుకో వాహనసేవ ముందు ఆడిపాడటం పూర్వజన్మ సుకృతంగానే కళాకారులు భావిస్తారు. ఇప్పుడు అదే రీతిలో అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు తొమ్మిదిరోజులు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు మలయప్పస్వామి వాహన సేవల ముందు తమతమ నైపుణ్యం ప్రదర్శించేలా 15రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమతమ బృందాల ప్రదర్శన ఇవ్వనున్నారు. అటు స్వామివారిని ఇటు భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు ప్రదర్శనివ్వనున్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి భక్తులు వాహన సేవలు వీక్షిస్తున్నపుడు వారికి రెండు ప్రధాన అంశాలు కనిపిస్తుంటాయి. ఏడుకొండల దేవుడు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఒక్కో అలంకారంలో వివిధ రూపాల్లో దర్శనం ఇస్తూ కనిపిస్తారు. రెండవది ఆ స్వామివాహనం ముందు ఉన్నటువంటి భక్తబృందం, కళాబృందాలు ప్రదర్శనాలు కన్నులవిందుగా ఉంటాయి. ప్రాచీన కాలంనుండి స్వామివారి వాహనసేవలముందు సంకీర్తనలు, కోలాటలు, నృత్యాలు చేస్తూ వస్తున్నారు.

దేవదేవుని వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారు. ఈఏడాది కూడా కళాబృందాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, మద్యప్రదేశ్, బీహార్, పంజాబ్, రాజస్థాన్, ఝార్ఖండ్, ఒరిస్సా,గుజరాత్, అస్సాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి అనేకమంది కళాకారులు అత్యద్భుతమైన ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

## సేవాసదన్ 2 ఉద్యానవనంలో కొండచిలువ - భయంతో శ్రీవారిసేవకులు పరుగులు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులకు సేవచేసుకునేందుకు వచ్చిన శ్రీవారిసేవకులు బసచేసే సేవాసదన్ 2వద్ద గురువారం సాయంత్రం 10అడుగుల కొండచిలువ ప్రత్యక్షమైంది. దాన్ని చూసిన శ్రీవారి సేవకులు భయంతో పరుగులు తీశారు. కొండల ప్రాంతంలో సేవాసదన్ ఉండటంతో, పచ్చని ఉద్యానవనంలో ఒక్కసారిగా రావడంతో ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని దాన్ని పట్టుకుని అటవీప్రాంతంలో వదలిపెట్టాడు.

## అన్ని వర్గాలకు నచ్చేలా చిత్రం -35చిన్నకథకాదు నటీనటులు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాలను నచ్చేరీతిలో చిత్రం నిర్మించామని, ఈ చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుందని 35చిన్నకథకాదు చిత్రం దర్శకుడు నందకిషోర్ ఈమని, నటి నివేదా థామస్, విశ్వదేవ్ కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ ప్రజలకు అంతా మంచిజరగాలి : ఎమ్మెల్యే బాలునాయక్



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం బాగాజరిగిందని, ఇక్కడ ఆలయంలో భక్తులకు ఏర్పాట్లు బావున్నాయని తెలంగాణ ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామినిగురువారం ఉదయం ఆయన దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయవాడలో 72 అడుగుల ఎత్తయిన విజయ మహా గణపతి విగ్రహాన్ని దర్శించిన మంత్రి టిజి భరత్



**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాత వార్త ప్రతినిధి:** విజయవాడ నగరం లో ఈ పర్యాయం అత్యంత ఎత్తయిన వినాయకుని మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.నగరం ప్రజలను ఈ మట్టి వినాయక విగ్రహాన్ని భక్తులు విశేషంగా దర్శిస్తు న్నారు. విద్యాధరపురంలోని 72 అడుగుల ఎత్తయిన విజయ మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.భక్తులతో పాటు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్. మంత్రి టి.జి భరత్ దర్శించారు.ఈ సందర్భంగా వినాయక ఉత్సవ నిర్వహకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు . విజయ మహా గణపతికి మంత్రి.ప్రత్యేక పూజలు చేసారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే పూజించాలని ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ వ్యాఖ్యానించారు.పర్యావరణం కాలుష్యం కాకుండా మట్టి విగ్రహాలను పూజించడం మంచిదన్నారు.వినాయకుని ఆశ్శీస్సులు అందరికి ఉండాలన్నారు.

## జోగులాంబ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

### - పలురైలు సర్వీసులకు నో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్- గుంతకల్లు-సికింద్రాబాద్ సెక్షన్‌లోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ బాలా బ్రహ్మేశ్వర జోగుళాంబ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల కారణంగా ఈస్టేషన్‌లో నిలిచే తుంగభద్ర హంద్రీ ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్‌లతో పాటు మరికొన్ని రైలు సర్వీసుల హాల్టింగ్/స్టాంపింగ్‌ను ఈ నెల 12 గురువారం నుంచి 18 బుధవారం వరకు వారం రోజులపాటు హాల్టింగ్/స్టాండింగ్‌ను ఎత్తివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ-గుంటూరు- కాచిగూడ మధ్య తిరిగే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్, కర్నూలు- హైదరాబాద్-కర్నూలు మధ్య తిరిగే నెంబర్ 17028/27 హంద్రీ ఎక్స్‌ప్రెస్, గుంతకల్లు-కాచిగూడ-బోధన్ నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, ఔరంగబాద్- గుంటూరు- ఔరంగాబాద్ మధ్య తిరిగే నెంబర్ 17254/53 ఔరంగాబాద్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-కర్నూ- సికింద్రాబాద్ మధ ్య తిరిగే నెంబర్ 17023/24 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు నేటి నుంచి వారం రోజుల పాటు హాల్టింగ్/స్టాంపింగ్‌లను ఎత్తివేశామన్నారు.

వార్త


నేను ఏ పని చేయలేను అని అనుకున్నందువల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. ప్రయత్నిస్తాను అనుకున్నప్పుడే ఏదైనా సాధించగలుగుతాం.

-జె. హెలెన్

# కాటేస్తున్న కాలుష్యం

కాలుష్యనివారణకై కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఆచరణయోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ప్రధానంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలు త్రికరణశుద్ధిగా అమలుచేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వదులుతున్నారు. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. దీపావళి పండుగ వస్తుందంటేనే ఢిల్లీతోపాటు అనేక నగరాలు ఈకాలుష్యం విజృంభించిపోవడం ఎందరో ఆస్పత్రి పాలవడం ప్రతి యేడాది జరుగుతూనే ఉన్నది. అయితే కొన్ని నగరాలకు సంబంధించి ప్రధానంగా ఢిల్లీలో దీపావళి పండుగ సందర్భంగా కాల్చేటపాసులు, ఇతరపేలుడు పదార్థాలను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. ఈ యేడాది కూడా ఇప్పటినుంచే ఈ టపాసులను నియంత్రించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో టపాసులు దీపావళి మందులు అమ్మకాలను నిషేధించారు. అయినా ఈ ఆదేశాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. గత యేడాది కూడా ఇదేపరిస్థితి కొనసాగింది. చివరకు కాలుష్య పరిస్థితి అదుపు తప్పడంతో ఏకంగా పాఠశాలలకు పది రోజులకుపైగా సెలవులు ప్రకటించాల్సి వచ్చింది. ఒక్కఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాలు కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు వినవడుతున్నాయి. కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయు నాణ్యత క్షీణిస్తుంది. ఢిల్లీకి పొరుగున ఉన్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ, తదితర అంశాలపై జరిపిన సర్వేలో వాయు కాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుంచదన్న విషయం వెలుగుచూసింది. కొన్నినగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉండగా, మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్‌నగరం నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయట పడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా ఎక్కడపడితే అక్కడ కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలు అంతకు రెట్టింపుస్థాయిలో పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ఐదేళ్ల క్రితం భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పై శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో ముప్పై నగరాలకు విస్తరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురాలేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో ఈ నిబంధనలు ఏమీ పట్టించుకోవడం లేదు. కానీ అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగాకార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్య రహితంగా మార్చేందుకు చైనా తీసుకున్నచర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. మనదేశంలో మోడల్స్ సంగతి అలాఉంచి కాలంచెల్లిన లక్షలాది వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా పొగవెదజల్లుతూ రోడ్లమీద తిరుగుతున్నాయి. అంతే కాదు చైనాలో బొగ్గుఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టింది. అడవుల సంరక్షణకై ప్రత్యేక దృష్టిసారించింది. మనదేశంలో అలాంటి నిబంధనలు పెట్టినా ఆచరణకు వచ్చేసరికి అవి మాటలకే పరిమితమైపోతున్నాయి. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్ దుమ్ము ధూళి పెరిగిపోతున్నది. డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒకవిశ్వవిద్యాలయ పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెలుగుచూసింది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనాఉంది. సమస్యతీవ్రతను గుర్తించి, నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించడమేకాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది. ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.



షేక్స్పియర్

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.



రాచెల్

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికా వార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. వరద బాధితులపై ఒక వీఆర్వోచేయి చేసుకుంటున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఈ జాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి వారినిసస్పెన్షన్లతో సరిపెట్టకఉద్యోగాల నుంచి డిస్మిస్‌చేయాలి. ముఖ్యమంత్రి మంత్రులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పాలనా వ్యవహారాల్లో కఠినంగా ఉండాలి. లేకుంటే ప్రజావిశ్వాసంకోల్పోయేప్రమాదంఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఆసరాగా ఆయుష్మాన్ భారత్

డెబ్బైయేళ్ల ఆ పైబడిన వృద్ధుల ఆరోగ్య సంక్షేమానికి పెద్ద పీటవేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆదాయంతో నిమిత్తం లేకుండా వృద్ధులందరికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన కింద రూ.5 లక్షల ఉచిత ఆరోగ్యబీమాకుకేంద్రకేబినెట్ అంగీకారంతెలిపింది. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త కార్డులు మంజూరు చేసారు. వృద్ధులు ప్రైవేట్ ఆరోగ్య బీమాపాలసీలు, ఈఎస్‌ఐ పథకంలో ఉన్నా ఈ పథకం వర్తిస్తుంది. వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, మతిమరుపు సమస్యలు సాధారణం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు దూరంగా ఉంటున్న ఎందరో వృద్ధులకు ఈపథకం అండగా నిలవనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు

అరేబియన్ ప్రపంచంలో మొదటి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వెలిసింది. ఇది అరేబియన్ గల్ఫ్ ప్రపంచంలో తొలి పవర్ ప్లాంట్‌గా నిలిచింది. దానికి ప్రధాన కారణం భారత్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనివల్ల కార్బన ఉద్గారాలు 21 మిలియన్ మెట్రిక్ టన్నులు తగ్గే అవకాశం ఉంది. తద్వారా సగటు ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల దగ్గరే ఆపాలి అన్న లక్ష్యం నెరవేరే అవకాశం ఉంది. అది ఇరు దేశాల అవసరాలు తీర్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోని మెయితీ, కుకీ తెగల మధ్య తలెత్తిన ఘర్షణ ఇంకా చల్లారడంలేదు. జాతుల మధ్య ఘర్షణతో గతేడాది రణరంగంగా మారిపోయి మణిపూర్‌లో గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న సంఘటనలతో మళ్లీ కథ మొదటికి వచ్చింది. దీంతో మళ్లీ అక్కడ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈక్రమంలోనే మణిపూర్‌లో అధికారంలో ఉన్న బిజెపిసర్కార్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలోని విద్యార్థులు రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలోనే గత 10 రోజుల్లోనే 11 మంది మృత్యువాత పడటంతో మళ్లీ పాత రోజులు వచ్చాయి. సంవత్సరకాలంగా అల్లర్లు, ఆందోళనలతో రాష్ట్రంలో భయానక పరిస్థితులున్నాయి. అధికసంఖ్యలో విద్యార్థులు ఈ ఘర్షణలలో పాల్గొంటు వారి భవిష్యత్‌ని అంధకారం చేసుకుంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తొలగించాలి

కేంద్రం ఇన్సూరెన్స్‌పై 18 శాతం వేస్తుంది. ఇది ప్రజలపై భారంపడుతుంది. పేద, మధ్య తరగతి ప్రజలకు జీవిత ఆరోగ్య రక్షణకొరకు ఎంతోకష్టపడి ప్రజలు ఇన్సూరెన్స్‌లు తీసుకోవడం జరుగుతోంది. అసలే ప్రిమియంలు భారీగా ఉన్నాయి. వాటిపై మళ్లీ జిఎస్టీ బాదుడు. ఇవి పేద మధ్యతరగతి ప్రజలకు భారమైపోతాయి. ఫలితంగా ఇన్సూరెన్స్ పాలసీ అమ్మకాలపై పడి తగ్గిపోతుంది. కావునా కేంద్రం తక్షణం జిఎస్టీ తగ్గించాలి. మొన్న కొంత మేర పన్ను రేటు 12 శాతం తగ్గించారు. కానీ ఇది కూడా ఎక్కువే. పూర్తిగా నిరోధించాలి. లేదా ఐదు శాతం వేయాలి. దీని వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గుర్తింపు ఇవ్వాలి

సింగరేణి సంస్థలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల అశాంతిని దూరం చేసేందుకు మొట్టమొదటి సారిగా 1998 గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించింది. అప్పటి నుంచి నేటి వరకు ఆరుసార్లు ఎన్నికలు జరిగాయి. మూడు సార్లు ఎఐటీయూసి, ఒకసారి ఐఎన్టీయుసి, రెండుసార్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలిచింది. ఏడవసారి గత సంవత్సరం డిసెంబర్‌లో గెలిచింది. మొన్న గుర్తింపుపత్రాలను కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో ఇచ్చారు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరిక నిర్మూలనలో అందరూ భాగస్వాములే!

**పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం, వయోజనులకు నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు నిర్వహించడం, తద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచడం కూడా పేదరికం తగ్గించడంలో ఒక భాగమే. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడం, మానవ వనరులను సరికొత్త ఆరోగ్య పథకాల ద్వారా ఉపయోగించడం, పేదప్రజలకు ఆహారం, నీరు ఆశ్రయం వంటి ప్రాథమిక అవసరాలు అందించడంలో సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం చేయడం కూడా పేదరిక నిర్మూలనలో భాగాలే. ప్రపంచం మొత్తం ఈ సమస్యను పరిష్కరించడంలో ఒక్కటిగా పనిచేస్తే విజయం సాధించవచ్చు. పేదరికాన్ని నిర్మూలించడం వలన సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచం మొత్తం ఈ విషయంలో కృషిచేస్తూ పేదరికరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నించడం అత్యవసరం.**



డా. చిట్యాల రవీందర్


పేదరికం ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణమైన సాంఘిక, ఆర్థిక సమస్యగా ఉంది. ఇది ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చకపోవడం, స్థిరమైన ఆదాయం పొందకపోవడం, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహారాన్ని అందించకపోవడం వంటి అంశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. పేదరికం అనేది వ్యక్తులు లేదా కుటుంబాలు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి. ఇది ఆహారం, మంచినీరు, ఆశ్రయం, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆదాయం కలిగి ఉండకపోవడం వంటి అంశాలకు సంబంధించింది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ఎవరైనా వ్యక్తులు రోజుకు 1.90 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం కలిగి ఉంటే వారు తీవ్ర పేదరింలో ఉన్నట్టు లెక్క. ప్రపంచవ్యాప్తంగా సుమారు9.2 శాతం జనాభా తీవ్ర పేదరికంలో జీవిస్తోంది. అంటే సుమారు 732 మిలియన్ల వ్యక్తులన్నమాట. సబ్ సహారా ఆఫ్రికాలో 40 శాతంపైగా ప్రజలు తీవ్ర పేదరికంలో ఉన్నారు. భారతదేశంలో 10 శాతం జనాభా, దక్షిణ ఆసియాలో 15 శాతం మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. కొవిడ్-10 మహమ్మారి కారణంగా ఇంకా 97మిలియన్ల మంది తీవ్ర పేదరికంలోకి జారిపోయారు. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక చర్యలు చేపట్టబడుతున్నాయి. ఈ చర్యలు వివిధ స్థాయిల్లో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రైవేట్ రంగం, సాంఘిక సంస్థల ద్వారా చేపట్టబడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు అనేకసామాజిక భద్రతా పథకాలను అమలు చేస్తున్నాయి. ఈపథకాలు ఉచిత లేదా తగ్గింపు ధరల ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక సేవలను అందించడం ద్వారా పేదరికాన్ని తగ్గించడానికి సహాయపడుతున్నాయి. మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 'అన్నా క్యాంటీన్' పథకాన్ని ప్రారంభించింది. ఇది నిస్సహాయులకు ఆహారాన్ని తక్కువ ధరలో (ఐదు రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాల్ని) అందిస్తోంది. అమెరికాలోని సోషల్ సెక్యూరిటీ పథకం పేదరికం తగ్గించడానికి, నిరుపేదలకు ఆర్థిక సాయాన్ని అందించడానికి పనిచేస్తుంది. ఉపాధి అవకాశాలను పెంచడమనేది పేదరికాన్ని నిర్మూలించడానికి అత్యంత కీలకమైన అంశం. సరికొత్త పనులు సృష్టించడం ద్వారా ఆదాయాన్ని పెంపొందించవచ్చు. మైక్రోఫైనాన్స్, చిన్న, మధ్యతరహా వ్యాపారాలను ప్రోత్సహించడం పేదరిక నిర్మూలనలో ఒకభాగం. రైతులకు సాయంవంటి చర్యలు చేపట్టడం కూడా ఒక భాగమే. బంగ్లాదేశ్‌లో మైక్రోఫైనాన్స్ పథకం 'గ్రామీణ్ బ్యాంక్' అనేది ఆర్థిక సాయం అందించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ఉపయోగపడుతుంది. ఆఫ్రికాలోని 'ఎక్స్‌పోజ్' ప్రాజెక్టు పేద రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. విద్య పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుంది. విద్య ద్వారా వ్యక్తులు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా విద్యావకాశాలను అందించడంలో అనేక ముఖ్యమైన కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. యునెస్కో దాతృత్వ కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకి విద్యఅందించడం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు చేస్తున్నది. భారతదేశంలో కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు మౌలిక విద్య, ఉపకార వేతనాలు, ఇంకా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుంది. ఆరోగ్య సమస్యలు పేదరికాన్ని మరింత కష్టతరం చేస్తాయి. ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజలు పేదరికంలోకి జారిపోతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) నివేదిక ప్రకారం సుమారు 100మిలియన్ల మంది ప్రతి సంవత్సరం ఆరోగ్య సంరక్షణకు పెట్టే ఖర్చుల వల్ల పేదరికంలోకి దిగజారిపోతున్నారు. ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి పర్యావరణ సంబంధిత పథకాలు, అనారోగ్యాన్ని తగ్గించే చర్యలు అమలు చేయబడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన వివిధ పథకాలను అందించి మరింత సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అమెరికా సంయుక్తరాష్ట్రం 2030కి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం లక్ష్యం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అదే సస్టయినేబుల్ డెవలప్మెంట్ గోల్స్‌ను పెట్టుకుంది. ఈలక్ష్యానికి అందరూ కట్టుబడి పని చేయడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి తొలగించడం, ఆహార భద్రత సాధించడం, ఆరోగ్యసంరక్షణ, మంచి ఆరోగ్యం అందించడం దాని లక్ష్యాలు. అంతర్జాతీయ దాతృత్వ సంస్థలైన బిల్ అండ్ మెలిండ గేట్స్ ఫౌండేషన్, వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, యుఎన్ఐసిఇఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు పేదరిక నిర్మూలనలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి పథకాలు ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు గణనీయమైన సహకారం అందిస్తున్నాయి. పేదరికం, ఆరోగ్యసంరక్షణ, విద్యలో అభివృద్ధి కోసం విస్తృతంగా నిధులు అందిస్తుంది. ఆహార సంక్షోభాలను పరిష్కరించడానికి భోజనం అందించడానికి కార్యాచరణను అమలులో పెడుతుంది. ప్రైవేట్ సంస్థలు, సాంకేతికతకూడా పేదరిక నిర్మూలనలో సహాయపడుతున్నాయి. డిజిటల్ ఫైనాన్స్, ఇ-కామర్స్ వంటి అవకాశాలు పేద ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ విద్యావేదికలు పేదరికాన్ని తగ్గించడానికి సహాయపడుతున్నాయి. పథకాలద్వారా సామాజిక ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు నిధులు అందిస్తున్నాయి. రైతులకు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచడం కూడా పేదరిక నిర్మూలనలో భాగమే. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రైతుల కోసం వ్యవసాయ పథకాలు, వారికి అందించే సహాయం అవసరం. పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం, వయోజనులకు నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు నిర్వహించడం, తద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచడం కూడా పేదరికం తగ్గించడంలో ఒక భాగమే. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడడం, మానవ వనరులను సరికొత్త ఆరోగ్య పథకాల ద్వారా ఉపయోగించడం, పేదప్రజలకు ఆహారం, నీరు ఆశ్రయం వంటి ప్రాథమిక అవసరాలు అందించడంలో సామాజిక భద్రతా పథకాలను మరింత బలోపేతం చేయడం కూడా పేదరిక నిర్మూలనలో భాగాలే. ప్రపంచం మొత్తం ఈ సమస్యను పరిష్కరించడంలో ఒక్కటిగా పనిచేస్తే విజయం సాధించవచ్చు. పేదరికాన్ని నిర్మూలించడం వలన సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంమొత్తం ఈ విషయంలో కృషిచేస్తూ పేదరికరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నించడం అత్యవసరం. సాంకేతిక పరిజ్ఞానం పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తుంది. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాజానికి ఉపాధి, విద్య, ఆరోగ్యసేవలు అందించవచ్చు. టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తులు, ఆన్‌లైన్ విద్యాపరికరాలు, టెలిమెడిసిన్ వంటి ఇన్నోవేటివ్ పరిష్కారాలు పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడుతున్నాయి. పేదరికాన్ని నిర్మూలించడానికి సాంఘిక, ఆర్థిక సమానత్వాన్ని ప్రోత్సహించడం కూడా అవసరం. రానున్న సంవత్సరాల్లో సాంఘిక, ఆర్థిక విభజనలను తగ్గించడం, సమాన అవకాశాలను అందించడం, లింగ సమానతను సాధించడం వంటి చర్యలు అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలి. పేదరిక నిర్మూలనలో అంతర్జాతీయ సహకారం, డిప్లొమసీ ఒక కీలక భూమిక పోషిస్తున్నాయి. ఒక సమాజం తనంతట తన అభివృద్ధి చెందితే, అది అన్య దేశాలకు ఆదర్శం అవుతుంది. ఒక సమాజంలో పేదరిక నిర్మూలనను నిర్వహించడం, ఆర్థిక, సామాజిక సాంఘికప్రభావాలను సాధించడంతోపాటు, జాతి, ఆర్థిక అభివృద్ధి కోసం అవసరం. పేదరికాన్ని తగ్గించడానికి ఆర్థిక సంక్షేమ ప్రోగ్రాములు, ఉపాధి అవకాశాలను పెంచడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం కూడా ముఖ్యమే. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక సేవలను అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలి. విద్యావకాశాలను అందించడంలో మరింత కృషి చేయడం, నైపుణ్యాభివృద్ధి పథకాలను అమలు చేయడం సాంఘిక చైతన్యాన్ని పెంచ దం ద్వారా పేదరిక నిర్మూలనలో ప్రతి ఒక్కరికి సహకారం అందించడం జరగాలి. పేదరిక నిర్మూలన ఒక పెద్ద విప్లవాత్మక చర్య. ప్రపంచం మొత్తం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు పరిష్కరించడానికి కలసిపనిచేస్తే, ప్రతిఒక్కరికీ సరైన జీవనప్రమాణాలు అందించడం సాధ్యమవుతుంది. జాతీయ, అంతర్జాతీయ సహకారంద్వారా పేదరికరహితసమాజాన్ని నిర్మించగలం. ●



# వృద్ధ వీఆర్ఎల జీవితాలు చీకట్లలోకి!

రొండి తిరుపతి

నిజాం ప్రభుత్వం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం వరకు గ్రామాల్లో స్వేత్‌సింది, నిరటి, సుంకరి, మస్కూరి, గ్రామ సేవకుడు, వీఆర్ఎలకు గల పేర్లతో పిలువబడుతూ, గ్రామాలలో రెవెన్యూశాఖ కిందిస్థాయి సిబ్బందిగా గ్రామంలో ఉంటూ, రైతుల నుండి భూమి శిస్తు వసూలు చేస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల అధికారులకు గ్రామానికి సంబంధించిన సమాచారం అందిస్తూ, అతి తక్కువ జీతంతో నాటి మూడురూపాయల జీతం నుండి నేడు 10,500 చాలీచాలని జీతంతో పూట గడుపుకుంటూ తాత, ముత్తాతల నుండి వారసత్వ ఉద్యోగం చేస్తున్న దళిత కుటుంబాలకు గత ప్రభుత్వం వీఆర్ఎ వ్యవస్థ రద్దు చేస్తూ, వీఆర్ఎలకు ప్రమోషన్స్, పే స్కేల్ ఇస్తూ సర్దుబాటు కోసం తెచ్చిన జి.వో 81,85,98 ద్వారా 61 సంవత్సరాల వయసుపైబడిన వారు 61 సంవత్సరాల వయసులోపు ఉన్నవారు అనే రెండు వర్గాలను సృష్టించింది. 61 సంవత్సరాలుపైబడిన వీఆర్ఎ, చనిపోయిన వీఆర్ఎల వారసులకు వారి విద్యార్హత బట్టి (ఒఎస్‌డి) రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇవ్వాలి అని, 61 సంవత్సరాలలోపు ఉన్న వీఆర్ఎలందరిని ఇతర శాఖలోవారి విద్యార్హతను బట్టి ఒఎస్‌డిగా ప్రమోషన్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇట్టి జి.వో 81వల్ల 55 సంవత్సరాల వయస్సు పైబడి 61లోపు ఉన్న 2500 వీఆర్ఎలకు నష్టం జరుగుతుందని ఆ కుటుంబాలు రోడ్డెక్కి నిరసన తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. బలవంతంగా ఇతర శాఖలో సర్దుబాటు చేసింది. వీఆర్ఒ వ్యవస్థ రద్దు సమయంలో రెవెన్యూ చట్టం అమలు చేసే సమయంలో అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఎలకు పే స్కేల్ ఇస్తా అని, 55 సంవత్సరాల వయసుపైబడిన వీఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తామని గత కొన్ని తరాలుగా వారు గ్రామలో చేస్తున్న సేవకు గుర్తుగా వృద్ధులుగా ఉన్నవారి స్థానంలో వారసులకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. వీఆర్ఎ జెఏసి నాయకుల మాట నమ్మి మూడు డిమాండ్స్(వీఆర్‌లందరికి పే స్కేల్ , అర్హత ఉన్నవారికి ప్రమోషన్, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎ వారసులకు ఉద్యోగాలు)లతో మూడు నెలలు సమ్మె చేస్తే జి.ఓ 81 ద్వారా 18వేల మందికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది. 55 సంవత్సరాలు పైబడిన 61సంవత్సరాలలోపు ఉన్న వీఆర్ఎలు కొందరు హైకోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం జి.ఓ 81 తయారు చేసేటప్పుడు సరైన ఆలోచన చేయలేదు. మరోసారి ఆలోచించి 55 నుండి 61 సంవత్సరాల వీఆర్ఎలకు న్యాయం చేయాలని అని హైకోర్టు అభిప్రాయపడి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. బలవంతంగా ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది. గత ప్రభుత్వం చేసిన పొరపాటును కొత్త ప్రభుత్వం సరి చేయాలి. ఇప్పటికే దాదాపు 600మంది పూర్వ వీఆర్ఎలు రిటర్మెంట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జి.ఓ 81 వల్లన ఇతర శాఖలో సర్దుబాటు అయిన 55 నుండి 61 సం. వీఆర్‌లు ఒక్క జీతం తీసుకోకుండా, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవీ విరమణ పొంది రోడ్డున పడ్డారు. మరికొంత మంది అతిత్వరలో పదవి విరమణ పొందడానికి సిద్ధంగా ఉన్నారు. ఉన్న ఒక్క జీవన ఆధారం కోల్పోయి రోడ్డున పడ్డామనే బాధతో కొంతమంది మరణించారు. అతి తక్కువ సమయంలో పదవీ విరమణపొందడం వలన ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా విరమణ పొందుతున్నారు. పదవి విరమణ పొందిన ప్రతిఒక్కరికి దాదాపు వీఆర్ఎగా 20 నుంచి 45 సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉంది. కొత్తగా వచ్చిన ప్రమోషన్ వచ్చిన నెలకేపదవీ విరమణ పొందడం వలన వీఆర్ఎగా పనిచేసినప్పటి గ్రాటివిటీ లాంటి ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందకుండానే పదవీ విరమణ పొందుతున్నారు. వీఆర్ఎ సమస్యలు పరిష్కారంకావాలి అని కాంగ్రెస్‌ప్రభుత్వం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన నియమించిన కమిటీ అతి తొందరగా ఈ సమస్యలపై సాధ్యఅసాధ్యాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించి న్యాయం జరిగే విధంగా చూడాలి. ●





# మహిళా హక్కులకు ఏదీ భద్రత?



మోటె చిరంజీవి

భారతదేశం సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయం. వేల ఏళ్లుగా స్త్రీలనుదేవతలుగా పూజించేదేశం. కానీ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దాడులను చూస్తుంటే వారి భద్రత ప్రమాదంలో ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల రక్షణకు గృహహింస చట్టం, వరకట్న నిషేధచట్టం, పోక్సో, నిర్భయ ఎపిలో దిశ లాంటి చట్టాలు తీసుకువచ్చాయి. ఇవి అత్యంత ప్రాధాన్యం గల చట్టాలే అయినప్పటికీ అమలులో చిత్తశుద్ధి లేకుంటే మహిళల హక్కులు కాపాడలేని పరిస్థితి తలెత్తుతుంది. అందుకే పాలకులు, అధికారులు మహిళా రక్షణ చట్టాల అమలులో క్రియాశీలకంగా, పక్షపాతం లేకుండా పనిచేయాలి. మహిళలు కూడా వారి రక్షణకు ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాల గురించిన అవగాహన పెంచుకోవాలి. భారతదేశంలో రోజురోజుకు మహిళలపై క్రూరమైన నేరాలు జరుగుతున్నాయన్నది అంగీకరించే సత్యం. ఇప్పుడు చాలామంది భారతీయులు ఈవ్-టీజింగ్, లైంగిక వేధింపులు లేదా అత్యాచారాలకు సంబంధించిన సంభాషణలను తిరస్కరించడం లేదా వాటికి దూరంగా ఉండటం లేదు. వీధుల్లో సామాన్యుల సంభాషణ కూడా మహిళలపై పెచ్చుమీరుతున్న, భయంకరమైన దాడుల వైపు మళ్లుతుంది. దేశంలోని మహిళలపై అత్యాచారాలు, దాడులు ఆగడం లేదు. నిర్భయ, దిశ ఘటనల్లో నిందితులకు కఠిన శిక్షలు పడినప్పటికీ మానవ మృగాల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. రాజ్యాంగం ప్రకారం మహిళలకు సమాజంలో రక్షణ కల్పించడం చట్టపరమైన అంశం. కానీ నేడు అనేక రూపాల్లో మహిళల హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో ప్రకారం 2019 సంవత్సరంలో 4,05,861 కేసులు నమోదు కాగా అందులో గృహహింస ద్వారా వేధింపులకు గురైన వారు 30.9 శాతం ఉన్నారు. పురుషుల వల్ల ఇంటి వెలుపల దాడికి గురైన వారు 21.8 శాతం, కిడ్నాప్ అయిన వారు 17.9శాతం, అత్యాచారానికి గురైన వారు 7.9శాతం ఉన్నారు. 2018లో 3,78,236 కేసులు నమోదు అయ్యాయి. 2018తో పోలిస్తే 2019 మహిళలపై జరుగుతున్న నేరాల సంఖ్య 7.9శాతం పెరిగాయి. 2022లో దేశవ్యాప్తంగా 31,516 లైంగికదాడి కేసులు నమోదు కాగా, రాజస్థాన్‌లో అత్యధికంగా 5,399 నమోదయ్యాయి. తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ఉన్నాయి. 2017-2022 మధ్య దేశంలో మొత్తం 1.89 లక్షల లైంగిక దాడుల కేసులు నమోదయ్యాయి. 2022-2024 మధ్యలో ఈ కేసులు 17 శాతం పెరిగాయని చెప్పవచ్చు. స్త్రీలను గౌరవించాలని పదేపదే చెప్తున్నా మహిళా భద్రతల విషయంలో విఫలమవుతున్నామనేది వాస్తవం. చట్టం తన పని చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెబుతున్నా గాని చట్టాలు కానీ, అధికారులు కానీ కొంతమేరే చేయగలుగుతున్నారు. అందుకుగాను అంతకంతకు మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి. చదువుసంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం పెరగాలి కానీ ఆ విజ్ఞానం ఉన్నటువంటి మనుషుల ప్రవర్తనలో మార్పు రాకపోవడమే కాకుండా సభ్యత, సంస్కారం లోపించి ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపేటువంటి సంఘటనలు, చిన్నారులపై అత్యాచారాలు, హత్యలకు అంతేలేకుండాపోతుంది. కోల్‌కతా మెడికల్ కాలేజీలో గత నెలలో మెడికల్ కళాశాలలో పిజి ట్రైనీ డాక్టర్ అత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. వేలాది మంది విద్యార్థులు వైద్యులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టడం ద్వారా రోజుల తరబడి అత్యవసర సేవలు తప్ప, మిగిలిన సేవలు అన్ని నిలిచిపోవడంతో రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎట్టకేలకు నిందితులపై చట్టంప్రకారం చర్యలు తీసుకుంటామని కేంద్ర పెద్దలు హామీ ఇవ్వడంతో డ్యూటీ డాక్టర్లు మళ్లీ డ్యూటీ చేస్తున్నారు. గతంలో కూడా చట్టాలు ఎన్నో వచ్చాయి. నిర్భయ చట్టంతో ఈ నేరాలు తగ్గుతాయని ఆశించినప్పటికీ తగ్గడం కాకుండా దినదినం పెరుగుతున్నాయి. అక్కడ, ఇక్కడ అనికాకుండా దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కూడా రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. మహిళలకు రక్షణ కల్పించేందుకు, వారికి న్యాయం చేసేందుకు ఇప్పటికే కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయి. ప్రభుత్వం 2018లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసింది. కీలకమైన సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పేందుకు డిపాజిషన్ కేంద్రాలు, జిల్లా జడ్జితో జిల్లాకమిటీలు ఏర్పాటు చేసి, మేజిస్ట్రేట్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు అటువంటి సున్నితమైన కేసులలో సమన్వయంతో చర్య తీసుకోవడానికి పనిచేస్తాయి. ●



# వరద బాధితులకు అక్షయపాత్ర సహకారం

**-కోటియాభై లక్షల రూపాయల విలువైన పదివేల నిత్యావసర కిట్ల సర్ఫరా**

**మంగళగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో విజయవాడ,గుంటూరు వరద బాధితుల సహాయార్థం పదివేల నిత్యావసర కిట్స్ ని రెడీ చేశారు.ఒక కిట్ రూ.1500లతో 20రోజులకు సరిపడా నిత్యావస రమైన సరుకులు అదనంగా పోషక విలువలతో కూడిన కుకీస్ పొందుపరిచి ఉంటాయి.ఈ కిట్ల మొత్తం ఖరీదు ఒక కోటి యాభైలక్షలని,వీటిని అక్షయపాత్ర మంగళగిరి సభ్యులు ప్రభుత్వ సహకారంతో వరదకు గురైన ప్రాంతాలకు వెళ్లి పంపిణీ చేస్తారని అక్షయపాత్ర మంగళగిరి క్లస్టర్ మరియు హరేకృష్ణ మూవ్‌మెంట్ గోకుల క్షేత్రం రీజనల్ ప్రెసిడెంట్ వంశీధర దాస వెల్లడించారు.



# వరద బాధితులకు ప్రభుత్వ నిత్యావసర సరుకుల పంపిణీ

**అమరావతి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దమద్దూరు గ్రామంలో భారీ వర్షాలు, వరదల కారణంగా గ్రామంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులను ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులకు అధికారులు, గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పొదిలి శ్రీనివాసరావుతో కలిసి అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూ ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయితీ పరిషత్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ పేద ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, చెక్కెర, లీటర్ పామాయిల్, రెండు కిలోల చొప్పన బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ కిట్టును అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ వరదల సమయంలో గ్రామానికి వచ్చి పూర్తి భరోసానిస్తూ, ధైర్యాన్ని నింపారన్నారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పొదిలి శ్రీనివాసరావు, మాజీ అమరావతి పెద్ద మద్దూరు సాగునీటి సంఘం అధ్యక్షులు పొదిలి మదనమోహన్ (బుజ్జి), గ్రామ పంచాయితీ సభ్యులు బుడ్డి హరిబాబు, బూత్ కన్వీనర్లు అనీల్‌కుమార్, పొదిలి నరసింహారావు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొదిలి సాంబశివరావు, జాస్తి అప్పయ్య, జాస్తి అమరలింగేశ్వరరావు, బుడ్డి శ్రీనివాసరావు, పత్తిపాటి బాబి, గ్రామ పార్టీ నాయకులు అత్తోట జార్జి, నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి : కమీషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ , సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్షాల కారణ దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన ప్యాచ్ వర్క్స్, 2రోజుల్లో పూర్తిచేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .గురువారం నగర కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల ప్యాచ్ వర్క్స్ పై వివరాలు అడిగి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల వలన ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలుగుతుందని, కనుక ప్రజల సౌకర్యార్థం ప్రధాన,అంతర్గత రోడ్లకు ఆదివారం లోపు ప్యాచ్ వర్క్లు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను స్పష్టంచేశారు. నగరంలోని పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌ల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలన్నారు.




## 14,15తేదీల్లో అంకిరెడ్డిపాలెంలో బాస్కెట్‌బాల్ టోర్నమెంట్

**గుంటూరుస్పోర్ట్స్,సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** గుంటూరు నగర శివారు ప్రాంతమైన అంకిరెడ్డిపాలెంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో ఈనెల 14,15తేదీల్లో న్యూ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ ఆధ్వర్యంలో అంతర్ కళాశాల బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడునని అసోసియేషన్ ప్రెసిడెంట్ రేవతి,కార్యదర్శి జి.ఆంజనేయులు తెలిపారు.ఆసక్తి గల కళాశాల జట్లు కోచ్ జి.నాగ కుసుమాంజలి కి కళాశాల జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 6305916566 లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# గణనాథుని ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** స్థానిక తూర్పు నియోజకవర్గంలోని వినాయక చవితి 6వ రోజు సందర్భంగా పలుచోట్ల వినాయక చవితి మండపాల్లో జరిగిన అన్నదాన,ప్రత్యేక పూజల్లో తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నం వడ్డించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గత వరదలకు క్రితం కురిసిన భారీ వర్షాలకు నీటమునిగి అల్లాడిపోయిన విజయవాడ ప్రజల కష్టాలు తొలగిపోయి వారి జీవితాల్లో మళ్ళీ సంతోషాలను వెదజల్లాలని ఆ దేవుని ప్రార్థించామన్నారు.ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను వినియోగించుకొని సుఖసంతోషాలతో ఉండాలన్నారు.అలాగే రాష్ట్రాభివృద్ధికోసం అహర్నిశలు కృషిచేస్తూ



కష్టపడే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు అందించాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిద్దామని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ఎల్లావుల అశోక్,చిస్టి,గోళ్ళ ప్రభాకర్,బట్టా రాజా,సలీం,చౌదరి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం వెల్లువెత్తిన విరాళాలు

**-సచివాలయంలో సీఎం చంద్రబాబును కలసి చెక్కులు అందజేసిన దాతలు**

**గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు పెద్దఎత్తున తరలివచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని రాష్ట్ర సచివాలయంలో కలసి పలువురు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు.వ్యాపార ప్రముఖులు,పార్టీ నేతలతోపాటు సామాన్యులు సైతం విరాళాలు అందించేందుకు ముందుకొచ్చారు.వీరికి సీఎం చంద్రబాబు



నాయుడు ధన్యవాదాలు తెలిపారు.సమాజం నుంచి ఇంత స్పందన వస్తుందని తాను ఊహించలేదన్నారు.స్కూలు పిల్లలు సైతం కదలివచ్చి విరాళాలు ఇవ్వడం గొప్ప విషయం అని సీఎం అన్నారు.

# 17న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేత

**పొన్నూరు, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** లగడపాటి సీతారామయ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేయనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి లగడపాటి వేణుగోపాల్ తెలిపారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం 4.30గంటలకు చేబ్రోలులోని ఉపాధ్యాయ భవన్(యుటిఎఫ్ కార్యాలయం)లో అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార ్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌లు పాల్గొంటారన్నారు. కీ.శే.లగడపాటి సీతారామయ్య తండ్రి లగడపాటి కోటయ్య నారాకోడూరు ప్రథమ పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్‌గా సేవలందించారు. తన యావదాస్తిని ప్రజల కోసమే ఖర్చు చేశారు. లక్నోలో ఎంఎఎల్‌ఎల్‌బి చదివారు. సీతారామయ్య భార్య సత్యవతమ్మ భర్తకు తగ్గట్లుగానే దానగుణంలో పెద్ద చెయ్యి అనే చెప్పాలి. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. 1932లో డిగ్రీ పూర్తిచేసిన వీరు నారాకోడూరులో జన్మించినప్పటికీ జంపనిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొన్నారు. మొదట సీతారామయ్య తెనాలి కోఆపరేటివ్ సొసైటీ మేనేజరగా సేవలందించారు. కొల్లూరులో ఉపాధ్యాయునిగా కూడా సేవలందించారు. తెనాలిలో ప్రసిద్ధిగాంచిన విఎస్ఆర్ కళాశాల స్థాపించిన తర్వాత నన్నపనేని వెంకట్రావు సూచన మేరకు ఆర్థికశాస్త్ర ఉపన్యాసకులుగా పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దారు. నారాకోడూరులో 1905లో జన్మిం చిన వీరు 1976లో జంపనిలో పరమ పదించారు. వీరి జ్ఞాపకార్థం 2024నుండి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను యుటిఎఫ్ శాఖ సహకారంతో అందజేస్తున్నట్లు చెప్పా రు. మొదటగా 16మంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను, అధ్యా పకులకు పురస్కారాలు అందజేయనున్నట్లు వేణుగోపాల్ తెలిపారు.



# ఎమ్మెల్యే ప్రత్తిపాటి కుటుంబానికి డాక్టర్ చదలవాడ పరామర్శ

**నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు వారి కుటుంబ సభ్యులను గురువారం శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరామర్శించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిన్న నారాయణమ్మ (85) మృతిచెందడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబసభ్యులు ప్రజలకు అధికారం ఉన్నా లేకపోయినా సేవలందించారని తెలియజేశారు. వారి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నారాయణమ్మ మృతి తీరనిలోటన్నారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# రవాణా శాఖ సేవలు విస్తృతం కావాలి

**గుంటూరు విద్య,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** రవాణా శాఖ సేవలు విస్తృతం కావాలని ఆ శాఖ చేసే పనులు వికేంద్రీకరణ విధానంలో జరిగించేలాగా చర్యలు తీసుకోవాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గురువారం గుంటూరు సిటీలోని నవ్యాంధ్ర ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యేసుబాబు మాదిగ మాట్లాడారు.రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరుగుతుందని దానికి తగ్గట్టుగానే సేవలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఉదా: అనంతపురం తాడిపత్రిలో ఉన్న ఉప ఆర్టీవో ఆఫీసు అనేక రకాల వాహనాలకు ఫిట్నెస్ టెస్ట్ చేసి సర్టిఫికేట్ ఇచ్చేవారని,ప్రస్తుతం 60కిమీ దూరంలో ఉన్న అనంతపురానికి దాన్ని మార్చడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు,ఇక్కట్లకు గురవుతున్నారని పేర్కొన్నారు.దీనివల్ల వాహనాన్ని బట్టి రూ.2నుండి రూ.5వేల వరకు రాకపోకలు ఖర్చవుతుందన్నారు.వాహనదారులకు తాడిపత్రి ఉప ఆర్టీవో ఆఫీసులోనే ఫిటె న్స్ సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ ప్రభాకర్ మక్కెన రమణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# రూ1లక్ష 36వేలు పలికిన గణపతి లడ్డు

**తెనాలి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ తెనాలిలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న గణపతి ఉత్సవాల్లో ఆయా ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలకు సమయత్తమవుతున్నారు. ఈ క్రమంలో మండలంలోని జగ్గడిగుంటపాలెం పరిధిలోని ప్రగడ కోటయ్య నగర్‌లో పద్మశీలీయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 29వ గణపతి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి లడ్డూ వేలం పాట ఎంతో ఉత్సాహంగా ఉచ్చుకతో కొనసాగింది. లడ్డు వేలం పాటలో పాల్గొన్న రాచబత్తిన విజయ్‌కుమార్ ఒక లక్షా 36వేల రూపాయలకు గణపతి లడ్డును వేలంలో దక్కించుకున్నాడు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పద్మశాలీయ యూత్ నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# పట్టణంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు

నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణనాథుని ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహావీర గణపతి ఉత్సవ కమిటీ కన్వీనర్ వనమా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకలలో గురువారం ఆరవ రోజు ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామివారికి విశేషంగా 1108 సీతాఫలాలతో సహస్ర అష్టోత్తర పూజా కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా శుక్రవారం 1108 అరటి పండ్లతో సహస్ర అష్టోత్తర పూజ నిర్వహిస్తామన్నారు. అలాగే బూడిద గుమ్మడికాయలతో లలితా సహస్రనామంతో ప్రత్యేక పూజలు కొనసాగుతాయని కన్వీనర్ వనమా పవన్‌కుమార్ తెలియజేశారు.



# ఉద్యానవన పంటల రైతులను ఆదుకోవాలి

**- కిసాన్ మోర్చా నాయకులు తోటకూర కోటేశ్వరరావు**

తెనాలి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న ఉద్యాన పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు కోరారు. గురువారం తెనాలి మండలం నందివెలుగు గ్రామంలో దెబ్బతిన్న దొండ, బీరా పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను పరామర్శించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు వరదల కారణంఆ తీవ్ర నష్టాన్ని చవి చూశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరబ్రహ్మం, శ్రీనివాసరావు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కొల్లిపరలో కన్నుల పండుగగా గణేష్ ఉత్సవాలు

**కొల్లిపర,సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు మండలంలో కన్నుల పండుగగా జరుగుతున్నాయి.కొల్లిపర,చక్రాయపాలెం,మున్నంగి గ్రామాలలో 6 రోజులుగా భక్తి శ్రద్దలతో పూజలు



చేస్తున్నారు.కొల్లిపర వీరభద్రకాలనీ,మున్నంగి,దావులూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఘనంగా పూజలు నిర్వహించి ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి మేళ తాళాలలో..డప్పు వాయిద్యాలతో బాణా సంచా కాల్చుకుంటూ భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.రాత్రి పొద్దు పోయాక కృష్ణానదిలో వినాయకుడుని నిమజ్జనం చేసారు.

# ఎస్సీఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును రద్దుచేయాలి

**గుంటూరు విద్య,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ,క్రిమిలేయర్ సుప్రీం కోర్టు తీర్పును రద్దుచేయాలని మోడీ,రేవంత్‌రెడ్డి సర్కార్‌లను డిమాండ్ చేస్తూ ఆందోళన,పెద్దఎత్తున ప్రదర్శన చేయడం జరిగింది.ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ ఎసీ ్స,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక సమితి మాలమహానాడు కార్యకర్తలు పెత్తఎత్తున వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పార్టీ జాతీయ అధ్యక్షులు సమితి జాతీయ ఛైర్మన్,సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: సమీక్ష చేసి రద్దుచేయాలని,దీనికోసం ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర సర్కార్ తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే దాఖలు చేసిన వందకు పైగా రివ్యూ పిటీషన్‌లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున,వర్గీకరణకు క్రిమిలేయర్ అమలు కు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టడం సరైంది కాదన్నారు.వర్గీకరణకు రేవంత్‌రెడ్డి చర్యలు చేపడితే,కాంగ్రెస్ పైన తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమితి తరుపున లేఖను బహిరంగంగా విడుదల చేయడం జరిగింది.కార్యక్రమంలో మాలమహానాడు (శ్రీకృష్ణ వర్గం) జాతీయ అధ్యక్షులు పబ్బాతి శ్రీకృష్ణ,ఎస్సీఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి వాడాల భాస్కర్,మాలమహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు సిహెచ్ రోజాలీల,మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ ్ల రాజు,దళిత బహుజన పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు,దర్జీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల సుచంద్ర పాల్గొన్నారు.

# టూటౌన్ సిఐగా మహమ్మద్ నిషార్ భాష

తెనాలి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) : పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐగా ఎండి నిషార్ భాష గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా టూ టౌన్ సిఐగా బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ నిషార్ భాషా మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాగా స్టేషన్ సిబ్బంది సిఐ నిషార్ భాషాకు సాదర స్వాగతం పలికారు.



# ఎకనామిక్స్ విధ్యార్థులు జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ప్రభుత్వ, ఇతర రంగాల్లో ఎకనామిక్స్ విద్యార్థులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కర్నూలు లోని రాయలసీమ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టికె నాయక్ అన్నారు.గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ విభాగంలో విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ అకడమిక్ కోర్సులతోపాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించుట ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని చెప్పారు.భారత దేశంలో ఆర్థికవేత్తలకు ప్రభుత్వరంగం గణనీయమైన సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను వెల్లడించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ,వాణిజ్య మంత్రిత్వ శాఖ,పరిశ్రమల మంత్రిత్వశాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థికవేత్తలను నియమించే కొన్ని ప్రముఖ ప్రభుత్వ సంస్థల్లో అవకాశాలు లభ్యమవుతాయన్నారు.కార్పొరేట్ రంగంలో మార్కెట్ పరిశోధన,ఆర్థిక విశ్లేషణ,వ్యాపారాభివృద్ధి వంటి వివిధ పాత్రల్లో ఆర్థికవేత్తలను కూడా నియమించుకుంటుందని భారతదేశంలో ఆర్థికవేత్తలను నియమించే కొన్ని ప్రముఖ కంపెనీల్లో ఐసిఐసిఐ బ్యాంక్,హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్,స్టాండర్డ్ చార్టర్డ్ మరియు యాక్సెంచర్ ఉన్నాయని వివరించారు.కార్యక్రమంలో ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు,వర్సిటీ సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భారతి,సీనియర్ అధ్యాపకులు ఆచార్య సిఎస్ఎన్ రాజు,అధ్యాపకులు డాక్టర్ బాలకృష్ణ,డాక్టర్ కిషోర్‌బాబు,డాక్టర్ మహేంద్ర కుమార్,డాక్టర్ నంబూరు బాబు,డాక్టర్ పి. శ్యామ్‌సన్,బోధనేతర సిబ్బంది నంబూరు సాంబయ్య,విద్యార్థులు,పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) యూనిట్ విద్యార్థులు



రక్తదానం చేసిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల పాలకమండలి

నలుగురు గుంటూరులో బైపాస్ సర్జనీ చేయించుకుంటున్న ఓ పేషెంట్‌కు రక్తం అవసరమై కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి శ్రీధర్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి కళాశాల్లోని మొదటి సంవత్సరం విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించి,నలుగురు విద్యార్థులు షేక్ తౌఫిక్,జి.పునీత్,బి.భాస ్కర్,కె.వెంకట సాయి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు విద్యార్థులను అభినందించారు.కళాశాల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం అందించడం అభినందనీయమని ఆరోగ్యంగా ఉంటారన్నారు.కార్యక్రమంలో కళాశాల కమిటీ మెంబర్ కర్పూరపు సూర్యనారాయణ,కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళీ శ్రీనివాసరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎ.శ్రీధర్,మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు శ్రీలలిత ఆధ్వర్యంలో సత్కరించడం అభినందనీయం

తెనాలి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) : పట్టణానికి చెందిన బుక్స్ అండ్ స్టేషనరీ విక్రయ కేంద్రం శ్రీలలితా అండ్ కో 60వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని ఓ మంచి సంస్కృతిని స్వాగతిస్తూ ఉపాధ్యాయులను సత్కరించడం ముదావహమని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ అన్నారు. స్దానిక కొత్తపేటలోని బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధుల నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శ్రీలలిత యాజమాన్యం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఎంఈవో డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ



మాట్లాడుతూ పుస్తకాలు, స్టేషనరీ షాపు నెలకొల్పి 60వసంతాలు పూర్తి చేసుకున్న లలిత అండ్ కో యాజమాన్యంకి అభినందనలు తెలిపారు. విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందరికీ చేరువ చేసే బాధ్యత తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. పుస్తక పఠనం వలన ఎంతో విజ్ఞానంతో పాటు మంచి క్రమశిక్షణ అలవరుతోందని విద్యార్ధులు పుస్తక పఠనం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, పురుషోత్తమశర్మ, కె.సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు ఎస్.రాజ్యలక్ష్మీలు ప్రసంగించారు. లలిత అండ్ కో సేవలను వక్తలు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య ప్రత్తిపాటి మాతృమూర్తి నారాయణమ్మ అంతిమయాత్ర, అంత్యక్రియలు

చిలకలూరిపేట,సెప్టెంబర్12,ప్రభాతవార్త: మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ భౌతికకాయానికి అంతిమ యాత్ర, అంత్యక్రియలు గురువారం ఉద్విగ్నవాతావరణంలో ముగిసాయి. అశ్రునయనాల మధ్య అంతిమయా త్ర నిర్వహించారు. పట్టణంలోని పండరీపురం ప్రత్తిపాటి నివాసం నుంచి గణపవరంలోని ఎల్‌టిసి కంపెనీ వరకు అంతిమయాత్ర కొనసాగింది. నారాయణమ్మకు కడసారి విడ్కోలు పలికేందుకు తెలుగుదేశం పార్టీ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్తిపాటి తన తల్లి భౌతికకాయానికి చివరిస్నానం చేయించే సందర్భంలో భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతం అయ్యారు. అనంతరం దారిపోడవునా ఆమె భౌతికకాయంపై పుష్పాలు చల్లుకుంటూ నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి స్వంత కంపెనీ ఎల్‌టిసి ప్రాంగణంలో తల్లి నారాయణమ్మకు దహనసంస్కారాలు చేశారు. అంతిమయాత్రలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పట్టణ, రూరల్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నారాయణమ్మ పార్థివదేహానికి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు, వినుకొండ శాసన సభ్యులు జివి ఆంజనేయులు, నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, గుంటూరు తూర్పు శాసనసభ్యుడు నజీర్‌అహ్మద్, గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గల్లా మాధవి, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, గొట్టిపాటి భరత్, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, గుంటూరు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు, దివ్యాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది వలేటి లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, పల్నాడుజిల్లా ఎస్పి కంచి శ్రీనివాసరావు, పట్టణ సిఐ పి రమేష్, రూరల్ సిఐ బి సుబ్బనాయుడు, చిలకలూరిపేట తహసిల్దార్ మహ్మద్ హుస్సేన్, ఎస్‌టిఓ బి శ్రీనివాసరావు, వసంత స్పిన్నింగ్‌మిల్స్ డైరక్టర్ పారుపల్లి నాగేశ్వరరావు, పారిశ్రామిక వేత్తలు సూర్యదేవర రవీంద్రనాద్, పేర్ని వీరనారాయణ, సామినేని కోటేశ్వరరావు, గోరంట్ల పున్నయ్యచౌదరి, పెరవలి కోటిరావు, పెరవలి రాఘవరావు, సాదినేని హనుమంతు రావు, నాదెండ్ల లక్ష్మీనారాయణ, అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, ఎయంజి ప్రతినిధులు, వేద పాఠశాల డైరక్టర్ ఎస్ పెర్సి స్వరూప, ఫార్‌కార్నర్స్ అధినేత డాక్టర్ జెస్సీఎస్ బర్నబాస్, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, బిజెపి రాష్ట్ర నాయకుడు పరాంకుశం శ్రీనివాసరావు, బిజెపి ఉమ్మడి గుంటూరుజిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి టి జయరామిరెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, నాయకులు పేలూరి రామారావు, సిపియం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనాసుల్తానా, ఉపాధ్యక్షురాలు మిరియాల రత్నకుమారి, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగుమహిళ నాయకులు పోపూరి లక్ష్మీ అమరా రమాదేవి, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, మూడు మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, కాకతీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండా గోపి, టిడిపి నాయకులు తేళ్ల సుబ్బారావు, తేలప్రోలు వీరయ్యచౌదరి, కందిమళ్ల అంజిబాబు, ముత్తినేని వెంకటేశ్వర్లు, పట్టణానికి చెందిన డాక్టర్ల బృందం, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు.



తల్లి నారాయణమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి దంపతులు



ప్రత్తిపాటిని పరామర్శిస్తున్న వినుకొండ ఎమ్మెల్యే జీవి, దర్శి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ









ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, గురజాల శాసనసభ్యుడు యరపతినేని, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




నాయనమ్మ భౌతికకాయం మీద గంధం చెక్కలు వేస్తున్న మనవడు ప్రత్తిపాటి శరత్

# సీతారాం ఏచూరి మృతికి ఎమ్మెల్యే జీ.వీ సంతాపం

వినుకొండ, సెప్టెంబర్12, ప్రభాతవార్త: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసిన నేత సీతారాం ఏచూరి అని ఆయన మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఓనమాలు దిద్దిన పార్టీలోనే తుదిశ్వాస వరకు కొనసాగిన సీతారాం రాజకీయాల్లో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు.

# వరద బాధితులకు శివశక్తి అగ్రిటెక్ కంపెనీ రూ. 50లక్షలు విరాళం

వినుకొండ, సెప్టెంబర్12, ప్రభాతవార్త: విజయవాడ వరద బాధితుల సహాయార్థం శివశక్తి అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీ రూ. 50లక్షలు విరాళం అందజేసింది. గురువారం ఈ మేరకు రాష్ట్ర సెక్రటేరియట్



నందు సీఎం చంద్రబాబునాయుడును కలిసి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ఎస్.ఎస్.రావు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత రాజకీయాలలో అజాత శత్రువు సీతారాం ఏచూరి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్12, ప్రభాతవార్త: ఆధునిక భారతదేశ జాతీయ రాజకీయాలలోనే అజాతశత్రువు గా మెరిసిన సీతారాం ఏచూరి అని, అలాంటి వ్యక్తి మరణం దేశానికే శరాఘాతమని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అందరూ బాగుండాలని, అందరిని కలుపుకొని పోవాలని, ఆలోచనలతో వామపక్ష ఉద్యమాలలో ఆయన కొత్త పంథాన్ని తీసుకొని వచ్చారన్నారు. సైద్ధాంతిక విభేదాలు ఉన్నవారితోనూ, ప్రజల అవసరాలకోసం కలసి బలమైన పోరాటాలు నిర్మించారని, వాటిని విపక్షాల ఐక్యతకు పునాదులుగా చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తి ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడవడం తీవ్రంగా కలిచివేసిందన్నారు. గురువారం ప్రత్తిపాటి ఈ మేరకు సీతారాం మృతిపట్ల తన సంతాపాన్ని తెలియచేశారు. ఇలాంటి వ్యక్తులు భౌతికంగా మననుంచి దూరమైనా వారి పోరాటాలు, సాధించిన విజయాలు, ఆచరించిన సిద్ధాంతాలు, పాటించిన విలువల రూపంలో ఎప్పటికి మన మధ్యనే ఉంటాయని కొనియాడారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబసభ్యులకు తన సంతాపాన్ని, సానుభూతిని ప్రత్తిపాటి తెలియచేశారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, సెప్టెంబరు 12 ప్రభాతవార్తః వరదలతో జనజీవనం అస్తవ్యస్థమైందని, కానీ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం రెంటచింతలకు చెందిన రైతు తుమ్మా జోజిరెడ్డి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ. 50 వేల చెక్కును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దాయన కలక్టరేట్‌ను సీఎం కార్యాలయంగా చేసుకొని ప్రజలకు సేవలందించిన మానవతామూర్తి చంద్రబాబు అని కొనియాడారు. వరద విపత్తులను ఎదుర్కోవడం చంద్రబాబుతోనే సాధ్యమని, బాబు సీఎంగా ఉండడం వలనే ప్రాణనష్టం లేకుండా పోయిందని అన్నారు. ఆపన్నులకు సహాయం అందజేసేందుకు ముందుకు రావాలని కోరారు. వరదల్లో ప్రజలు చాలా నష్టపోయారని, ప్రతి ఒక్కరూ బాధలో ఉన్నారని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గణేష్ విగ్రహ నిమజ్జనం

గురజాల, సెప్టెంబరు 12 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీవీరభద్ర స్వామి గుడి సెంటర్లో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యాన వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని గురువారం వైభవంగా నిమజ్జనం చేశారు. ఐదు రోజులపాటు పూజలందుకున్న 11 కేజీల లడ్డు ప్రసాదాన్ని వేలం నిర్వహించగా రూ. 2.76 లక్షలకు కాటేపల్లి నాగభూషణం కుమారుడు హరికృష్ణ సొంతం చేసుకున్నారు. అనంతరం పట్టణంలో వినాయకుని విగ్రహాన్ని వైభవంగా ఊరేగించి కుడి కాలువలో నిమజ్జనం చేశారు.



# పట్టణంలో వరదబాధితుల కొరకు విరాళాలు సేకరణ

చిలకలూరిపేట, సెప్టెంబర్12, ప్రభాతవార్త: విజయవాడ వరదబాదితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ కోరారు. గురువారం వరదబాదితుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడలో వరదలకు భారీ ఆస్దినష్టం వాటిల్లిందని, లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని వారిని మానవత్వంతో ఆదుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందని సుబ్బాయమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, పేలూరి రామారావు, శివలీల, లలితకుమారి, లక్ష్మాధికారి, మూసబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు వెంకటేశ్వర్లు, సురభీరాజు, నాసర్, బొంతా భగత్‌సింగ్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి, కమ్యూనిస్ట్ పోరాటయోధుడు సీతారం ఏచూరి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

చిలకలూరిపేట, సెప్టెంబర్12, ప్రభాతవార్త: సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని, దేశంలోని కమ్యూనిస్ట్ అభిమానులకు, పేద ప్రజలకు, కార్మికులకు, కష్టజీవులకు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురిచేసిందని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నానని సిపిఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాపభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, లక్ష్మాధికారి, తన్నీరు వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# వరద బాధితులను ఆదుకోవడంలో రాఘవేంద్ర ట్రస్టు సేవలు అభినందనీయం : డాక్టర్ ఆదిత్య

నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో నరసరావుపేటకు చెందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను టిడిపి యువ నాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య అభినందించారు. గురువారం నిత్యావసర సరుకులు, బట్టలు, ఇతర సామాగ్రితో రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విజయవాడకు పంపుతున్న వాహనాన్ని డాక్టర్ ఆదిత్య ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వారం పది రోజులుగా విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రాత్రింబవళ్ళు ఎంతో కష్టపడ్డారని తెలిపారు. ప్రత్యేకంగా ఒక డివిజన్‌ను దత్తత తీసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్ళి బాధితులకు భరోసాను ఇచ్చారన్నారు. అంతేకాకుండా నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి స్వయంగా ఆయన వీధుల్లో తిరిగి వ్యాపారుల నుండి, ప్రజల నుండి విరాళాలు సేకరించి ఆ మొత్తాన్ని అక్కడకు పంపడం జరిగిందన్నారు. దీంతో పాటు నిత్యావసర సరుకులు, బియ్యం డాల్ మిల్లర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా పెద్ద ఎత్తున విజయవాడ బాధితులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందించారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాఘవేంద్ర ట్రస్ట్ నిర్వాహకులు పూనూరి కృష్ణకుమారి, ట్రస్ట్ సభ్యులు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో నూ కొనసాగించాలని, వారికి తమవంతు సహకారం ఉంటుందని డాక్టర్ చదలవాడ ఆదిత్య అన్నారు.



# విఘ్నేశ్వరుడు రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు అందించాలి : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : గణనాధుడు రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం కోటప్పకొండరోడ్డు, సాంబశివపేటలో గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రిపోర్టర్ కిషోర్‌తో పాటు టిడిపి వార్డు ఇన్‌చార్జి అల్లంశెట్టి మోహన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి, ఏవిఆర్ తదితరులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరస్వామికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా గణేష్ మిత్రమండలి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ గణేష్ ఉత్సవాలు ప్రజలను ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ వారిపై పోరాడేందుకు దోహదపడ్డాయని ఆయన గుర్తు చేశారు. ఐకమత్యంతో కుల, మత, రాజకీయాలు విడిచిపెట్టి అందరూ ముందుకు సాగాలని, అన్ని వర్గాల వారు సుఖశాంతులతో వర్ధిల్లేందుకు విఘ్నేశ్వరస్వామి దీవెనలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు.



# శకుంతల హాస్పటల్లో అరుదైన శస్త్ర చికిత్స

నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఉన్న శకుంతల జనరల్ అండ్ గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పటల్లో అరుదైన శస్త్ర చికిత్సను గురువారం నిర్వహించారు. వివరాలను వైద్యశాల ఎం.డి. డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలియజేశారు. 28 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి ఒకరు గాజు ముక్కలను మింగడం జరిగిందన్నారు. కుటుంబసభ్యులు ఆందోళనతో వైద్యశాలలో చికిత్స కొరకు చేర్పించారని తెలియజేశారు. గాజు ముక్కలు చిన్నప్రేగులో ఉండి పోయాయన్నారు. ఎంతో ప్రమాదకరమైన గాజు ముక్కలను ఎండోస్కోపి ద్వారా విజయవంతంగా యువతి కడుపు నుండి బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. సులభమైనటువంటి ఎండోస్కోపి పద్ధతిలో రోగికి ఇతర ఆరోగ్యపరమైన సమస్యలు లేకుండా అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించామన్నారు. కాగా రెంటచింతలకు చెందిన నాగలక్ష్మికి ఈ అరుదైన శస్త్ర చికిత్సను ఎండోస్కోపి పద్ధతిలో చేశామని డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలియజేశారు.



# సాయినాథునికి ఘనంగా ప్రత్యేక పూజలు

పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: పట్టణంలోని జిబిసి రోడ్డు, తెలగపాలెం రామమందిరం సమీపంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయినాథునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా భక్తులు పాల్గొని సాయి చాలీసా పఠించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తోట ఆదినారాయణ, యరసాని సరిత మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మందిరంలో సాయి సత్యవ్రతాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యవ్రతాలలో పాల్గొనే భక్తులు కొబ్బరికాయ, పూలు తదితర పూజా సామాగ్రిని తెచ్చుకోవాలని సూచించారు. వ్రతాలలో పాల్గొనేవారు కార్యదర్శి సరితను సెల్:7893942132 సంప్రదించాలని వారు కోరారు.



# అర్హులైనవారు దూర విద్యను సద్వినియోగం చేసుకోండి

## -మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: సార్వత్రిక విద్యాపీఠం ద్వారా బడి బయట ఉన్న పిల్లలకు దూరవిద్య ద్వారా చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బడి బయట ఉన్న పిల్లలకు 14సంవత్సరాలు దాటిన వారికి దూర విద ద్వారా 10వ తరగతి, 15సంవత్సరాలు నిండిన వారికి ఇంటర్‌మీడియెట్ చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు అడ్మిషన్ చేసుకోవాలని తెలిపారు. సెలవు రోజులలో వీరికి నిడుబ్రోలులో గల ఎపి హైస్కూల్‌లో ముఖాముఖి తరగతులు జరుగుతాయన్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థులు, 10వ తరగతి తరువాత చదువు ఆపివేసినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో మండల ఎఐ కోఆర్డినేటర్, ఏపి హైస్కూల్ డైరెక్టర్ కోటి అనీల్‌కుమార్ అడ్మిషన్లు, కోర్సు వివరాల గురించి వివరించారు. మండల నోడల్ ఆఫీసర్ వైఎస్టీ సాయి తదితరులు వివరించారు.



# రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ


నకరికల్లు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వ్యవసాయ సీజన్ సందర్భంగా నైపుణ్య పెంపుదల శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ శిక్షణలో ఇచ్చిన అంశాలను వినియోగించుకోవాలన్నారు. రైతులకు గ్రామస్థాయిలో సలహాలు ఇవ్వాలన్నారు. కోఆర్డినేటర్ వెంకటరాములు మాట్లాడుతూ వివిధ వరి వంగడాల గురించి వివరించారు. తెగుళ్ళు, వాటి నివారణ చర్యలను తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పి.ప్రవీణ్ మాట్లాడుతూ సిఎల్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. చీడపీడలు, తెగుళ్ళు, పోషక లోపాలు ఉన్న ఫోటోలను యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. డిడిఏ శివకుమారి మాట్లాడుతూ పత్తిపంటలో గులాబీరంగు పురుగు లక్షణాలు, నివారణ చర్యలను తెలియజేశారు. జిల్లా అధికారి ఇ.మురళి మాట్లాడుతూ ఆర్‌బికే సిబ్బంది రైతులకు ఈక్రాఫ్ ఏ విధంగా చేసుకోవాలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మస్తానమ్మ, నరసరావుపేట, యడ్లపాడు, నాదెండ్ల, రొంపిచర్ల ఏఈవోలు పాల్గొన్నారు.

# ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సెంట్రల్ జోన్ పోటీలు

నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. బాలుర అండర్-23 మల్టీ డే అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు జరిగినట్లు గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు తెలియజేశారు. వెస్ట్ గోదావరి - ప్రకాశం జిల్లా జట్ల మధ్య పోటీలు జరిగాయన్నారు. రెండవ రోజు ప్రకాశం జిల్లా జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోవడం జరిగింది. ఆ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లను కోల్పోయి 342 పరుగులు చేసింది. ఆ జట్టులో అభినవ్ 123 పరుగులు, దుర్గా బాలాజీ 115 పరుగులు చేశారు.

# బడ్జెట్‌లో నిధుల కేటాయింపు దళిత గిరిజనులకు కేటాయించాలి

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త : రాష్ట్రంలో త్వరలో ప్రవేశపెట్టబోతున్న 2024-2025 వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద వివిధ పథకాల కోసం నిధులు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు గోదా జాన్‌పాల్, జయరావు, బ్రహ్మయ్య, వీరాంజనేయులు, కోటిరత్నం, మాణిక్యరావు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎక్కువ మందికి విదేశాలలో చదువుకునే అవకాశం ఏర్పడిందన్నారు. అదే విధంగా విశ్వవిద్యాలయాలలో చదువుకునే వారికి నెలకు రూ.30 వేలు ఉపకార వేతనం ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలన్నారు. అదే విధంగా గురుకుల కళాశాలల్లోనూ సీట్లు పెంచాలని, రాష్ట్రంలో ఇరవై కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సానుకూలంగా స్పందించి మాట్లాడారు. సిఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకుల డిమాండ్లను తీసుకెళ్తామని తెలిపారు.



MN 7 PAGE-GNT :MN 7 PAGE-GNT 01/01/01 8:50 AM Page 1



## తెనాలిలో పర్యటించిన కేంద్ర ప్రతినిధుల బృందం

**తెనాలి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) :** భారీ వర్షాలు, వరదలు కారణంగా పంట నష్టం వివరాలు సేకరించే కార్యాచరణలు పర్యటిస్తున్న కేంద్ర ప్రతినిధుల బృందం గురువారం తెనాలి మండలంలోని హాఫ్‌పేటలో వరదల కారణంగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ వరదలు కారణంగా నీట మునిగిన వరి పంట వివరాలు కేంద్ర ప్రతినిధి బృందానికి తెలియజేశారు. అనంతరం కొలకలూరు మూడవ సచివాలయంలో కేంద్ర బృందం వాస్తవ పరిస్దితులు తెలుసుకున్నారు.



ఈ పర్యటనలో కేంద్ర ప్రతినిధులు డాక్టర్ ఏఎల్ వాగ్‌మేర్, ఆర్‌బికౌల్ ప్రదీప్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి నన్నూ వెంకటేశ్వర్లు, ఏడిఏ ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్‌సాగర్, వరద బాధిత రైతులు ఉన్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం

**నిజాంపట్నం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పందిళ్ళు ఏర్పాటు చేసి గణనాధుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. గత 5 రోజులుగా పూజాది కార్యక్రమాలు



నిర్వహించారు. రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం, నగరం, రేపల్లె, భట్టిప్రోలు మండలాలలోని 85 పంచాయితీలలోని వీధివీధిన గణనాధుని ప్రతిష్టించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర వ్రహించారు. నిజాంపట్నం ప్రాంత ప్రజలు గణనాధుని నిజాంపట్నం లాకు వద్ద నిమజ్జనం చేయగా, నగరం, నిజాంపట్నం మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు రేపల్లె శివారు పెనుమూడికి డప్పువాయిద్యాలతో, మేళతాళాలతో, ఊరేగింపుగా తీసుకునివెళ్ళి కృష్ణానదిలో గణనాధుని నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భట్టిప్రోలు మండలంలోని ప్రజలు సమీపంలోని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన అనంతరం నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీచేశారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**నిజాంపట్నం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిజాంపట్నంలో దోమల నివారణకు పంచాయితీ అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని పురవీధులలో ఫాగింగ్ కార్యక్రమాన్ని జరిపించారు.



## చెత్త తొలగించకుండానే బ్లీచింగ్ చల్లిన అధికారులు

**చెరుకుపల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని కావూరు గ్రామంలో ఎస్‌సి కాలనీలో పేరుకుపోయిన చెత్త నిల్వలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్‌సి కాలనీ స్మశానవాటిక వద్ద ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి వెంట గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయి ఉంది. స్థానికులు, చుట్టుప్రక్కలవారు ఇక్కడ పడవేస్తున్న వ్యర్థాల కారణంగా దుర్వాసన వస్తున్నదని ముఖ్యంగా అంగన్‌వాడీ, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు దుర్వాసనకు



గురువుతున్నారని స్థానికులు వ్యక్తం చేస్తునా న్నరు. చెత్త తొలగించి బ్లీచింగ్ చల్లమని పలుమార్లు చెప్పినా పట్టించుకోకపోగా గురువారంనాడు చెత్త తొలగించకుండానే బ్లీచింగ్‌చల్లి పంచాయితీ అధికారులు చేతులు దులుపుకున్నారు. కుళ్ళిపోయిన వ్యర్థాలను తొలగించకుండా బ్లీచింగ్ చల్లటం ఏంటని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు చొరవ తీసుకుని నిల్వ ఉన్న వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

## మండలంలో పంట పొలాల్లో తొలగని వర్షపు నీరు

**చెరుకుపల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** గతవారం భారీ వర్షాల కారణంగా మండలంలోని పలు ప్రాంతాలలో పంట పొలాల్లో వరద నీరు ఇంకా నిలిచి ఉంది. గూడవల్లి గంగోలు కట్ట తెగి పొన్నపల్లి, నడింపల్లి, గూడవల్లి, కనగాల ప్రాంతాలలో పొలాలు తీవ్రంగా ముంపుకు గురయ్యాయి. వర్షాలు తగ్గి



వారం రోజులు గడుస్తున్నా పంట పొలాల్లోని వరద నీరు బయటకు పోకపోవటం వల్ల పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. నీరు త్వరగా బయటకుపోతే మరోసారి నాట్లు వేసుకోవటానికి రైతులు సమాయత్తమవుతున్నారు. కానీ వర్షపునీరు పొలాలను వీడకపోవటంతో నీరు పోయేదెప్పుడు ? తిరిగి మరలా నాట్లు వేసుకునేదెప్పుడని ? రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొద్దిరోజులు పరిస్థితి ఇలానే ఉంటే వరి పంట పండించే కాలం కూడా దాటిపోతుందని రెండవ పంట వేసుకునే అవకాశం కూడా ఉండదని పొన్నపల్లి, గూడవల్లి, నడింపల్లి, కనగాల ప్రాంతాలలోని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాలలో ఎన్‌సిసి సెలక్షన్స్

**నరసరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాలలో ఈ నెల 13న ఎన్‌సిసి సెలక్షన్స్‌ను నిర్వహిస్తున్నట్లు మేజర్ వై.అంజిరెడ్డి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 23 (ఎ) బి.ఎన్. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్‌గౌతమ్, నాయబ్ సుబేదార్ రామ్, ఆర్మీకి సంబంధించిన అధికారులు సెలక్షన్స్‌లో పాల్గొంటారని వారు తెలియజేశారు. సెలక్షన్స్‌కు సంబంధించి శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సెలక్షన్స్‌కు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. వి.నాగిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.




# టాంజానియా యూనివర్సిటితో ఏఎన్‌యు ఎంఓయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** టాంజానియా దేశంలోని డొడొమ యూనివర్సిటీతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం టాంజానియా యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ లుఫూనో జెరమీ కుసిలుక, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు లు ఎంఓయు పత్రాలను మార్చుకున్నారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ల సమక్షంలో ఎంఓయు జరిగింది. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థుల విభాగం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి మాట్లాడుతూ ఈ ఏంఓయు ద్వారా రెండు యూనివర్సిటీలు పరస్పరం శిక్షణ, కన్సల్టెన్సీ, ఇన్నోవేషన్, టీచింగ్ అండ్ రీసెర్చ్ పరస్పర



మార్పిడి, అకడమిక్ కార్యక్రమాల అభివృద్ధికి కోర్సుల రూపకల్పన, సంయుక్తంగా సైంటిఫిక్ టెక్నాలజీ పరిశోధన ప్రాజెక్టుల అభివృద్ధిలతో పాటు రెండు వర్సిటీలకు దోహదపడే విధంగా పలు అంశాలను ఈ ఎంవోయు ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. టాంజానియా యూనివర్సిటీ ప్రతినిధి కూసిలుకా మాట్లాడుతూ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతిష్టాత్మక ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, రెండు విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో ఈ ఎంఓయు కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఏంఓయు లు బలోపేతమై బోధన పరిశోధన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు దోహదపడతాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య బి.సత్యనారాయణ ఉన్నారు.

## గణనాధునికి ఎమ్మెల్యే కన్నా ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా 10,14 వార్డులలో ఏర్పాటు చేసిన గణనాధులకు ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. డాక్టర్ వడ్డంపుడి పవన్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామితో పాటు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణకు సత్కారం

**అమరావతి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** వృత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ



సేవలు నిరుపమానమని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన కాకాని వెంకటరమణను బుధవారం హై స్కూల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జ్ఞాపిక, దుశ్శాలువా కప్పి ప్రత్యేకంగా సత్కరించారు. విద్యారంగానికి రమణ అందిస్తున్న సేవలను మాజీ ఎంపిపిలు బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, గళ్ళ బాబు, తెలుగు మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి ముంతాజ్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్‌లు ప్రత్యేకంగా కీర్తించారు.

## సినిమా హాళ్ళలో ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ప్రేక్షకులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సినిమా హాళ్ళ యాజమాన్యం వసతులు కల్పించాలని, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. పట్టణంలోని లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్, పివిఎస్ సినిమా హాలు తదితరాలను ఆయన గురువారం సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా..?లేదా...? ప్రేక్షకులకు కల్పించాల్సిన వసతులు, టిక్కెట్ ధరలు, హాల్లో విక్రయించే తినుబండారాలు నాణ్యత పరిశీలించారు. టాయిలెట్ల నిర్వహణ, నిబంధనల ప్రకారం ఫైర్ ఎక్విప్‌మెంట్ తదితరాలను ఆయన తనిఖీ చేశారు. కమిషనర్ వెంట రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పట్టణ పౌరులు ఇళ్ళలోని చెత్తాచెదారాలను రోడ్లపై వేస్తే జరిమానాలు విధిస్తామని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు హెచ్చరించారు. గురువారం కమిషనర్ పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తలను వేర్వేరుగా మునిసిపల్ పుష్‌కార్ట్సుకు, ట్రాక్టర్లకు అందివ్వాలన్నారు. స్వచ్ఛ స్వర్ణపురి గా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలన్నారు. మునిసిపల్ శానిటేషన్ కార్యదర్శులు రోడ్లపై ఉండే చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ప్రజలకు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. డంపింగ్‌యార్డు వద్ద రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాలను దగ్గరుండి తొలగించే పనికి శ్రీకారం చుట్టారు. గత మునిసిపల్ అధికారులు డంపింగ్‌యార్డు వద్ద నిర్లక్ష్య ధోరణి అవలంభించడం వల్ల చెత్త డంపింగ్‌యార్డు లోపలకు తీసుకెళ్ళకుండా పక్కనే ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు వెంట పడవేశారు. దీంతో ఆ ప్రాంతం మంతా దుర్గంధం వెదజల్లడంతో కొంత మంది ఈ విషయం గురించి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కమిషనర్ రమేష్‌బాబు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ప్రొక్లెయిన్ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా తొలగించారు. అనంతరం కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్‌ను సందర్శించి ఆ పరిసరాలను పరిశీలించారు. మార్కెట్‌లోని షాపుల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట ఎఈ రాజేష్ తదితరులున్నారు.



పేరుకు పోయిన చెత్తను తొలగిస్తున్న దృశ్యం

## పొన్నూరులో పర్యటించిన అంబటి

### -పలు కుటుంబాలకు పరామర్శ

**పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ గురువారం పట్టణ, మండల పరిధి లో పర్యటించి పలు కుటుంబాల ను పరామర్శించారు. పట్టణంలోని 23వ వార్డుకు చెందిన రాడ్ బెండింగ్ మేస్త్రీ పల్లికోన రవిబాబు ఇటీవల హఠాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ రవిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధి నండూరు గ్రామానికి చెందిన తురిమెళ్ళ ప్రసాదరావు ప్రమాదవశాత్తు గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అంబటి మురళీకృష్ణ హుటాహుటిన నండూరు వెళ్ళి ప్రసాదరావు మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంబటి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, వల్లూరు శ్రీనివాసశర్మ, అంబటి వెంకటేశ్వరరావు, సర్పంచి అక్కి నాగరాజు, గేరా సంజీవ్ తదితరులున్నారు.



## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. అదే విధంగా మైన్స్ అండ్ జియాలజీ, ఎక్సైజ్‌శాఖకు సంబంధించి కొద్దిసేపు వారు మాట్లాడుకున్నారు. మంత్రి కొల్లు రవీంద్రను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సత్కరించారు.



## ఆర్‌బికే సిబ్బందికి శిక్షణ

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులకు పంట కోత ప్రయోగాలపై ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు గురువారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల ఏఎస్‌ఓ శివబాబు మాట్లాడుతూ గ్రామం యూనిట్‌గా తీసుకొని గ్రామ వ్యవసాయ, గ్రామ ఉద్యానవన సహాయకులు వరి, ప్రత్తి, మిరప పంటలలో వారికి కేటాయించిన యూనిట్‌ల వారీగా, పంట కోత ప్రయోగాలు ఏ విధంగా నిర్వహించాలో తెలియజేశారు. అలాగే యాప్‌లో సేకరించిన విషయాలను ఎలా నమోదు చేయాలో



తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు వారికి కేటాయించిన వరి, ప్రత్తి, మిరప పంటలలో రాండమ్ నెంబర్‌ల వారీగా పంట పొలాలను గుర్తించి, పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు, సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుగురు యువకుల అరెస్టు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లిలో జరిగిన అల్లర్లకు సంబంధించి ఏడుగురు యువకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. యాదవుల బొమ్మ నిమజ్జనానికి వెళ్తుండగా కొందరు యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో వివాదం జరిగింది. దీంతో ఇరువర్గాలు



కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో గాయపడిన వారి బంధువులు మరో వర్గం యువకుల ఇళ్ళపై దాడి చేసి నిప్పు పెట్టారు. అడ్డుకోబోయిన పోలీసులపై సైతం రాళ్ళు రువ్వినట్లు సమాచారం. దాడిలో పలువురు గాయపడగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ గొడవలకు సంబంధించి ఏడుగురు యువకులను అరెస్ట్ చేశామని పట్టణ సి.ఐ. బ్రహ్మం తెలియజేశారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**అమరావతి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని నరుకులపాడు చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఈమె వయస్సు సుమారు 45-48 ఉంటుంది. ఈమె మెడలో దుర్గా యొక్క రాగి తయాతు ఉండి, చెవులకు పోగులు, ఎత్తు సుమారు 5.2 అంగుళాలు, నలుపు చాయతో ఉన్నట్లు అమరావతి పోలీసులు తెలియజేశారు. ఈమె గురువారం చెరువులో శవమై కనిపించిందన్నారు. ఈమె ఆచూకీ తెలిసిన వారు అమరావతి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. వివరాలకు : 6305003422 ను సంప్రదించాలన్నారు.



## సెయింట్‌ఆన్స్ స్కూల్ విద్యార్థులు వరద బాధితులకు చేయూత

**అమరావతి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని అనుసరించి ఆపదలో ఉన్నటువంటి విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి మా వంతు ప్రయత్నంగా సెయింట్‌ఆన్స్ స్కూల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, వాళ్ళ తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు సహాయ సహకారాలతో రూ.50 వేల విలువ చేసే సామాగ్రిని సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెళాంగిణి జ్యోతి మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం సేకరించిన మొత్తంతో వివిధ రకాల వస్తువులను బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏచూరి సీతారామ మృతి పట్ల సంతాపం

**అమరావతి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** కమ్యూనిస్ట్ ఉద్యమ నేత కామ్రేడ్ ఏచూరి సీతారాం మృతిపట్ల సిపిఎం నాయకులు గురువారం సంతాపం తెలియజేశారు. ఆయన మృతి భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమానికి తీరని లోటని నాయకులు గుంటుపల్లి కోటేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నేతగా కార్మిక, రైతాంగ, ఉద్యోగుల సమస్యలపై ఎన్నో పోరాటాలను సీతారాం ఏచూరి



చేశారన్నారు. పార్లమెంట్‌లో అన్ని వర్గాల సమస్యలపై మాట్లాడిన నాయకుడు సీతారాం ఏచూరి అని తెలియజేశారు. భారత ప్రజానీకానికి ఆయన లేని లోటు ఎంతో ఉంటుందన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరిబాబు, నండూరి వెంకటేశ్వరరాజు, మొహిదీన్ వలి, షేక్.నాగుల్‌మీరా, టి.కృష్ణ, ఎస్.కె.రఫి, దారా ప్రసాద , ఎం.చిన్న తదితరులు పాల్గొన్నారు.

13-9-TERA PAGE 8:13-9-TERA PAGE 8.qxd 9/12/2024 7:09 PM Page 1



# 'స్వయం భూ' ఫస్ట్‌లుక్ రిలీజ్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'సత్యయంభూ'. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్‌గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్-క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వారి బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభానటేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సంయుక్త భర్త్‌డే. ఆమెకు పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సంయుక్త ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విల్లు, బాణాలు పట్టుకుని వారియర్‌గా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్‌కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: నిఖిల్, సయుక్త, నభానటేష్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్‌కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర్, బ్యానర్: పిక్సెల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్‌మధు, సంగీతం: రవిబస్రూర్, డీవోపీ: కెకె సెంథిల్‌కుమార్, పొడక్షన్ డిజైనర్ : ఎం ప్రభాకరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిట్ ఆనంద్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్ షో.

# తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ విరాళం

భారీ వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టంతో బాధపడుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వారికి అండగా నిలబడేందుకు ముందుకొచ్చారు తెలుగు టెలివిజన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సభ్యులు. తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు తమవంతు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ నాయకులు పాల్గొన్నారు. నటుడు, నిర్మాత ప్రభాకర్ మాట్లాడుతూ, తెలుగురాష్ట్రాల్లో ప్రజలు వరదలు కారణం అసోసియేషన్‌లోని సభ్యులంతా స్పందించి ముందుకు కొచ్చారు. తమ వంతు విరాళం అందించినందుకు సంతోషంగా ఉంది. ఎలాంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా మావంతు అండగా నిలబడేందుకు సిద్ధంగా ఉన్నాం. మరికొంతమందికి సహాయం చేసేందుకు స్ఫూర్తిగా వుంటుందనే ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించాం అనిఅన్నారు. తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ, వరదల కారణంగా ప్రజలు కట్టుబట్టలతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి. వారిని చూస్తే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ స్పందిస్తారు. మా అసోసియేషన్ తరఫున మేము కూడా వీలైనంత




సాయం చేయాలని భావించాం. మా వాళ్లంతా స్పందించారు. ఈ డబ్బుకు మరికొంత అసేసియేషన్ ఫండ్ నుంచి యాడ్ చేసి 10లక్షల నుంచి 15 లక్షలవరకు ఎంత కలెక్ట్ అయితే అంత డబ్బు తెలుగు రాష్ట్రా సీఎం రిలీఫ్ ఫండ్‌కు డొనేట్ చేస్తాం.15 వేలమంది కార్మికులు టీవీరంగంలో జీవనోపాధిపొందుతున్నారు. వారికి కరోనా టైమ్‌లో రెండెళులనఅంతా కలిసి అండగా వున్నాం.

గా సర్వస్వం కోల్పోయారు. ఈ వరదలకు సంబంధించిన వార్తలు చూస్తున్నప్పుడు చాలా బాధగా అనిపించింది. వరదబాధితులను ఆదుకునేందుకు మన నాయకులు ఎంతో కష్టపడుతున్నారు. అందరూ సహృదయంతో స్పందించారు. తమకు వీలైనంత సాయం చేశారు. మేము గతంలో కరోనా టైమ్‌లోకూడా సహాయం కార్యక్రమాలు చేశాం. తెలుగు టీవీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సెక్రటరీ వినోద్‌బాల మాట్లాడుతూ, తెలుగు ప్రజల వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు.

# మట్కా ఫైనల్ షెడ్యూల్




మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'మట్కా' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదారబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సిలో జరుగుతోంది. కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. కరుణకుమార్ దర్శకత్వంలో వైరఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన వరుణ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాఫీగా సాగుతున్నాయి. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో రాబోతున్నాయి. ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి, నోరాఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్‌కుమార్ డీవోపీ పని చేస్తుండగా, కార్తీకశ్రీనివాస్ ఆర్.ఎడిటర్. తారాగణంః: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర సలోని, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పి రవిశంకర్ తదితరులు.

# అక్టోబర్ 31న 'బఘీర'..

రోరింగ్ స్టార్ శ్రీ మురళి కథానాయకుడిగా కె.జి.యఫ్, కాంతార, సలార్ వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథను అందించారు. హోంబలే ఫిలిమ్స్ మేకింగ్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. అలాంటి పెస్టీజియస్ పొడక్షన్ హౌస్ రూపొందిస్తోన్న ఈ మూవీ తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 31న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. బఘీర రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అందులో ఓ మాస్క్‌ను చూపిస్తున్నారు. డిఫరెంట్ లుక్లో ఉన్న ఈ మాస్ట్ క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇప్పటికే విడుదలైన 'బఘీర' మూవీ పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలను పెంచాయి. శ్రీమురళి పవర్‌ఫుల్ రోల్‌లో అలరించబోతున్నారు. ఎ.జె.శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి బి.



అజనీష్ లోక్‌నాథ్ సంగీతాన్ని అందిస్తున్నారు త్వరలోనే. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు. నటీనటులు: శ్రీ మురళి, రుక్మిణి వసంత్,ప్రకాష్ రాజ్, రంగయాణ రఘు, అచ్యుత్‌కుమార్, గరడరామ్ తది తరులు. సాంకేతిక వర్గం: బ్యానర్: హోంబలే ఫిలిమ్స్, నిర్మాత: విజయ్ కిరగందూర్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, డైరెక్షన్: డాక్టర్ సూరి, సినిమాటోగ్రఫీ: ఎ.జె.శెట్టి, మ్యూజిక్:బి. అజనీష్, లోకనాథ్, ఎడిటర్: ప్రణవ్ శ్రీప్రసాద్, యాక్షన్: చేతన్ డిసౌజా, ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్: యోగి జి.రాజ్, అభజీత్, ఆర్ట్: రవి, కాస్ట్యూమ్స్:యోగి, జి. రాజ్, పిఆర్ఒ: వంశీ కాకా.



మహిమా నంబియార్ నయా లుక్

# 'గీతా శంకరం' రెగ్యులర్ షూటింగ్

ఎస్.ఎస్.ఎం.జి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్‌గౌడ్ ప్రియాంక శర్మ జంటగా రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె. దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం 'గీతా శంకరం' ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ బెంగ ళూరులో జరుపుకుంటున్న ఈచిత్రం రిసెంట్‌గా సాంగ్స్ రికార్డింగ్ కంప్లీట్ చేసు కుంది. ఈ సంద ర్భంగా నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ, కంటెంట్ ఉంటే చిన్నచిత్రం అయినా,



పెద్దచిత్రం అయినా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. ఒక మంచి కంటెంట్ తో మా గీత శంకరం సినిమాని నిర్మిస్తున్నాము. ఒక ఎమోషనల్ డ్రామాతో ప్యూర్ లవ్‌స్టోరీగా జరిగేకథ ఇది. ప్రస్తుతం బెంగళూరులో షెడ్యూల్ జరుపు కుంటుంది. అలాగే మా చిత్రంలోని పాటలన్నింటిని రీసెంట్‌గా రికార్డింగ్ చేయడం జరిగింది. ఇదొక మంచి ప్రేమకథా దృశ్య కావ్యం. ప్రతి సన్నివేశాన్ని తెర కెక్కించడం జరుగుతుంది.

# 'కళింగ' ప్రి రిలీజ్ ఈవెంట్

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు ఇప్పుడు 'కళింగ'తో హీరో, దర్శకుడిగా రాబోతున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. టీజర్,పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 13న విడుదల కాబోతోన్న ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఎవరు ఎంత బిజీగా ఉన్నా రోజంతా ఉన్న అలసటను తీర్చుకోవడానికి సినిమాలు చూడడం అనేది మన కల్చర్‌లో భాగం. కరోనా తరువాత అందరూ ఓటీటీకి అలవాటు పడ్డారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా ప్రయోగాలు వస్తున్నాయి. చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి.టీజర్, ట్రైలర్ చూస్తే భయపెట్టించేలా ఉన్నాయి. ఈ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను తీసిన ధృవ, నిర్మాతలకు మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ధృవ వాయు మాట్లాడుతూ, మా కార్యక్రమానికి వచ్చిన బీజేపీ నేత రఘునందన్‌రావు, నా ఫ్రెండ్ తిరువీర్‌కు థాంక్స్. నేను రాసిన కథకు యాకూబ్ మంచి డైలాగ్స్ ఇచ్చారు. కెమెరామెన్ అక్షయ్ పగలూ, రాత్రి అన్న తేడా లేకుండా నాతోపాటే పనిచేశారు. ఎడిటర్ నరేష్ సినిమాను అద్భుతంగా మలిచాడు. విజువల్స్ బాగా వచ్చాయి.వాటికి తగ్గ ఆర్ఆర్ కావాలి. విశ్వశేఖర్‌తో సినిమా మరోస్థాయికి వెళ్లింది. మంచి పాటలు ఇచ్చిన లిరిసిస్ట్‌కు థాంక్స్.ఇది ఒక




కొత్త కాన్సెప్ట్ సెప్టెంబర్ 13న చూడండి. కొత్త ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అన్నారు. తిరువీర్ మాట్లాడుతూ, కథ రాసి డైరెక్టర్ చేసి నటించడం అంటే మామూలు విషయం కాదు. ఘాజి సినిమాచేసినప్పుడు మేం ఇద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. కిరోసిన్ కథరాసి దర్శకత్వం చేసి నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టాడు. కళింగ టీజర్ చూసి భయపడ్డాను. తన బాటను తానే నిర్మించుకున్నాడు. కళింగ మూవీని ఐదువందలకుపైగా థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. మా అందరికీ ధృవ స్ఫూర్తి సెప్టెం బర్ 13న ఈ చిత్రం రాబోతోంది. మంచి పేరు, డబ్బురావాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. నిర్మాత దీప్తి మాట్లాడుతూ, కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. పాటలు, మ్యూజిక్ గురించి అంతా మాట్లాడుకుంటారు. ఆర్ఆర్ మ్యాజిక్‌ను థియేటర్లో చూడాల్సిందే. అక్షయ్ విజువల్స్ అద్భుతంగా ఇచ్చారు. సంజు ఈ చిత్రంలో హ్యాండ్సమ్ విలన్‌గా కనిపిస్తాడు. కిరోసిన్ చేసిన ఆర్యనే ఈ చిత్రానికి కూడా ఉండాలని అనుకున్నాం. మా ఈవెంట్‌కు తిరువీర్ రావడం ఆనందంగా వుంది. యాకూబ్ అద్భుతంగా డైలాగ్స్ రాశ్యా ప్రగ్యా ఈ చిత్రంలో ఎక్సలెంట్‌గా అనిపిస్తుంది. పృథ్వీ ప్రాణం పెట్టి పని చేశారు. సెప్టెంబర్ 13న మా సినిమా రాబోతుంది అందరూ చూడండని అన్నారు. నిర్మాత పృథ్వీ మాట్లాడుతూ, కళింగ సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. విష్ణుశేఖర్ ఇచ్చిన ఆర్ఆర్‌తో సినిమా వేరే లెవల్‌కి వెళ్లింది. ధృవ ఈచిత్రానికి మెయిన్‌పిల్లర్ సెప్టెంబర్13న మా చిత్రాన్ని చూడండనిఅన్నారు. ప్రగ్యా నయన్ మాట్లాడుతూ. కళింగ రిలీజ్ కోసం చాలా ఎదురు చూస్తున్నాం.

# 'మనుషుల్లో దేవుడు చంద్రన్న' పాట ఆవిష్కరణ

విజయవాడ నగరంలో వరద సృష్టించిన విధ్వంసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన నిరుపమాన సేవలు యావత్ దేశాన్ని ఆశ్చర్యపరిచాయి. చంద్రబాబు నాయుడు అవిరళ కృషి, అసమాన పట్టుదల చూసి ఒక స్ఫూర్తివంతమైనపాటను రచించానని గుమ్మడి గోపాల కృష్ణ తెలిపాడు. 'మనుషుల్లో దేవుడు చంద్రన్న' అన్న ఈ పాటను నిర్మాత కె. ఎస్. రామారావు ఆవిష్కరించారు. మాదాపూర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంత యోధుడు, ప్రజల కోసం పనిచేసే నాయకుడు, విజయవాడ ప్రజల ఇక్కట్లను, కన్నీటి గాథలను స్వయంగా చూసి, వయసును కూడా మర్చిపోయి రాత్రి, పగలు సేవలు అందించారు. ఈ సేవలకు స్పందించిన గుమ్మడి గోపాలకృష్ణ రాసి, గానం చేసి స్వరపరిచిన ఈ పాట ఎంతో స్ఫూర్తిదాయకంగా వుంది అన్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, గుమ్మడి గోపాలకృష్ణ తయారు చేసిన ఈ పాట ఎంతో అర్థవంతంగా, సహజంగా వుంది. చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండడం అదృష్టం. ఆయన సేవలతో విజయవాడ నగరం త్వరగా తేరుకుంది అని చెప్పారు. గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడంటే నాకు ఎంతో అభిమానం, ఆయ అధికారంలోకి రావాలని ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్నో పాటలను గానం చేశాను.



ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తూ చేస్తూన్న సేవలకు అందరికీ తెలియానే ఉద్దేశంతో 'మనుషుల్లో దేవుడు' పాటను రూపొందించానని చెప్పారు.

# అందరికీ నచ్చే మూవీ 'భలే ఉన్నాడే'

యంగ్ హీరో రాజ్‌తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్ 'భలే ఉన్నాడే'. రవి కిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్‌మేకర్ మారుతి ఈ చిత్రానికి ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్‌సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్ట్రెస్ అభిరామి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. **మీ బిగినింగ్ నుంచి ఇప్పటి వరకు మీ జర్నీ గురించి చెప్పాలంటే?**

- రెండు పదాలతో చెప్పాలంటే హ్యాపీ యాక్సిడెంట్.నేను ఏదీ ఈప్లాన్ చేసిన రాలేదు. ఎలాంటి సినీ నేపథ్యం లేదు. అమ్మనాన్న బ్యాంక్ ఉద్యోగులు. మిడిల్‌క్లాస్ అమ్మాయిని టీవీలో యాంకర్‌గా చేశాను. తర్వాత పిల్మ్ ఆఫర్ వచ్చాయి. ఇదొక వండర్‌ఫుల్ జర్నీ. నచ్చిన వృత్తిలో వున్నాను. నేను చాలా లక్కీ. **భలే ఉన్నాడే మూవీలోకి ఎలా వచ్చారు?** మారుతికాల్ చేసి ఈ సినిమా, క్యారెక్టర్ గురించి చెప్పారు. డైరెక్టర్ శివసాయి, వర్ధన్‌కథ క్యారెక్టర్ చెప్పినప్పుడు నచ్చి ఇమిడియట్‌గా చేయాలని డిసైడయ్యాను. **మీ క్యారెక్టర్‌ఎలా వుండబోతోంది?** ఇందులో నా క్యారెక్టర్ పేరు గౌరీ. తను బ్యాంక్ ఎంప్లాయ్. అమ్మానాన్న బ్యాంక్ ఉద్యోగులే కావడం ఇదిపర్సన్‌గా కనెక్ట్‌అయ్యే క్యారెక్టర్. సింగిల్ మదర్, స్ట్రాంగ్ ప్రిన్సిపల్ వున్న విమెన్ క్యారెక్టర్ నాది. మదర్‌తోపాటు ఒక సిస్టర్‌లా కనిపించేలా క్యారెక్టర్‌ని తీర్చి దిద్దారు. **డైరెక్టర్ శివసాయి వర్ధన్ గురించి?** శివసాయి వర్ధన్ ఫస్ట్‌టైం డైరెక్టర్‌లా అనిపించలేదు. తనక చాలా క్లారిటీ వుంది. క్లియర్ విజన్‌తో వుంటారు. ఎంతకావాలో ఏమి కావాలో తెలుసు. **మూవీ ప్రొడ్యూస్ గురించి?** నిర్మాతలు చాలా కంఫర్డ్‌బుల్‌గా చూసుకున్నారు. వారితో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ మారుతి గ్రేట్ ప్రొడ్యూసర్, డైరెక్టర్ తనకి ఎలాంటి కథ ఎంచుకోవాలో అన్నీ తెలుసు. **యాక్టింగ్ విషయంలో రాజ్‌తరుణ్‌కి ఏమైనా సజెస్ట్ ఇచ్చారా?** రాజ్ తరుణ్ గుడ్ యాక్టర్. సజెస్ట్ ఏమీ ఇవ్వలేదే. తనది శారీ డ్రాపర్ క్యారె క్టర్. శారీని ఎలా టై చేస్తారో కొంచెం గైడ్ చేశాను.రీ ఎంట్రీలో మహరాజ, సరిపోదా శనివారం లాంటి సూపర్‌హిట్స్ చేశారు.



**'భలే ఉన్నాడే'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**

-నిజానికి నేను ఒప్పు కున్న మొదటి సినిమా ఇదే. తర్వాతే మహరాజా, సరిపోదా శనివారం వచ్చాయి. ఆ రెండు ముందుగా రిలీజ్ అయ్యాయి. నేను ఎప్పుడూ కథను చూస్తాను. భలేఉన్నాడే చేయడానికి కారణం ఇదే. కథ, క్యారెక్టర్ నచ్చితే చేస్తాను. **చెప్పవే చిరుగాలి తర్వాత తెలుగులో సినిమాలు చేయకపోవడానికి కారణం?** నేను ఆ సినిమా సమయంలో డిగ్రీ చేయడానికి యుఎస్ వెళ్లాను. ఆ సినిమా చాలా మంచి విజయం సాధించింది. నేను యూఎస్‌లోవుండడం వలన కుదరలేదు. **రీ ఎంట్రీ ఎలా జరిగింది?** పదేళ్ల క్రితం రీఎంట్రీ జరిగింది. కమల్‌హాసన్‌తో విశ్వరూపం సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్‌కి డబ్బింగ్ చెప్పడానికి యూఎస్‌నుంచి వచ్చాను అప్పటి నుంచి చాలామంది క్యారెక్టర్‌కోసం అప్రోచ్ అయ్యారు. నన్ను మాత్రం సెలక్టివ్‌గా చేస్తున్నారు. **గత రెండేళ్లలో కొత్తగా చేస్తున్న సినిమాలు?** రెండు తెలుగు కథలు విన్నాను. తర్వాత వాటి గురించి చెప్తాను. ఇంట్రస్టింగ్ రోల్స్ చేయాలని వుంది. తమిళ్‌లో లీడ్‌రోల్‌లో రెండు సినిమాలు చేస్తునాఉన్నాను. కమల్‌హాసన్, మణిరత్నం సినిమాని ఇటివలే నా పోర్షన్ పూర్తి చేశాను.

13-9Pg5.qxd:13-9Pg5.qxd 01/01/01 7:51 AM Page 1



# భారత్-చైనా సరిహద్దుల్లో దళాల ఉపసంహరణ 75 శాతం పూర్తి

## జెనీవాలో విదేశాంగమంత్రి జైశంకర్



**జెనీవా, సెప్టెంబరు 12:** భారత్‌చైనా సరిహద్దుల్లో సైనికదళాల ఉపసంహరణ కార్యక్రమం 75శాతంవరకూ పూర్తయిందని విదేశాంగమంత్రి జైశంకర్ వెల్లడించారు. స్విట్జర్లాండ్‌తో ద్వైపాక్షిక సమావేశాలకోసం జెనీవాకు వచ్చిన జైశంకర్ భద్రతా విధానాల గ్లోబల్‌సెంటర్‌లో మాట్లాడుతూ ఇరుదేశాలమధ్య దళాల ఉపసంహరణ పూర్తికావస్తోందన్నారు. అయితే భారత్‌చైనాల మధ్య సంబంధాలు గతంలో కంటే ఆల్‌టైమ్ తక్కువస్థాయిలో ఉన్నాయని, రెండుదేశాల మిలిటరీలు 2020లో లడక్‌లో ప్రతిష్ఠంభన సమయం నుంచీ కూడా రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అయితే 2021 ఫిబ్రవరినుంచి సరిహద్దుల్లో భద్రతా దళాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం అయిందని అన్నారు.

దళాల ఉపసంహరణలో ఉన్న సమస్యలు కూడా 75శాతం పరిష్కారం అయ్యాయని చైనాతో కలిసి వీటిని పరిష్కరించినట్లు జైశంకర్ చెప్పారు. అలాగే స్విట్జర్లాండ్ పర్యటనలో జైశంకర్ చైనా విదేశాంగమంత్రి వాంగ్‌యీని కూడా కలిసే అవకాశంఉంది. రెండుదేశాలమధ్య సుదీర్ఘకాలంగా ఉన్న దౌత్యపరమైన, మిలిటరీ స్థాయి సంబంధాలు చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. గాల్వాన్, హాట్‌స్ప్రింగ్స్, గోగ్రా ప్రాంతాల్లో పాక్షికంగా సైనికదళాల ఉపసంహరణ జరిగిందని అన్నారు. పాంగాంగ్ సరస్సు ఉత్తరం వైపు, దక్షిణ తీరాల్లో కూడా 2021 ఫిబ్రవరిలోనే ప్రారంభించి పూర్తిచేసినట్లు తెలిపారు. దేశ్‌పాంగ్ మైదాన ప్రాంతాలకు చైనా సైనికులు చొచ్చుకురావడంతోనే ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. భారత్‌చైనాలమధ్య వాస్తవాధీన రేఖ 3500 కిలోమీటర్ల వరకూ ఉంది. చైనా ఆక్రమిత టిబెట్ మీదుగా కూడా ఈ ఎల్‌ఎసి వెళుతుంది. లడక్‌లోని డోక్లాం ట్రైజంక్షన్‌లో ఏర్పడిన ప్రతిష్టంభన సమయంనుంచి రెండుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. రెండుదేశాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాల్లోను సమతుల్యత దెబ్బతిన్నది. వాణిజ్యపరంగా కూడా జైశంకర్ మాట్లాడుతూ చైనాతో ఆర్థిక సంబంధం సహేతుకంగా లేదని, సమతుల్యతలేదని అన్నారు. అయితే చైనాతో వాణిజ్యానికి భారత్ మరీ అంత తొందర పడటంలేదని అన్నారు. జర్మనీ పర్యటన సందర్భంగా కూడా రెండు రెఓజుల క్రితం జైశంకర్ మాట్లాడుతూ చైనాతో భారత్‌కు సన్నిహిత వాణిజ్యం ఏమిలేదని అన్నారు. లడక్‌లోప్రతిష్టంభన సమయంనుంచి కూడా భారత్ రక్షణరంగంలో చైనా పెట్టుబడులను కట్టడిచేసింది.

అన్ని మేజర్‌ప్రాజెక్టుల్లోను నిధులు నిలిపివేసింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా చైనా పెట్టుబడులకు సముఖత వ్యక్తంచేయలేదు. 2020నుంచి చైనా దేశస్తులకు వర్చువల్ వీసాలను స్తంభింపచేసింది. పెట్టుబడు లను కూడా నిశితంగా పరిశీలనచేస్తోంది. ఇపుడుచైనా సాంకేతికవేత్తలకు సంబంధించి కూడా చర్యలు చేపట్టింది.

# రాష్ట్ర ప్రజలకోసం రాజీనామాకైనా సిద్ధమే!

## ప్రజాసంక్షేమంకంటే నాకు ఏదీ ఎక్కువ కాదు: బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



విద్యార్థి నాయకులు హాజరు కాకపోవడంతో సమావేశంలో ఒంటరిగా బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా,సెప్టెంబరు 12:** బెంగాల్ రాష్ట్రప్రజల ప్రయోజనాలు,సంక్షేమం శ్రేయస్సు కోసం తానురాజీనామాకు కూడా సిద్ధమేనని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. నిరవధిక సమ్మెచేస్తున్న వైద్యుల ప్రతినిధిబృందంతో చర్చలకు వేదికను ఏర్పాటుచేసి వారిని ఆహ్వానించిన తర్వాత రెండుగంటలు గడిచినా వారు రాకపోవడంతో మమతా బెనర్జీ ఉద్వేగభరితం అయ్యారు. తాను బాధితురాలు తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుకుంటున్నానని చెపుతూ తమ ప్రభుత్వం ఎప్పుడూ కూడా చర్చలకు సిద్ధమేనని అన్నారు. వైద్యుల నిరసనల ప్రభావంప్రజలపై పడుతోందని ఇప్పటివరకూ 23 మందికిపైగా చనిపోయిన అంశాన్ని గుర్తుచేసిన మమతా ఈ నిరసనల వెనుక మాస్టర్‌మైండ్ ఎవరన్నది తనకు తెలుసునని ప్రకటించారు. సంకుచిత స్వార్థప్రయోజనాలకోసం వారు ఈ కుట్రలుచేస్తున్నారని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకంటే తనకు ముఖ్యమంత్రి కుర్చీ ముఖ్యంకాదని ప్రకటించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక సందేశాలను వ్యాప్తిచేస్తున్నారని, మా ప్రభుత్వాన్ని అవమానిస్తున్నారని, సామాన్య ప్రజలకు ఈ ఆందోళనలో రాజకీయ కోణం ఉందన్నది ఎలా తెలుస్తుందని, ఖచ్చితంగా దొడ్డిదారిన అధికారం పొందాలనుకుంటున్న వారి కుట్రలో వైద్యులు పావులుగా మారుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. ప్రజాశ్రేయస్సు కోసం తాను సిఎం కుర్చీనుంచి దిగిపోయేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. తిలోత్తమకు న్యాయం జరగాలనే కోరుతున్నానని, సామాన్య ప్రజలకు వైద్యం అందాలన్నదే తన అభిమతమని అన్నారు. రెండుగంటలపాటు చర్చలకోసం వేచి ఉన్నామని సాయంత్రం ఐదు గంటలకుప్రారంభం కావాల్సిన సమావేశానికి వారు వచ్చేందుకు తిరస్కరించారని ఆమె గుర్తుచేసారు. తెరవెనుక వ్యక్తుల మార్గదర్శకాలను పాటిస్తున్నారని, ఈ ప్రతినిధి బృందంలో ఎక్కువమంది చర్చలకు మద్దతిస్తున్నారని ఆమె అన్నారు. అయితే ముగ్గురిలో ఇద్దరికి బయటినుంచి మార్గదర్శకాలు వస్తున్నాయని, తమ వద్ద మొత్తం సమాచారం ఉందని అన్నారు. వైద్యులను చర్చలకు వెళ్లవద్దనే వారికి సూచనలు అందుతున్నాయని తనకు అంతా తెలుసునని ఆమె చెప్పారు. సమావేశంలో ఖాళీ కుర్చీలమధ్య ఆమెఒక్కరేకూర్చుని రెండు గంటల పాటు వేచిచూసిన తర్వాత ఆమె వేదిక హాలును వీడి వెళ్లారు. అనంతరం మీడియాతో మాటాడారు.

కాగా చర్చలకోసం 32 మంది వస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం 15 మంది మాత్రమే రావాలని, అలాగే సమావేశం వివరాలను లైవ్‌స్ట్రీమింగ్ అంటేప్రత్యక్షప్రసారం వీలుకాదని ప్రభుత్వం స్పష్టంచేసింది. ప్రత్యక్ష ప్రసారం కావాలని డిమాండ్‌చేస్తూ వైద్యుల ప్రతినిధిబృందం సమావేశపు హాలులోకి రాలేదు. సమావేశం హాలులో రెండుగంటలపాటు వేచిచూసినా వైద్యుల బృందం ఎంతకూ రాకపోవడంతో ఆమె నిష్క్రమించారు.



## బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతి భద్రతలు దారుణం

### మోడీపై ప్రియాంక, రాహుల్ ఆగ్రహం

**భోపాల్, సెప్టెంబరు 12:** మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీతోపాటు అధికార బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ఈ భయంకరమైన సంఘటన మొత్తం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న నేరాల పట్ల బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నదని రాహుల్‌గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. నేరస్థులు వరుస దారుణాలతో ప్రభుత్వంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఆ ఫలితమే ఈ దారుణాలు అని వ్యాఖ్యానించారు. ట్రైనీ ఆర్మీ అధికారులపై జరిగిన దారుణం నా హృదయాన్ని ద్రవించి వేస్తుంది. మహిళల భద్రత గురించి ప్రధాని మోడీ ప్రసంగాలు చేస్తారు. మహిళలు మాత్రం రక్షణ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నిరీక్షణ ఎప్పటికీ ముగుస్తుంది? అని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు. దేశంలో ప్రతిరోజు 86 మంది మహిళలపై నిత్యం ఎక్కడో చోట దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆర్మీ అధికారులపై దాడి, గర్ల్‌ఫ్రెండ్‌పై అత్యాచారం

## నిందితుల్లో ఇద్దరు అరెస్టు, మరో నలుగురికోసం వేట

**భోపాల్, సెప్టెంబరు 12:** రాష్ట్రంలోని ఇండోర్ నగరం సరిహద్దుల్లో ఇద్దరు యువ ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులపై ఆరేడుగురు సాయుధ దుండగులు దాడిచేసి వారిని దోపిడీచేసారు. ఇండోర్ జిల్లా సరిహద్దుల్లోని ఒక సుందర ప్రాంతానికి వీరంతా కలిసి వచ్చారు. వారిని దోపిడీ చేయడంతోపాటు మహిళల్లో ఒకరిపై సామూహిక అత్యాచారంచేసి సమీప అడవుల్లో వదిలివేసి వెళ్లిపోయారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఇండోర్ సరిహద్దుల్లోని జామ్‌గేట్ అనే పిక్నిక్ స్పాట్ వద్ద ఈ దుస్సంఘటన జరిగింది. బడ్‌గోండా పోలీస్ స్టేషన్‌పరిధిలోని ఎంహౌ సబ్ డివిజన్ పరిధిలోకి ఈప్రాంతం వస్తుంది. ఇండోర్ జిల్లాకేంద్రానికి 50 కిలో మీటర్ల దూరంలో ఈస్పాట్ ఉంది. ఇద్దరు ఆర్మీ యువ అధికారులు ఎంహౌ కంటోన్మెంట్ ప్రాంతంలో శిక్షణ పొందుతున్నారు. మంగళవారం రాత్రిపొద్దుపోయిన తర్వాత వారిద్దరి గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి తిరిగి వస్తున్నారు. ఈసమయంలోనే ఆరేడుగురు సాయుధ దుండగులు వారిని చుట్టుముట్టారు. ఆ ప్రాంతంలోని గిరిజన గ్రూపునకు చెందినవారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఈబృందం ఆర్మీ అధికారులు, వారి మహిళా స్నేహితులను గుర్తించి చుట్టుముట్టి వారిని తీవ్రంగా కొట్టారు. మొత్తం అందరిలో ఒక ఆర్మీ అధికారి, మహిళను ఈ దుండగులు వదిలివేసారు. భారీ సొమ్ముతో తిరిగి రావాలని లేనిపక్షంలో మరో ఇద్దరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. గంటగడిచినా వారు తిరిగి రాకపోవడంతో సాయుధులు వారి వెంట ఉన్న మహిళను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహికంగా అత్యాచారంచేసారు.

ఆర్మీ హెడ్‌క్వార్టర్లలో ఈ సమాచారం ఫిర్యాదు చేయడంతో వెంటనే స్థానిక పోలీసులను అలర్ట్ చేసారు. పోలీసుల రాకను గుర్తించిన దండగులు ఆర్మీ అధికారి ఆతనితో ఉన్న మహిళను వదిలేసి పరారయ్యారు. అయితే పోలీసులు వారిలో ఇద్దరిని అరెస్టుచేసారు. దాడి,అత్యాచారం, లైంగిక హింస, దోపిడీ వంటి నేరాలపై కేసునమోదు చేసామని, భారతీయ న్యాయసంహిత సెక్షన్ల ప్రకారం వీరిపై కేసులునమోదుచేసినట్లు తెలిపారు. అరెస్టుఅయిన ఇద్దరుకూడా తరచూ నేరాలకు పాల్పడుతున్నవారుగానే గుర్తించారు.

# రూ.2వేల కోట్ల ట్రేడింగ్ స్కాం.. నటి అరెస్టు

**గౌహతి, సెప్టెంబర్ 12:** అసోంలో కలకలం సృష్టించిన ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ స్కామ్‌లో ఒక నటిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నటి సుమిబోరా, ఆమె భర్త తార్కిక్ బోరాను అదుపులోకి తీసుకుందని పోలీసులు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కేసులో వీరిపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో తాజాగా వారి అరెస్టు చోటుచేసుకుంది. అసోం పోలీసులు ఇటీవల రూ.2 వేల కోట్ల కుంభకోణం గుట్టు రట్టు చేశారు. పెట్టుబడిని రెట్టింపు చేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట ప్రజల నుంచి మోసగాళ్లు సొమ్మును సమీకరించారు. ఈ కేసులో ఇప్పటికే విశాల్ ఫుకాన్‌ను అరెస్టు చేశారు. 60 రోజుల్లో పెట్టుబడులపై 30 శాతం రాబడి వస్తుందని విశాల్ నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి, అసోం చిత్ర పరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తుల్ని కూడబెట్టాడు. ఈ కుంభకోణంలో బోరా దంపతులతో పాటు మరికొందరిపైనా ఆరోపణలు వచ్చాయి. అతడి అరెస్టు తర్వాతే వీరిని పోలీసులు విచారణకు పిలిచారు.

అయితే వీరు హాజరు కాకపోవడంతో లుకౌట్ నోటీసులు జారీ చేసి, తాజాగా అదుపులోకి తీసుకున్నారు. సదరు నటి వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 'పరువుకు నష్టం కలిగించేలా నా కుటుంబంపై వార్తలు వస్తోన్న నేపథ్యంలో నేను పోలీసుల ముందు లొంగిపోవాలని, విచారణకు సహకరించాలని నిర్ణయించుకున్నాను. నేను ఎక్కడికి పారిపోలేదు. మీడియాలో వస్తోన్న కథనాలతో మాకు ఎదురైన వేధింపుల వల్ల మేం పబ్లిక్‌కు దూరంగా ఉన్నాం. ఆ వార్తల్లో 10 శాతం కూడా వాస్తవం లేదు' అని వెల్లడించారు. ఆమె లొంగిపోతానని చెప్పిన మరుసటి రోజే పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఇదిలా ఉంటే తొలుత మీడియా కథనాల్లో ఈ స్కామ్‌విలువ రూ.22 వేల కోట్లు అని రాగా తర్వాత ఆ మొత్తం రూ.2 వేల కోట్లుగా పేర్కొన్నాయి.

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఆమోదయోగ్యం కాదు

## దాడిలో ఐక్యరాజ్యసమితి సిబ్బంది ఆరురురు మృతి

**జెరూసలేం, సెప్టెంబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అటు గాజా ప్రజలు, ఇటు వారి సహాయార్థం సేవలందిస్తోన్న సిబ్బంది ప్రాణాల మీదకు తెస్తోంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు పాఠశాల, కొన్ని ఇళ్లపై జరిపిన వైమానిక దాడిలో 34 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆస్పత్రితెలిపింది. వారిలో తమ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి (యుఎన్) వెల్లడించింది. ఈ మేరకు యుఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'గాజాలో జరుగుతున్నది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అంతర్జాతీయ మానవతాచట్టం ఉల్లంఘనలను వెంటనేఆపాలి. యుఎన్ పాలస్తీనియన్ రిఫ్యూజీ ఏజెన్సీకి చెందిన ఆరుగురు సభ్యులు ప్రాణాలు కోల్పోయారు' అని ఆందోళన వ్యక్తం చేఉశారు. దీనిపై యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ విడిగా పోస్టు పెట్టింది. 'నుసీరత్‌లోని పలు ప్రాంతాలు, ఒక పాఠశాలపై జరిగిన వైమానిక దాడుల్లో ఆరుగురు మా సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ స్థాయిలో నష్టం జరగడం ఇదే తొలిసారి. వారంతా శరణార్థులకు సాయంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ పాఠశాలపై ఇప్పటికి ఐదుసార్లు దాడి జరిగింది. ఇక్కడ 12వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. గాజాలో ఎవరూ సురక్షితంగా లేరు. ఎవరినీ వదలిపెట్టడం లేదు. పాఠశాలలు, పౌరులకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దాడులు జరగకూడదు. పాఠశాలలు, వాటి పక్కన ఉన్న ప్రాంతాలను ఘర్షణపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని కోరుతున్నాం' అని అభ్యర్థించింది.

ఇజ్రాయెల్-హమాస్ పోరులో ఇటు గాజాలో.. ఇటు వెస్ట్‌బ్యాంకులో రక్తపాతం కొనసాగుతోంది. పాఠశాల నుంచి హమాస్ మిలిటెంట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని, అందుకే దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎస్ ప్రకటించింది. వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ కొనసాగుతోంది. ట్యూబస్ నగరంలో మిలిటెంట్లు లక్ష్యంగా నిర్వహించిన వైమానిక దాడిలో ఐదుగురిని హతమార్చినట్లు నెతన్యాహు సైన్యం తెలిపింది.

**అలాగైతే కాల్పుల విరమణకు మేం సిద్ధం : హమాస్**

కొత్త షరతులేవీ లేకుంటే యుఎస్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందం తమకు ఆమోదయోగ్యమేనని హమాస్ వెల్లడించింది. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌తాని, ఈజిప్టు ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్బాస్ కమెల్‌తో దోహాలో జరిగిన సమావేశంలో హమాసన సీనియర్ అధికారి ఖలీల్ అల్ హయ్యా పాల్గొన్నారని, షరతులు లేని సంధికి అంగీకరించాలని తెలిపింది.





# రాహుల్‌కు రాజ్యాంగంపై కనీస అవగాహన మృగ్యం

## ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌ఖడ్ మండిపాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పరోక్షంగా రాహుల్‌పై మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ఓ వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. 'రాజ్యాంగం, జాతీయ ప్రయోజనాల గురించి ఆ వ్యక్తికి కనీస ఆలోచన కూడా లేదు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి శత్రువులతో చేతులు కలపడం కన్నా జుగుప్సాకరమైన అంశం మరొకటి ఉండదు. దేశానికి వెలుపల ఉన్న ప్రతి భారతీయుడు ఒక రాయబారిగా ఉండాలి. కానీ, అతడు వ్యవహరించిన తీరు బాధాకరం. దేశ స్వాతంత్ర్యం, రక్షణ కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారు. ఎందరో మహిళలు తమ భర్త, పిల్లలను కోల్పోయారు. మన జాతీయవాదాన్ని అపహాస్యం చేయలేము. దేశానికి 5 వేల యేళ్ల నాగరికత ఉందనే విషయం ఆ వ్యక్తికి అర్థకం కావడం లేదు' అని రాహుల్‌గాంధీని ఉద్దేశిస్తూ పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

**ఇది ఆయన అజ్ఞానం..**

'మహనీయుల కృషి ఫలితంగా పవిత్రమైన రాజ్యాంగం అవతరించింది. కానీ, కొందరు మాత్రం దేశాన్ని విభజించాలనుకుంటున్నారు. ఇది వారి అజ్ఞానాన్ని తెలియజేస్తోంది' అంటూ నిప్పులు చెరిగారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ అక్కడ ఆయా సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల సహా ఇతర అంశాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అమిత్‌షా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రిజర్వేషన్లపై తాను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తామని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన జగదీప్ ధన్‌ఖడ్ కాంగ్రెస్ నేతపై ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు ప్రభుత్వం తీపి కబురు

**భువనేశ్వర్, సెప్టెంబర్ 12:** ఒడిశాలో మాజీ అగ్నివీర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రూప్ సి,డి ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. వీరిని యూనిఫామ్ సర్వీసుల్లోకి నేరుగా నియమించుకొంటామని పేర్కొంది. ఇది ప్రస్తుతం అమల్లో ఉన్న ఎక్స్ సర్వీస్‌మెన్ రిజర్వేషన్‌కు అదనంగా దీనిని అమలు చేయనున్నారు. గురువారం ముఖ్యమంత్రి మోహన్ మాఝి నేతృత్వంలో కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా ఎక్స్ అగ్నివీర్ రూల్స్ 2024కు ఆమోదం తెలిపింది. పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖ, అగ్నిమాపకదళం లేదా ఇతర శాఖల్లో వీరికి అవకాశాలు లభించనున్నాయి. నియామకాల సందర్భంగా మాజీ అగ్నివీర్‌లు ఖచ్చితంగా అర్హతలను పూర్తి చేయాల్సి ఉంటుంది. వీరికి ఫిజికల్ టెస్ట్ నుంచి మినహాయింపుతోపాటు వయస్సులో మూడేళ్ల వెసులుబాటు లభించనుంది. ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వంకూడా అగ్నివీర్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలను తీసుకొంది. వీరికి కేంద్ర పారా మిలిటరీ బలగాల్లో నియామకాలకు సంబంధించి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, బిఎస్‌ఎఫ్, ఆర్‌పిఎఫ్‌లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో 10 శాతం మాజీ అగ్నివీర్‌లకు రిజర్వ్ చేస్తున్నట్లు జులైలో ప్రకటించింది. త్రివిధ దళాల్లో అగ్నిపథ్ పథకాన్ని జూన్ 2022న కేంద్రం ప్రవేశపెట్టింది.

17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువత మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రంపేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకొన్న అగ్నివీర్‌లకు పింఛను సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 ఏళ్ల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రిజర్వేషన్లు ప్రకటించడం మొదలుపెట్టాయి.

# మద్యంపాలసీ కేసులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** మద్యం విధానానికి సంబంధించిన సిబిఐకేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఇప్పటికీ ఊరట లభించలేదు. ఈ కేసులో ఆయన దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పురిజర్వుచేసింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై తీర్పును వెలువరించనున్నది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో తేదీని కూడా ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేరువేరు పిటిషన్లు దాఖలు చేసారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. కేజ్రీవాల్‌తరపున అభిషేక్ మనుసింఘ్వి వాదిస్తూ సిబిఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. మద్యం విధానంపై కేసు నమోదుచేసిన తర్వాత రెండేళ్లవరకూ సిఎంను అరెస్టుచేయలేదని, ఎప్పుడైతే ఇడి కేసులో బెయిల్ వచ్చిందో వెంటనే సిబిఐ ఇన్స్యూరెన్స్ అరెస్టుకు పాల్పడిందని, అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదని కోర్టుకు వివరించారు. మరోవైపు కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సిబిఐ వ్యతిరేకించింది. ఈకేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకువెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వుచేసింది. ఇక మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21నఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో ఇప్పటికే మధ్యంతర బెయిల్ మంజూరయింది. అయితే సిబిఐకేసులోనూ కేజ్రీవాల్ అరెస్టు అయ్యారు. గతజూన్ 27 నుంచి సిబిఐ జ్యుడిషియల్ కస్టడీలో తీహార్‌జైలులోనే ఉన్నారు.

# నమాజ్ వేళల్లో హిందూ ప్రార్థనలు ఆపేయాలి

## బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం కొత్త ఆదేశాలు



**ఢాకా, సెప్టెంబరు 12:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం హిందూ మతస్తులను దుర్గాపూజ వేడుకల్లో పెద్దఎత్తున గీతాలాపనలు, మైకులు పెట్టవద్దని ఆదేశాలు జారీచేసింది. నమాజ్, అజన్ సమయాల్లో హిందూమత ప్రార్థనలను పెద్దశబ్దంతో కొనసాగించవద్దంటూ యూనస్ తాత్కాలికప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ ఎండి జహంగీర్ ఆలమ్ చౌదరి మాట్లాడుతూ పూజా కమిటీలకు ఇప్పటికే ఆదేశాలిచ్చామని, వారి ఆవరణల్లో ఉన్న సౌండ్ వ్యవస్థలను నిలిపివేయాలని కోరామని, అజన్; నమాజ్ సమయాల్లో ఈ ప్రార్థనలు, భక్తిగీతాలాపనలు వద్దని చెప్పామన్నారు. శాంతిభద్రతలను కట్టుదిట్టంగా కొనసాగిస్తామని, ఢాకా సచివాలయం వద్ద దుర్గాపూజకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొత్తం 32,666 పూజామండపాలను బంగ్లాదేశ్ మొత్తంగా ఈ ఏడాది ఏర్పాటు చేసారని, గత ఏడాది 33,431 ఏర్పాటయితే ఈ ఏడాది మరింతగాపెరిగాయన్నారు. మైనార్టీ హిందూ మత స్తులపై బంగ్లాలో దాడులు పెరుగు తున్న తరుణంలోప్రభుత్వ ఆదేశాలు ఇపుడు మరింత హింసకు ఆజ్యం పోసేవిగా మారాయి. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ఆవామీలీగ్ పార్టీ ప్రభుత్వం పతనం అయిన తర్వాత హసీనా రాజీనామా అనంతరం మైనార్టీ హిందువులపై దాడులు విపరీతంగాపెరిగాయి. ఇటీవలే షాపోరన్ ప్రాంతంలో హిందూ ప్రార్థనా మందిరం పైనా దాడులు చేసారు. అయితే హిందూ మతస్తుల పైనా, హిందూ మందిరాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మాదేనని ఇందుకు సంబంధించి కఠిన మార్గదర్శకాలుకూడా జారీచేసినట్లు చెప్పారు.

పూజా మండపాలకు నిరంతర బందోబస్తును కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు తావులేకుండా దుర్గా పూజలను నిరాఘాటంగా చేసుకునేవీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

13-9Pg6exHMNWJQE.qxd:13-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:59 AM Page 1





పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈఓ పెద్దిరాజు, కాణిపాకం ఆలయ ఈఓ గురుప్రసాద్ తదితరులు

# గణపయ్యకు 'శ్రీశైలం' మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ డి.పెద్దిరాజు, ఆలయ అధికారులు, అర్చకులు గురువారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్,అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అధజకారులకు స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ పెద్దిరాజు, ఆలయ అధికారులు, సిబ్బందిని కాణిపాకం దేవస్థానం తరపున సత్కరించగా,

శ్రీశైలం దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఈఓ గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు మల్లిఖార్జున,కోదండపాణి, శ్రీధర్‌బాబు, రంగస్వామి, సిబ్బందిని సత్కరించారు.

ఈకార్యక్రమంలో కాణిపాకం, శ్రీశైలం దేవస్థానం ఏఈఓలు మోహన్,హరిదాసు అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# ఆదిమూలం కేసులో వీడనున్న ట్విస్ట్ !

## బాధితురాలి స్కానింగ్, రక్తనమూనాల పరీక్షలే కీలకం!

**తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఆ ప్రాంతానికి చెందిన ఓ టిడిపి మహిళ నేత చేసిన ఆరోపణలకు ఎట్టకేలకు ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆమె తిరుపతి ఈస్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనపై లైంగిక వేధింపులు, బలవంతపు అత్యాచారం చేశాడని ఆరోపణలపై ఫిర్యాదు చేసిన తరువాత ఐదురోజుల తరువాత పోలీసుల ఒత్తిడితో ఆలస్యంగా ఆమె తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో చేరారు. బుధవారం మధ్యాహ్నం ఆస్పత్రిలో అడ్మిట్‌అయిన ఆమెకు అక్కడ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథిరెడ్డితో బాటు ఆరు విభాగాలకు చెందిన ఆరుగురు వైద్యులు పోలీసుల ఆధ్వర్యంలో ఆమెకు పరీక్షలు చేశారు. గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ పరీక్షలు నిర్వహించారు. స్కానింగ్‌తో బాటు రక్తనమూనాలు, విడిఆర్ఎల్ , గోళ్ళు, వెంట్రుకల నమూనాల శాంపిల్స్ తీసుకున్నారు. ఈ వైద్యపరీక్షల ఫలితాలు నమూనాలను ఫోరెన్సిల్ ల్యాబ్‌కు పంపినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఎమ్మెల్యేపై ఆమె చేసిన ఆరోపణలు నిజమో కాదో తేలాలంటే ఈ వైద్యపరీక్షల ఫలితాలు ఇప్పుడు కీలకంగా మారాయి. ఆమె ఫిర్యాదు చేసిన రోజునుండి ఇప్పటివరకు ఐదురోజులుగా వైద్యపరీక్షలకు రాకపోవడం, పోలీసుల బలవంతంతో రెండుసార్లు నిరాకరించడం, బాధితురాలు మూడవసారి గురువారం పరీక్షలకు హాజరైంది. ఇప్పుడు బాధితురాలి వైద్యఫలితాలకు అంత ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్రంలో ఎమ్మెల్యే ఆదిమూలం రాసలీలల వ్యవహారంలో ఇప్పటికే టిడిపి అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసిన విషయం విదితమే. తాజాగా గురువారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఆదిమూలంపై టిడిపి పార్టీకి చెందిన కొందరు నేతలే పనిగట్టుకుని ఆధిపత్యపోరుతో అనవసరంగా హనీట్రాఫ్ చేసి ఇరికించారనే ఆరోపణలు లేకపోలేదు. మరీ ఈ వైద్యపరీక్షల ఫలితాలు వస్తే ఏం తేలనుందనేది మాత్రం పెద్ద ట్విస్ట్‌నెలకొంది. కాగా వైద్యపరీక్షలు అనంతరం వైద్యులు ఆమెను డిశ్చార్జిచేశారు.

# బిగ్‌బాస్ షోపై ముగిసిన వాదనలు, తీర్పు రిజర్వు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** బిగ్‌బాస్ రియాల్టి షోపై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ రియాల్టీ షోలో అశ్లీలత, అసభ్యతను నిలువరించాలని దానిపై పరిమితులు విధించి రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటలలోపు మాత్రమే ప్రసారం చేయలాంటూ తెలుగు యువశక్తి అద్యక్షుడు ,నిర్మాత, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. పిటిషనర్ తరపున న్యాయవాది గుండాల శివప్రసాద్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పాల్గొన్న వారు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారు. షోను నిర్వహిస్తున్న సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటి వరకు వకాలత్ దాఖలు చేయలేదు అని తెలిపారు. హైదరాబాద్‌లో నాగార్జునకు చెందిన భవనాన్ని ఇటీవల హైడ్రా కూల్చేసిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. అశ్లీలత గురించి వివరించే క్రమంలో న్యాయవాది వినియోగించిన పదప్రయోగంపై ధర్మాసనం స్పందిస్తూ విచారణ ప్రత్యక్ష ప్రసారం అవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది.

హైడ్రా కూల్చివేతకు ప్రస్తుత కేసుకు ఏమి సంబంధం అని ప్రశ్నించింది.

స్టార్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ నిబంధనలు మేరకే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# ఎర్రమట్టి దిబ్బలపై విచారణకు స్పందించిన ప్రభుత్వం

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి :**విశాఖ ఎర్రమట్టి దిబ్బలను ఆనుకుని ఉన్న నేరెళ్ళ వలస గ్రామం లోని బీమునిపట్నం మ్యుచరువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి ఇచ్చిన భూములను రద్దు చేయాలంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఇచ్చిన పిటీషన్‌పై ఎపి ప్రభుత్వం స్పందించింది. భీమిలీ మండలంలో ఉన్న ఎర్రమట్టి దిబ్బలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. సర్వే నెంబరు 118/5ఎలో 250 ఎకరాలకు పైగా భూములను ఈ హౌసింగ్ సొసైటీకి కేటాయించారు. ఇవన్నీ ఎర్రమట్టి దిబ్బల ప్రాంతం లోనే ఉన్నాయని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రభుత్వానికి ఆధారలతో ఫిర్యాదు చేశారు. వారసత్వ సంపదగా ఎర్రమట్టి దిబ్బల పరిరక్షణ చేయాలని మూర్తి యాదవ్ కోరారు.

దీనిపై జిల్లా కలెక్టర్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

# 277 ప్రభుత్వ పాఠశాలల్లో బిఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ స్థాపన

**విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాత'వార్త' :** 277 ప్రభుత్వ పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌ను బిఐఎస్ స్థాపించారు. విద్యార్థులకు అందించే 52లెసన్ ప్లాన్‌ల ద్వారా నాణ్యత, ప్రమాణాల పై శాస్త్రీయ జ్ఞానం, అవగాహన ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బిఐఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఆఫైర్స్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు వెల్లడించారు. సంస్థ విజయవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సెప్టెంబర్ 12న తిరుపతి, చిత్తూరు జిల్లాల బిఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్‌లను కలిగివున్న పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు బిఐఎస్ ఈ శిక్షణ నిర్వహించింది. ఈ సందర్భంగా బిఐఎస్ సైంటిస్ట్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బిఐఎస్ అభివృద్ధి చేసిన ఈ కార్యక్రమంవల్ల విద్యార్థులకు తెలిసిన సైన్స్ కాన్సెప్ట్‌ల పరిజ్ఞానం ద్వారా వారు రోజువారీ జీవితంలో ఉపయోగించే వివిధ ఉత్పత్తుల భారతీయ ప్రమాణాలను




బోధించేలా ఉపాధ్యాయులకు శిక్షణనందించామన్నారు. తిరుపతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్ నెహ్రూ కోలా, తిరుపతి జిల్లా డివై ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె బాలాజీ, బిఐఎస్ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీమలో మొదలైన రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ

## - ఎన్నికల కోఆర్డినేటర్‌ల నియామకం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖలో రానున్న కార్మిక సంఘాల గుర్తింపుకై రహస్య బ్యాలెట్ ఎన్నికలు- 3-2024 ఎన్నికలను పురస్కరించుకొని రాయల సీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఎన్నికల నిర్వహణకై ప్రత్యేక సెల్‌ను, ప్రత్యేక కంట్రోల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల ఇన్‌చార్జ్ అధికారిగా జెఎస్ చౌహాన్‌ను నియమించగ, కో-ఆర్డినేటర్లుగా రంజిత్ కుమార్, జగదీష్ కుమార్‌లను నియమించారు. డివిజనల్ ప్రధాన కేంద్రంలోని వివిధ కార్యాలయాలతో పాటు డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్లలో 42 మంది సిబ్బంది ఎన్నికల ప్రత్యేక సెల్‌లో విధులను నిర్వర్తిస్తారని, ఎన్నికల నిర్వ హణకై 150 బ్యాలెట్ బాక్సులు అవసరమౌ తాయని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.

# కన్నతండ్రినే హతమార్చిన కసాయి

**సైదాపురం,(నెల్లూరు) సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న తండ్రినే ఓ కొడుకు అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. రాపూరు సీఐ విజయకృష్ణ వివరాల మేరకు మండల పరిధిలో మొలకలపూండ్ల గ్రామం అరుంధతీయవాడకు చెందిన పాలేపు వెంకటేశ్వర్లు(55)ను అతని కుమారుడు అయిన శివాజి అలియాస్ శివ అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో తన తండ్రి అయిన వెంకటేశ్వర్లు నిద్రపోతుండగా బండరాయితీతో తలమీద విచక్షణ రహితంగా హతమార్చాడని సమాచారం తెలిసిందని తెలిపారు. దీంతో మృతుని తమ్ముడు అయిన శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడైన శివని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ విజయకృష్ణ తెలిపారు. ఆయన వెంట ఎస్సై ఎన్.క్రాంతికుమార్, కానిస్టేబుళ్లు రమణ తదితరులు ఉన్నారు.

# అనధికారిక హోర్డింగులు, బ్యానర్లు తొలగించాల్సిందే - హైకోర్టు

**విజయవాడ సెప్టెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అనధికారికంగా ఏర్పాటుచేసిన హోర్డింగులు ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు, కటౌట్లను తొలగించాల్సిన బాధ్యత అధికారులదేనని హైకోర్టు తేల్చిచెప్పింది. నగరాలు, పట్టణాలు ఉన్నది హోర్డింగుల ఏర్పాటుకు కాదని వ్యాఖ్యానించింది. కరెంటు స్తంభాలకూ ఫ్లెక్సీలను వేలాడదీసి రాకపోకలకు అసౌకర్యం కల్పిస్తున్నారని తెలిపింది. వీటి విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో హోర్డింగులు బ్యానర్ల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్ని అనుమతులిచ్చారు. చట్టవిరుద్ధంగా ఏర్పాటుచేసిన వాటిలో ఎన్ని తొలగించారు,ఏర్పాటు చేసినవారిపై ఏం చర్యలు తీసుకున్నారో వివరణ కోరతామంది. ఈ వ్యాజ్యంలో అమికస్ క్యూరీగా న్యాయవాది వివేక్ చంద్రశేఖర్‌ను నియమించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధార్మసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయంపై డాక్టర్ ఎ.ఈశ్వర్‌రెడ్డి 2018 లో దాఖలు చేసిన పిల్‌పై విచారణ జరిపింది.

# వరద బాధితులకు విరాళాలు

## వరద బాధితుల సహాయార్ధం సిఎం చంద్రబాబుకు విరాళం అందించిన నందమూరి బాలకృష్ణ



వరద బాధితుల సహాయం కోసం విరాళాన్ని సిఎం చంద్రబాబుకు అందిస్తున్న నందమూరి బాలకృష్ణ, హీరోచైతన్య జొన్నలగడ్డ, హీరో విశ్వక్సేన

**విజయవాడ, సెప్టెంబరు12, ప్రభాతవార్త ప్రతినిధి:**వరద బాధితుల సహాయం కోసం రూ.50లక్షల విరాళం అందించిన హిందుపురం శాసనసభ్యుడు,హీరో నందమూరి బాలకృష్ణ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి అందించారు.గురువారం మధ్యాహ్నం తరువాత ఆయన సీఎం చంద్రబాబును సచివాలయంలో కలుసుకుని రూ.50లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు.వరద బాధితులకు వితరణను చూపిన బాలకృష్ణను సీఎం చంద్రబాబు అభినందించారు.బాలకృష్ణతో పాటు వర్ధమాన కథానాయకుడు చైతన్య జొన్నలగడ్డ( డీజే టిల్లు) రూ.జ15 లక్షల విరాళాన్ని చంద్రబాబుకు చెక్‌రూపంలో అందించారు.మరో హీరో విష్వక్సేన రూ.అయిదు లక్షల విరాళాన్ని చంద్రబాబుకు చెక్కు రూపంలో అందజేసారు.రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధి నారాయణరెడ్డి రూ.అయిదు కోట్లు, పత్తికొండ ఎంఎల్‌ఏ కెఈ శ్యాంబాబు రూ.2.30కోట్లు టీడీపీ నియోజకవర్గ కార్యకర్తల భాగస్వామ్యంతో విరాళం చంద్రబాబుకు అందజేసారు.ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ నుంచి పెండ్యాల అచ్చుత రామయ్య రూ.రెండు కోట్లు,విక్రం నారాయణరావు రూ.రెండు కోట్లు, వసుధా ఫార్మా నుంచి ఎం,వెంకట్రామరాజు, ఎంఆర్ గ్రూప్ మహేశ్వరరెడ్డి రూ.1కోటి వైవి రామారావు(క్రెడాయ్ ఏపీ) రూ.50లక్షలు,వెంకట్ అక్కినేని రూ.50లక్షలు,శివశక్తి అగ్రోటెక్ చైర్మన్,వినుకొండ ఎంఎల్ఏ జీవీ ఆంజనేయులు రూ.50లక్షలు విరాళంగా సీఎం చంద్రబాబుకు అందించారు.

# జలదిగ్బంధంలో లక్ష్మీతోక లంక

## - మర పడవలపై రాకపోకలు సాగిస్తున్న గ్రామస్తులు - సహాయక చర్యల్లో అధికారులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గోదావరి నది ఈ ఏడాది మూడోసారి ఉధృతంగా ప్రవహిస్తూ లంక గ్రామాల ప్రజలను బెంబేలెత్తిస్తుంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద బుధవారం సాయంత్రం వరకు నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి ప్రవహించింది. 15.30 అడుగులకు చేరిన నీటిమట్టం గురువారం ఉదయం నుంచి క్రమేపి తగ్గుతుంది.అయితే రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల్లో వరద కష్టాలు కొనసాగుతున్నాయి. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని రావులపాలెం మండలం ఊబలంక శివారు ప్రాంతమైన తోకలంకకు వెళ్లే మార్గం నీట మునగడంతో గత రెండు రోజులుగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అధికారులు ఈ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించేందుకు నాలుగు మర పడవలు ఏర్పాటు చేశారు. ఈ లంక గ్రామంలో సుమారు వంద కుటుంబాల ప్రజలు జీవిస్తుండగా వీరంతా ఆలమూరు మండలం మూలస్థానం వైపు రాకపోకలు సాగిస్తుంటారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరడంతో ఈ మార్గం నీట మునిగి ఈ ప్రాంత వాసులకు వరద



కష్టాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఉద్యాన పంటలు, కూరగాయల తోటలు నీట మునిగి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో రావులపాలెం ఎంపీడో సాయిబాబు, ఈఓపీఆర్డీ గంగుల కృష్ణ, గ్రామ కార్యదర్శి బూసి వరప్రసాద్‌తో పాటు పోలీసు సిబ్బంది తోకలంకను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ముందు జాగ్రత్తగా గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. మూలస్థానం, ఊబలంక గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని వరద మరింత పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప పడవ ప్రయాణం చేయవద్దని సూచించారు. తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి పడవ ప్రయాణం చేయాలని సూచించారు.

# ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ

## - ఇండియా-సి జట్టు భారీ స్కోరు 3755 - అర్ధ సెంచరీలతో రాణించిన సామ్స్ ములానీ, తనుష్

**అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా-బి టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-సి జట్టు క్రీడాకారుడు ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కాడు. దీని ఫలితంగా ఇండియా-సి జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మరో మ్యాచ్‌లో ఇండియా-ఏ,డి జట్లు పోటీ పడ్డాయి. ఇండియి-ఏ జట్టులో సామ్స్ ములానీ, తనుష్‌లు అర్ధసెంచరీలు సాధించగా ఏ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. గురువారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ మ్యాచ్ ఇండియా-ఏ,డి మధ్య ఇండియా బి,సి జట్ల మధ్య నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్ మొదలయ్యాయి. ఇషాన్ కిషన్ మెరుపులు ఇండియా-సి 375/5 : టాస్ గెలిచి ఇండియా బి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇండియా బీ తో జరిగిని మ్యాచ్‌లో మెరిశాడు. రెండో డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ 126 బంతుల్లో 14 ఫోర్లు,3 సిక్సర్లతో 111 సెంచరీతో అదరగొట్టాడు. ఇతనికి తోడుగా బాబా ఇంద్రజిత్ 136 బంతుల్లో 9 బౌండరీలతో 78 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ 46, సాయిసుదర్శన్ 43, రజట్ పటిదార్ 40 పరుగులు చేశారు. ఆటముగిసే సమయానికి ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 375 పరుగులు చేసింది. ఇండియా బి జట్టు బౌలర్లలో ముకేష్‌కుమార్ 3, నవదీప్ శైనీ,రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.




# వ్యర్థాలను సత్వరమే తీసివేయాలి మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

## ఆకస్మిక తనిఖీలను నిర్వహించిన వైనం



**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 12,ప్రభాత వార్త** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, వ్యర్థాలను త్వరితగతిన తీసి వేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. గురువారం ఆయన విస్తృతంగా తన సెక్రటరీలతో పాటు బైకుపై ప్రయాణించి, పారిశుధ్య నిర్వహణపై ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన వరద ప్రభావిత ప్రాంతాలైన గుణదల,సింగ్‌నగర్, శాంతినగర్, సన్‌రైజ్ కాలని, పాత రాజరాజేశ్వరీపేట,కొత్త రాజరాజేశ్వరీపేట ,పైపుల రోడ్,ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్, రామవరప్పాడు,కండ్రిక,వాంబే కాలని, ఉడాకాలనీలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా పారిశుధ్య కార్మికులు, వ్యర్థాలను సరిగా తీస్తున్నారా లేదా,వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతోంది లాంటి విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇతర పురపాలక సంస్థల నుండి వచ్చిన పారిశుధ్య కార్మికులతో మాట్లాడి,వాళ్ళకు విజయవాడ నగరపాలక సంస్థలో కల్పిస్తున్న వసతులు,భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయని,సమయానికి అందుతున్నాయా లేదా అన్న వాటి గురించి కనుక్కున్నారు. ఈ పర్యటనలో కండ్రికలో ప్రజలు నీటి సరఫరాపై తమ సమస్యను కమీషనర్‌కు తెలుపగా వెంటనే తగు చర్యలు తీసుకొని వాళ్ళకి నీటి సరఫరా చేయాలన్నారు.

## జోగి రాజీవ్ బెయిల్ రద్దు చేయాలని హైకోర్టులో ఎసిబి పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి :** అగ్రిగోల్డ్ భూముల కేసులో మాజీ మంత్రి వైకాపా నేత జోగి రమేష్ కుమారుడు రాజీవ్ బెయిల్‌ను రద్దు చేయాలని ఏసీబి అధికారులు హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేశారు. ఈ మేరకు ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయస్థానం మరో వారం రోజులకు వాయిదా వేసింది.

# ఏలేరు వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## - నీట మునిగిన పంటకు ఎకరాకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలి : ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గ్రండేపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి పెదాపురం మండలం పెదాపురం కాండ్రకోట మధ్య పంట పొలాలను పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా షర్మిళారెడ్డి మాట్లాడారు. ఏలేరు వరద బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. తక్షణమే నీట మునిగిన పంట భూములన్నింటికీ ఎకరాకు రూ.30వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. వరద ప్రభావానికి నీట మునిగిన కాలనీల్లో కార్యక్రమాలు



ముమ్మరంగా చేపట్టాలన్నారు. భూపాలపట్నం గ్రామంలో గల్ల ంతైన వ్యక్తి కుటుంబానికి 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి సంబంధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే 1000 కోట్ల రూపాయలతో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి, ఎపిసిసి ఉపాధ్యక్షులు మట్టా శివ ప్రసాద్, జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు మరోతి శివ గణేష్, తుమ్మల దొరబాబు, నీరుకొండ సత్యనారాయణ, మాదేపల్లి సత్యానందరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు, అనే బాబు, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, జగ్గంపేట బ్లాక్ అధ్యక్షులు చంద్రమౌళి , చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల నిత్యవసర సరుకుల పంపిణీ

**అమరావతి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ చైర్మన్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బాబా అతా నిజాంబాబా తన గురుదేవులు అలుపెరుగని అన్నదాత హజరత్ బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి దివ్య ఆశీస్సులతో విజయవాడ, జక్కంపూడి కాలనీ ప్రాంతాల్లో వరద బాధితులకు గత వారం రోజులు పైగా అనేక నిత్యవసర వస్తువులు ఇంకా ఇతర సామాగ్రి అందిస్తూ బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా వారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మానవసేవే మాధవసేవ జయతే అన్న సూక్తిని ఈ తుఫాన్ వరద బాధితుల పట్ల నిజాంబాబా తన ఔదార్యాన్ని చూపుతూ సేవలందించడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని వీరు గత వారం





రోజులుగా బాధితులకు చేస్తున్న సేవలు సేవ తత్పరతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సల్మాన్ తదితరులు మంచినీరు పాలపాకెట్లు నిత్యవసరాల సరుకులను కూరగాయలు బాధితులందరికి అందేటట్లు తన వంతు కృషి బాధితులకు ఊరట కల్పిస్తుందని ఎస్ఎం ఫైజాన్ తెలిపారు.

## నియోజకవర్గంలోని బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**నందిగామ సెప్టెంబరు 12 (ప్రభాతవార్త):** నందిగామ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ బిజెపి సభ్యత ఇంచార్జి పోరుగండి నరసింహారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని పోరుగండి నరసింహారావు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ఈ నెల 4 వ తేదీ నుండి బిజెపి నియోజకవర్గాల వారీగా



మండలాల పలు గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం ప్రగతి పథంలో నడవాలంటే రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమం, ప్రజల పక్షపు చేర్పటం బిజెపి పార్టీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర ప్రగతికి బిజెపి కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు కూడా బిజెపి సభ్యత నమోదుకు 8800002024 ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ చేసి మద్దతు తెలపాలని పోరుగండతి నరసింహారావు కోరారు. నందిగామ నియోజకవర్గంలో బిజెపి సభ్యత పదివేలు దాటిందని ఈ సందర్భంగా నరసింహారావు తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, బిజెపి కిసాన్ కిసాన్మోర్చా ప్రధాన కార్యదర్శి రావూరి రమేష్, బిజెపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు పాటిబండ్ల జైపాల్, బిజెపి అధికారి ప్రతినిధి బండార్ కేదార్నాథ్ శర్మ పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని ఉత్సవాలు

**నందిగామ సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని పల గ్రామాలలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉత్సవాల్లో భాగంగా నందిగామ ముక్కోటి మహా మండపంలో 22వ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ వేద పండితులు దివి ధన్వంతరి ఆచార్యుల పర్యవేక్షణలో మహా గణాధిపతికి విశేష అర్చనలు, దేశ శ్రేయస్సును కాంక్షిస్తూ లక్ష్మీ గణపతి నవగ్రహ మహాలక్ష్మి సుదర్శన ధన్వంతరి హోమాధికృతులు వైఖానస సాంప్రదాయ పద్ధతులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ముక్కోటి మహా మండపంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తులకు



తిరువంజనం అనంతరం శాంతి కళ్యాణం కనుల పండుగ జరిగింది. నందిగామ వాసవి మార్కెట్‌లో 42వ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు, లక్ష్మీ గణపతి నవగ్రహ మహా సరస్వతీ మహాలక్ష్మి దుర్గ దక్షిణామూర్తి హోమాధికతవులు నిర్వహించారు, రైతు పేట నెహ్రూ నగర్ పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్, గాంధీ సెంటర్ మెయిన్ బజార్‌లో ఏర్పాటుచేసిన పందిళ్ళలో మహాగణాధిపతికి విశేష అర్చనలు పూజలు నిర్వహించారు.

## వరద ముంపు పాఠశాలలకు రూ1.2లక్షలు
## జిల్లా హెచ్‌ఎంల సంఘం విరాళం అందజేత

**ఎ కొండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం పిలుపు మేరకు జిల్లాలోని 85 మంది ప్రధానోపాధ్యాయులు విజయవాడ పరిసర ప్రాంత తుఫాన్ వరద ముంపు బుడమేరు వరద ముంపు వల్ల తీవ్రంగా నష్టపోయిన పాఠశాలల్లో పారిశుద్ధ్యం పరికరాల పునరుద్ధరణతో పాటు పాఠశాలలను తిరిగి నిర్వాహణ యోగ్యం చేయడంతో హెచ్‌ఎంలు ఆర్థికంగా అండగా నిలిచే సంకల్పంతో స్పందించి రూ.1.2 లక్షలు విరాళంగా ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యువి



సుబ్బారావుకు అందచేశారు. ఈ డిఈవో సుబ్బారావు దెబ్బతిన్న 10 పాఠశాలల హెచ్‌ఎంలకు ఒకో పాఠశాలకు రూ.10వేలు చొప్పున అందచేశారు. కేర్ అండ్ షేర్ మున్సిపల్ స్కూల్, బివి సుబ్బారెడ్డి మున్సిపల్ స్కూల్ (కండ్రిక) ఆర్‌జిఎంస్ హైస్కూల్, డా॥జె.డి.ఎంపి హైస్కూల్ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ జిఎన్‌ఆర్ఎంపి హైస్కూల్ విద్యాధరపురం ఎంకె బేగ్ మున్సిపల్ స్కూల్ జడ్పీ హైస్కూల్ (జక్కంపూడి) జడ్పీ హైస్కూల్ జి.కొండూరులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు ఆర్ రాంబాబు నాయక్, ప్రధాన కార్యదర్శి, ఎ కొండూరు ఎంఈవో-2, ఈఎల్‌సి కేశవరావు, కోశాధికారి సిహెచ్ వెంకట నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఇ.సుధాకర్ తదితరులు పాల్గొన్నట్లు ఎంఈవో-2 కేశవరావు తెలిపారు.

## పారాలింపిక్స్‌లో భారత బృందం కొత్త చరిత్ర సృష్టించడం చిరస్మరణీయం

**గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** పారాలింపిక్స్‌లో కనీవినీ ఎరుగని రీతిలో 29 పతకాలుసాధించి భారత బృందం కొత్త చరిత్ర సృష్టించిందని మన బృందం పతకాల పట్టికలో టాప్-20లో నిలవడం చిరస్మరణీయమని అవగాహన సంస్థ హర్షం వెలిబుచ్చుతుంది. శారీరక,సామాజిక అవరోధాలన్నింటిని అధిగమిస్తూ అంచనాల ఒత్తిడిని తట్టుకొని ఈ ఘనత సాధించిన దివ్యాంగులను దేశప్రజలందరూ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. కేంద్రం,కార్పొరేట్ సంస్థలు అందించిన తోడ్పాటు ఈసారి దివ్యాంగ క్రీడాకారులకు ఉతమైందని మనదేశం నుండి ఎన్నడూ లేనంతగా 84మంది పారాలింపిక్స్‌లో పాల్గొన్నారని సరైన ప్రోత్సాహం ఉంటే దివ్యాంగులు మరింత పురోగమించగలరని ఈ ఫలితాలు నిరూపించాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## దోనేపూడి అంగన్‌వాడీలో పౌష్టికాహార మహోత్సవాలు

**కొల్లూరు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) :** కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి అంగన్‌వాడీ సెంటర్లో గురువారం పౌష్టికాహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార ర్యాలీ



నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు తక్కువ ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తగు సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఏసిడిపిఓ విజయరాణి, సూపర్‌వైజర్ నాగరాజకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్కిందపాలెంలో దుస్తుల పంపిణీ

**కొల్లూరు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) :** బాపట్ల నివాసి ఎన్నారై (అమెరికా)మయూరివల్లి సహాయ సహకారంతో గురువారం కొల్లూరు మండల పరిధిలోని వరద ముంపు గ్రామాలైన కిష్కిందపాలెం



గ్రామంలో రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ ఏజీఎం వీరనారాయణ రిటైర్డ్ ఆర్డీవో షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఒక చీర, దుప్పటి, లుంగీ, టవలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌కే ప్రసాద్ సుంకర శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ఎన్‌ఆర్‌టి బ్రాంచ్ యుసిమస్ విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో నిర్వహించిన విజువల్ పోటీలలో నరసరావుపేట బ్రాంచ్‌కి చెందిన యుసిమస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపారు. బ్రాంచ్ డైరెక్టర్ జి.బ్లెస్సీనా, జి.కిరణ్ లు వివరాలను గురువారం తెలియజేశారు. గుంటూరులో నిర్వహించిన లిజనింగ్ పోటీలలో తమ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఆరోన్ కారుణ్య, జతీన్‌చంద్ర, ఓంవిహాన్ ప్రతిభ చూపిన వారిలో ఉన్నారని తెలిపారు. వారికి జ్ఞాపికలను అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా అనుప్రియ, ఆలీషా మెరిట్ అవార్డులను గెలుచుకోవడం జరిగిందన్నారు. సరయు, తేజ మెడల్స్‌ను అందుకున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను పెంపొందించేందుకు అనేక పద్ధతుల ద్వారా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ ఇస్తున్నామన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీలకు నరసరావుపేట నుండి తమ విద్యార్థులు పాల్గొంటారని బ్రాంచ్ డైరెక్టర్ బ్లెస్సీనా తెలియజేశారు.

## న్యూస్ లెటర్ చీఫ్ ఎడిటర్ గా ప్రొఫెసర్ అశోక్‌కుమార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** వర్సిటీలోని న్యూస్ లెటర్ చీఫ్ ఎడిటర్‌గా ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్ (డాక్టర్ అంబేద్కర్ చైర్) నియమితులయ్యారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వర్సిటీ ప్రచురించే హ్యూమానిటిస్,సోషల్ సైన్స్ పబ్లికేషన్ కోఆర్డినేటర్‌గా కూడా నియమితుల య్యారు. గురువారం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం నుంచి నియామక ఉత్తర్వులు



అందుకున్నారు. అశోక్‌కుమార్ ప్రస్తుతం యూజిసి ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా విశ్వవిద్యాలయం వార్షిక నివేదిక కోఆర్డినేటర్‌గా డాక్టర్ ఎ.కృష్ణ సత్య (బయో టెక్నాలజీ) నియమితులయ్యారు. వీరు రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

## సీతారామ్ ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 : వామపక్ష యోధుడు సీతారామ్ ఏచూరి ఇకలేరు అన్న వార్త వామపక్ష ఉద్యమ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయనకు ఆరోగ్యం కుదుటపడుతుంది,తిరిగి క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటూ ఉద్యమకారులను ప్రోత్సహిస్తారని ఆశించారని అయితే అది నెరవేర లేదని ఆయన మరణించారన్న వార్త అందరిలో విషాదం నింపిందని అవగాహన సంస్థ సంతాపం తెలియజేస్తుంది. దేశంలోని అభ్యుదయ వాదులకు,ప్రజాతంత్ర వాదులకు తీరని లోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తూ సంతాపం తెలియజేస్తుంది.

## మణిపూర్ సంక్షోభం అంతర్యుద్ధ స్థాయికి చేరటం ఆందోళన కరం

**గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** భౌగోళికంగా అత్యంత సున్నితమైన ఈశాన్య రాష్ట్రాల్లో అలజడిరేగితే అది దేశ భద్రతకే ప్రమాదమవుతుందని అలాంటిది మణిపూర్ సంక్షోభం అంతర్యుద్ధస్థాయికి చేరటం యావత్ జాతిని కలవరపరుస్తుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వక్తలు ఆందోళన ప్రకటించారు. సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడ్డాయి,సంక్షోభం పరిష్కరించబడుతుందని




ప్రధాని మోదీ ప్రకటించి 5నెలలు దాటినా మణిపూర్ కుదుట పడలేదు సరికదా... పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు తయారైందన్నారు. జాతుల మధ్య ఘర్షణ కారణంగా 16నెలలుగా మణిపూర్ రావణ కాష్టంలా రగులు తోందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధికారి భావన్నారాయణ,విద్యావేత్త సింగరయ్య,బండి జమదగ్ని తదితరులు ప్రసంగించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**గుంటూరు ,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** గుంటూరు రైల్వే పోలీస్ పరిధిలో సమాచారం రాబడిన వివరాల మేరకు ఎవరో గుర్తు తెలియని మృతురాలు సుమారు 50సంవత్సరాలు వయస్సు కలిగి ఉండి బొంగరాలబీడు రైల్వే డిపో నుండి 108అంబులెన్స ద్వారా గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకురాగా చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు. అయితే మృతురాలి ఒంటిపై పచ్చరంగు వస్త్రాలు ధరించి మంది. మృతదేహాన్ని గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ శవాగారంలో భద్రపరిచారు. ఎవరికైనా వివరాలు తెలిసినట్లయితే జిఆర్‌పి పోలీస్టేషన్‌లో సంప్రదించాలని జిఆర్‌పి సిఐ అంజిబాబు తెలిపారు.



## వరద బాధితులను ఆదుకునేందుకు బాక్స్ ఆఫ్ కైండ్‌నెస్

**గుంటూరు విద్య,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని పలు కస్టమ్స్,జిఎస్టీ శాఖా కార్యాలయాల్లో "బాక్స్ ఆఫ్ కైండ్‌నెస్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 12నుండి 19వ తేదివరకు కొనసాగుతుంది. కస్టమ్స్,జిఎస్టీ శాఖల్లోని అన్ని విభాగాలకు చెందిన అధికారుల నుండి వరద బాధితులకు అవసరమయ్యే ఆ శాఖ కమీషనర్ సాధు నరసింహారెడ్డి,బాక్స్ ఆఫ్ కైండ్‌నెస్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు అధికారులు మరియు సిబ్బందిని ప్రోత్సహించడమే ఈ చొరవ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విజయవాడ వరద ప్రాంతాల్లో రెండు రోజుల పాటు కస్టమ్స్,జిఎస్టీ శాఖ




బాక్స్ ఆఫ్ కైండ్‌నెస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి తదితరులు

మందులు, దుప్పట్లు, సబ్బులు, హ్యాండ్‌వాష్‌లు, మస్కిటో కాయిల్స్, స్ప్రేలు, సర్ఫ్‌లు, క్లినింగ్ లిక్విడ్‌లు, శానిటరీ సామాగ్రి తదితర వస్తువులు బాక్స్ ఆఫ్ కైండ్‌నెస్ ద్వారా సేకరిస్తారు. ఈ విధంగా 8రోజులపాటు ఉద్యోగుల నుండి సేకరించిన వస్తుసామాగ్రినిక కిట్‌ల రూపంలో వరద బాధితులకు పంపిణీచేస్తారు. స్థానిక కన్నావారితోటలోని కేంద్ర జిఎస్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నిర్వహించిన రెస్క్యూ మరియు రిలీఫ్ ఆపరేషన్ లో చురుగ్గా పాల్గొన్న ఉద్యోగులకు, విద్యా వాలంటీర్లకు ఈ సందర్భంగా కమీషనర్ ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఎన్.మధుసూదనరెడ్డి,.జాయింట్ కమీషనర్ బి.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమీషనర్లు ఎం.నాగరాజు, రవికుమార్, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసి కళాశాల్లో అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగ అవకాశాలపై సదస్సు

**గుంటూరు విద్య,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** ఆంధ్రక్రైస్తవ కళాశాల్లో ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ మరియు ఆర్మీలో ఉన్నటువంటి ఉద్యోగాల పట్ల అవగాహన సదస్సులోపాల్గొన్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేజర్ అమర్‌దీప్ కుమార్ మాట్లాడుతూ దేశ సేవ కోసం యువత ముందుకు రావాలని అంతేకాకుండా ఆర్మీలో చేరిన ఉద్యోగస్తులకు ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. ఇలాంటి చారిత్రాత్మతక కలిగిన కళాశాలకు రావడం అదృష్టంగా భావిస్తూ కాలేజ్ ప్రిన్సిపాల్‌కి కృతజ్ఞత తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోజెస్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు ఎందరో



ఆర్మీలో ఉన్నారని అంతేకాకుండా రానున్న రోజుల్లో ఇంకా ఎందరో ఆర్మీ ఆఫీసర్లుగా తీర్చిదిద్దామని కొనియాడారు. అదేవిధంగా కార్యక్రమంలో 25ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఎల్.సాగర్ మరియు 2ఆర్మ్‌డ్ బెటాలియన్ ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ కె.రవి,మాజీ సైనికాధికారి సుబేదార్ అబ్దుల్ బేగ్ మరియు ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.


## సువాసినులకు పసుపు,కుంకుమ,గాజులు పంపిణీ

గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 : స్థానిక అరండల్‌పేటలోని శ్రీ అష్టలక్ష్మీ మందిరంలో జరిగిన కోటి కుంకుమార్చనలో భాగంగా గురువారం మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి సువాసినులకు అమ్మవారి గాజులు,పసుపు,కుంకుమ,గంధం అందించారు.



## ఈద్ మీలాద్ ఉన్ నబీ ముబారక్ లంగర్ షరీఫ్ ఏర్పాట్లు

**అమరావతి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** విశ్వప్రవక్త మహా మానవతావాది సమాజాన్ని శాంతివైపు నడిపించేదుకు అవతరించిన దివ్య చరితుడు హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం వారి జన్మదినోత్సవ వేడుకలు అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ వలి అల్లా వారి దివ్య ఆశీస్సులతో ఎఎబిఎస్‌టిఎ దర్బార్ చైర్మన్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ బాబా (అతా నిజాంబాబా) ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 14న ఆదివారం (జాగారం) జష్నె ఈద్ మిలాద్ ఉన్ నబీ వహమాతున్న బి సల్లల్లాహు అలైహివ సల్లం మీలాద్ సందర్భంగా జగత్ ప్రవక్త జన్మదినం సందర్భంగా కులమతాలకతీతంగా లంగర్ షరీఫ్ నిర్వహిస్తున్నట్లు దేశ విదేశాల నుండి ఈ కార్యక్రమంతో పాల్గొనే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొంటారని అతా నిజాంబాబా గురువారం మీడియాకు తెలిపారు.



## బుర్రి కుమార్‌రాజుకు శ్రీశ్రీ కళావేదిక ప్రశంసా పత్రం

గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 : ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ నాన్‌స్టాప్ కార్యక్రమాలతో 28 రికార్డులు కైవశం చేసుకున్న అతిపెద్ద ఏకైక సంస్థ శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ ప్రభంజనం ప్రతినెలా సాహితీ క్రతువులో భాగంగా తెలుగు జాతీయ కీర్తి శిఖరం ఎన్టీఆర్ అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ కవితా పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీశ్రీ కళావేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి కుమార్‌రాజును అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ (గంగాశ్రీ),జిల్లా రచయితల సంఘం సాహితీ మిత్రులు ఎస్.ఎం.సుభాని,బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి,నానా,తాటికోల పద్మావతి,సాహితీమిత్రులు సయ్యద్ జానీభాషా,చిలకా అనిత తదితరులు అభినందనలు తెలిపారు.

## అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 :** క్షణికావేశంలో ఎంతోమంది తమ జీవితాలకు ఆత్మహత్య రూపంలో ముగింపు పలకటం అత్యంత భాధాకరమైన విషయమని నిరాశను జయిద్దాం బతికి సాదిద్దాం అనే నినాదం విస్తృతంగా ప్రచారంలోనికి రావాల్సి ఉందని అవగాహనలో జరిగిన సభలో పాల్గొన్న ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ ,డిప్రెషన్, కుంగుబాటులపై మాట్లాడారు. అవగాహన సంస్థకార్యాలయంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ కార్యక్రమం అవగాహన ఆరోగ్యసభ బృందం ఆధ్వర్యంలో



నిర్వహించబడింది .కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది 8లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తదితర సంస్థల నివేదికలు తెలియజేస్తున్నామని రోజుకి 3000 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే అందరూ ఆలోచించాల్సిన విషయమన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు నారపరెడ్డి,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర తదితరులు ప్రసంగించారు.

## మనిషిని కదిలించి.. కరిగించే మహత్తరశక్తి సంగీతానిది...

గుంటూరు కల్చరల్,ప్రభాతవార్త,సెప్టెంబర్ 12 : మనిషిని కదిలించి,కరిగించే మహత్తరశక్తి సంగీతానిదని,ఆనందం,ఆవేశం,వినటం,విషాదం సమయ సందర్భమేదైనా దానికి గళమిచ్చేది సంగీతమేనని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ గాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి గాయకుడు కోటిరెడ్డి అధ్యక్షత వహించగా,సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ పాటలేని ప్రపంచాన్ని ఊహించలేమని,నేటికి సంగీతానికి ఆదరణ తగ్గలేదని,జ్ఞాపక శక్తికి సంగీతం దివ్యౌషధం లా పనిచేస్తుందన్నారు. సీనియర్ గాయకుడు రత్నాజీ మాట్లాడుతూ సంగీతానికి స్పందించని మనిషి ఉండాడని,మనుషులే కాదు సంగీతానికి స్పందించని జీవులే ఉండవన్నారు. గాయనీ గాయకులు శివప్రసాద్,రేవతి,రజని,బాలూ యాదవ్,దిలిప్,కొలిమి శ్రీను,హైమా,పరమేశ్వరీ,రమేష్,సత్యనారాయణ,రామకృష్ణారెడ్డి,తదితరులు అద్భుతంగా పాటలు పాడారు.

# ఇక నోయిడాలో అడుగుపెట్టం

## 4వ రోజూ మ్యాచ్ రద్దుతో అఫ్ఘానిస్థాన్ అసంతృప్తి




**ఢిల్లీ:** భారత్‌లోని నోయిడా స్టేడియం పరిస్థితులపై ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము ఇంకెప్పుడూ నోయిడాకు రాబోమంటూ ఆ దేశ క్రికెటర్లు స్పష్టం చేశారు. నాలుగు రోజులుగా మ్యాచ్‌లు జరగక, హోటళ్లలోనే ఉండిపోవాల్సి వచ్చిందని, చివరకు నోయిడా స్టేడియంలో న్యూజిలాండ్, తమకు మధ్య ఇక 5 రోజుల టెస్ట్ మ్యాచ్‌లు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం కారణంగా గ్రేటర్ నోయిడా వేదికగా న్యూజిలాండ్–ఆఫ్గనిస్థాన్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు అయ్యే దిశగా సాగుతోంది. వర్షం కారణంగా నాలుగో రోజు గురువారం నాటి మ్యాచ్ సైతం రద్దయింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నోయిడాలోని షాహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ స్టేడియంలోని ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం నోయిడాలో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. మైదానం మొత్తాన్ని గ్రాండ్ స్టాఫ్ కవర్లతో కప్పి ఉంచారు. ఈ క్రమంలోనే గురువారం జరగాల్సిన నాలుగో రోజు ఆటను కూడా అంపైర్లు రద్దు చేశారు. అయితే ఆఖరి రోజైన శుక్రవారం కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో టెస్ట్ మ్యాచ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయే సూచనలు కన్పిస్తున్నాయి. కాగా వాస్తవానికి ఈ చారిత్రత్మక టెస్టు మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మ్యాచ్ కంటే ముందు కురిసిన కుండపోత వర్షాల వల్ల మైదానం చిత్తడిగా మారింది. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో వర్షంతో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేదు. దీంతో మైదానం రెడీ చేసేందుకు గ్రౌండ్ స్టాఫ్ తీవ్రంగాశ్రమించారు. అయితే 9వ తేదీ రాత్రి భారీ వర్షం కురవడంతో న్యూజిలాండ్, ఆఫ్గనిస్థాన్ జట్ల మధ్య తొలి రోజు మ్యాచ్ రద్దయింది. దీన్ని అధిగమించేందుకు మర్నాడు 10వ తేదీన జరిగే మ్యాచ్‌కు మరో అర్థగంట అదనంగా సమయం ఉంటుందని అంపైర్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10వ తేదీన జరగాల్సిన రెండో రోజు మ్యాచ్ కోసం మైదానంలో పదుల సంఖ్యలో గ్రౌండ్ సిబ్బంది పనిచేశారు. ల్యాండ్ స్కేప్‌గడ్డి గడుల్నితెచ్చి మైదానమంతా పరిచే పనిలో పడ్డారు. ఫ్యాన్‌లు అమర్చి మైదానం ఆరేలా కృషి చేశారు. కానీ ఔట్ ఫీల్డ్ మాత్రం చిత్తడిగా ఉండటంతో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా అంపైర్లు రెండో రోజు ఆటనూ రద్దు చేశారు. మూడో రోజు 11వ తేదీన కూడా తడితో మైదానం సిద్ధం కాలేదు. దీంతో మూడోరోజు కూడా టాస్ పడకుండానే రద్దయింది. అయితేఎలాగైనా మైదానాన్ని సిద్ధం చేసి నాలుగో రోజు 98 ఓవర్ల పాటు, ఆటను నిర్వహించాలని అంపైర్లు భావించారు. కానీ మళ్లీ నోయిడాలో వర్షం రావడం, మైదానం ఔట్ ఫీల్డ్ తడిగా మారడంతో 12వ తేదీ గురువారం నాడు జరగాల్సి నాలుగో రోజు ఆడను కూడా రద్దు చేశారు. దీంతో అటు ఆఫ్గన్ తోపాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నోయిడా గ్రౌండ్‌తో సమయం అంతా వృధా అయిందని అసహనానికి లోనయ్యారు.

## స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితికి స్వర్ణం



**ఢిల్లీ:** జాతీయ స్విమ్మింగ్‌లో తెలంగాణ యువతి వ్రితి స్వర్ణం సాధించింది. మంగుళూరు వేదికగా జరుగుతున్న 77వ జాతీయసీనియర్ ఆక్వాటిక్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రయువతి స్విమ్మర్ వ్రితి పతక జోరుదిగ్విజయంగా కొనసాగుతోంది. ఈత కొలనులో తనకు తిరుగులేదని మరోసారి చాటి చెబుతూ వ్రితి సత్తాచాటింది. మహిళల 100 మీటర్ల ప్రీస్టయిల్ విభాగంలో వ్రితి పసిడి పతకంతో మెరిసింది. ప్రత్యర్థులకు ధీటైన పోటీనిస్తూ ముందుకు సాగిన వ్రితి 17:45:63 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఇకకర్నాటకు చెందినశిరిన్ 17:50:61 సెకన్లలో, ఢిల్లీకి చెందిన భవ్యసచ్‌దేవ్ 18:00:28 సెకన్ల టైమింగ్‌లో వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించుకున్నారు.

## చెస్ ఒలింపియాడ్‌లో భారత్ శుభారంభం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహిళల, పురుషుల జట్లు అలవోక విజయాలతో శుభారంభం చేశాయి. హంగేరీలోని బుడాపెస్ట్‌లో ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో జమైకా జట్టుతో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3.5–0.5తో గెలుపొంగదింది. భారత్ జట్టులోని వైశాలి 29 ఎత్తుల్లో క్లార్క్ అడానిపై, తానియా సచ్‌దేవ్ 41 ఎత్తుల్లో గాబ్రియేలా వాట్సన్‌పై, దివ్య దేశ్‌ముఖ్ 76 ఎత్తుల్లో రాచెల్ మిల్లర్‌పై విజయం సాధించగా, రెహానా బ్రౌన్‌తో జరిగిన గేమ్‌ను వంతిక అగర్వాల్ 53 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. భారత్ స్టార్ ద్రోణవల్లి హారికకు ఈ మ్యాచ్‌లో విశ్రాంతి ఇచ్చారు. మరోవైపు ఈ మెగా టోర్నీలో మొరాకోతో జరిగిన పురుషుల తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 4–0తో గెలుపొందింది. తొలి రౌండ్ గేముల్లో ప్రజ్ఞానంద 30 ఎత్తుల్లో మొహమ్మద్ తిసిర్‌పై, అర్జున్ 40 ఎత్తుల్లో ఎల్బియా జాక్వెన్‌పై, విదిత్ 128 ఎత్తుల్లో మెహదీ పియరీపై, హరికృష్ణ 33 ఎత్తుల్లో అనస్ మొయాద్‌పై విజయం సాధించారు. మొరాకో బలహీన ప్రత్యర్థి కావడంతో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌కు విశ్రాంతినిచ్చింది. కాగా రెండేళ్ల క్రితం చెన్నై ఆతిథ్య మిచ్చిన చెస్ ఒలింపియాడ్‌లో భారత్ మహళల, పురుషుల జట్టు కాంస్య పతకాలు సాధించాయి.

## ఛాంపియన్స్ ట్రోఫీలో తిరుగులేని భారత్
### నాలుగో విజయంతో సెమీస్



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ–2024లో భారత్ హాకీ జట్టు తిరుగులేని విజయాలను నమోదు చేస్తోంది. ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదు ఉన్న భారత్, అదే ఊపుతో వరుసగా నాలుగో విజయంతో టోర్నీలో సెమీస్ బెర్తు దక్కించుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇప్పటి వరకూ జరిగిన ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గగా, దక్షిణ కొరియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు 3–1 తేడాతో విక్టరీ కొట్టింది. దీంతో టోర్నమెంట్‌లో సెమీస్‌కు చేరిన తొలి జట్టుగా భరత్ హాకీ టీమ్ ఘనత సాధించింది. టీమిండియాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 9వ నిముషం, 43వ నిముషంలో రెండు గోల్స్‌తో అదరగొట్టగా, అరైజీత్ సింగ్ 8వ నిముషంలో ఒక గోల్ సాధించాడు. అటు ప్రత్యర్థి దక్షిణ కొరియా జట్టు నుండి గోల్‌ను జిహున్ యాంగ్ 30వ నిముషంలో ఒక్కడే గోల్ సాధించాడు. ఇక ఈ టోర్నీలో భాగంగా ఈ నెల 14వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

## టీమిండియాకు ఆస్ట్రేలియా చెక్
### బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మాస్టర్ ప్లాన్



**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఆటగాళ్ల ఎంపికపై వివిధ జట్లు కసరత్తు చేస్తున్నాయి. ఈ గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా తన తప్పులను సరిదిద్దుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు టీమిండియాకు చెక్ పెట్టే దిశగా జట్టు కూర్పు చేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న టెస్ట్ స్పెషలిస్ట్ స్టీవ్ స్మిత్‌ను టీమిండియాతో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 4వ స్థానంలో ఆడేలా మర్పు చేసింది. వాస్తవానికి డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత, టెస్టుల్లో ఓపెనర్‌గా స్టీవ్ స్మిత్ రంగంలోకి దిగాడు. ఉస్మాన్ ఖవాజాతో పలు మ్యాచ్‌లలో ఓపెనర్‌గా ఆడిన స్మిత్ వాటిల్లో రాణించాడు. అయితే గత కొద్ది నెలుగా ట్రావిస్ హెడ్ ప్రతీ ఫార్మటులోనూ రాణిస్తుండటంతో, డిసెంబరులో టీమిండియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో స్మిత్ నాలుగో స్థానంలో, హెడ్ ఓపెనర్‌గాను బరిలోకి దించేందుకు ప్లాన్ చేసింది. స్టివ్ స్మిత్ ఇప్పటి వరకూ 109 టెస్టులు ఆడాడు. ఇందులో అతను 56.97 సగటుతో 9,685 పరుగులు చేశాడు. ఇక స్మిత్ ఓపెనర్‌గా 4 టెస్టులు ఆడాడు. ఈ సమయంలో అతడు 28.50 సగటుతో 171 పరుగులు చేశాడు. అలాగే బోర్డర్ గవ్కార్ ట్రోఫీలో ఉస్మాన్ ఖవాజాతో ట్రావిస్ హెడ్ ఓపెనింగ్ జోడీగా బరిలోకి దిగుతాడు. దీంతో టాప్ 4 స్థానాల్లో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ చేయనున్నారు. ఆస్ట్రేలియాకు ఇది ది బెస్ట్ టాప్ 4గా చెప్పవచ్చు. కాగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నవంబరు నెల నుండి ప్రారంభమవుతుంది. ఈ రెండు జట్లు 5 టెస్టు మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ నవంబరులో పెర్త్‌లో జరగనుంది. చివరి మ్యాచ్ 2025 జనవరి 3వ తేదీ నుండి సిడ్నీలో జరుగుతుంది.

## పెట్రోడీజిల్ ధరలు తగ్గే ఛాన్స్..




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా పడిపోయాయి. కొన్ని వారాల క్రితం బ్యారెల్ చమురు ధర 80 డాలర్లకుపైగా ఉండగా, ప్రస్తుతం క్రూడాయిల్ ధర 70–72డాలర్ల స్థాయిలో ట్రేడయింది. మరికొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే భారత పౌరులకు త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరల భారం నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. ఇదే విషయన్ని పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ సూచనప్రాయంగా వెల్లడించారు. అంతర్జాతీయంగా ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర మూడేళ్ల కనిష్టానికి చేరింది. 2021 డిసెంబర్ తర్వాత బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల దిగువకు చేరింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మందగమనం కొనసాగుతుండడమే దీనికి కారణం. క్రూడాయిల్ ధరలు తగ్గిన వేళ చమురు ఉత్పత్తిని తగ్గించాలని ఒపెక్‌ప్లస్ దేశాలు భావిస్తుండగా, ఉత్పత్తిని పెంచాలని భారత్ కోరుతోంది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్‌ను వీలైనంత ఎక్కువగా దిగుమతి చేసుకునేందుకు చమురు కంపెనీలు చూస్తున్నాయని పెట్రోలియం శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు యేడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున ప్రభుత్వం తగ్గించింది. జమ్ము–కశ్మీర్, హరియాణ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల ఎన్నికలు కూడా ఉండడంతో మరోసారి పెట్రో ధరల కోతకు అవకాశం ఉందనది మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## తొలిసారి 83వేల పైకి సెన్సెక్స్..




**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు పరుగులు పెట్టాయి. ముఖ్యంగా రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 83వేల స్థాయికి చేరింది. తర్వాత స్వల్పంగా క్షీణించింది. నిఫ్టీ కూడా 450కిపైగా పాయింట్లు లాభపడింది. ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు పెరిగి రూ.466 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1439.55 పాయింట్లు పెరిగి 82,962.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 470.45 పాయింట్లు పెరిగి 25,388.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 డాలర్లుగా ఉంది. నెస్లే ఇండియా, మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూస్టీల్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆగస్టు నెలకు సంబంధించి ద్రవ్యోల్బణం స్వల్పంగా 0.28శాతం మేర పెరిగింది. అయినప్పటికీ, ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలు మరింత బలపడ్డాయి. ప్రపంచ మార్కెట్లకు ఇది పాజిటివ్‌గా మారింది. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ చమురు ధర 72 డాలర్ల వద్ద ట్రేడయింది. చైనా నుంచి డిమాండ్ తగ్గడమే దీనికి కారణం. అయితే చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది పాజిటివ్ అంశం కావడంతో మార్కెట్ల పెరుగుదలకు దోహదం చేసింది.

## వాణిజ్యం

### స్పామ్ కాల్స్‌పై పోరు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** టెలికం యూజర్లను తీవ్రంగా వేధిస్తున్న అవాంఛిత కాల్స్, మెసేజ్‌ల సమస్యకు చెక్ పెట్టేందుకు టెలికం కంపెనీలు సిద్ధమయ్యాయి. తమ మధ్య పోటీని పక్కన పెట్టి, ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ముందడుగు వేశాయి. ఈ విషయంలో భారతీ ఎయిర్‌టెల్ చొరవ చూపింది. కమర్షియల్ కాల్స్ కోసం వినియోగించే కార్పొరేట్ కనెక్షన్ల వివరాలు పంచుకోవాలని, వీటిపై పర్యవేక్షణ కోసం ఏకీకృత విధానం ఉండాలని ప్రతిపాదించింది. ఈ మేరకు కంపెనీ సిఇఒ గోపాల్ విఠల్, రిలయన్స్ జియో వొడాఫోన్ ఐడియా, బిఎస్‌ఎన్‌ఎల్, టాటా టెలీ సర్వీసెస్‌కు లేఖ రాసినట్లు ఒక కథనం పేర్కొంది. రోజూ లక్షల మంది ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. స్పామ్ కాల్స్ విషయంలో టెలికం విభాగం, ట్రాయ్ ఇటీవల కాలంలో పలు చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. ఇందులో భాగంగా స్పామ్, ఫిషింగ్ యాక్టివిటీ



ని అడ్డుకునేందుకు పరిశ్రమ వర్గాల మధ్య సహకారం కూడా అవసరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో గోపాల్ విఠల్, ఇతర టెలకం కంపెనీలకు లేఖ రాశారు. కార్పొరేట్ కనెక్షన్ల పేర్లు, యాక్టివ్ నంబర్లను నెలవారీ పంచుకోవాలని పేర్కొన్నారు. తాము అందుకు సిద్ధంగా ఉన్నామని, ఇతర కంపెనీలు కూడా కలిసి రావాలని సూచించారు. తమ ఎంటర్‌ప్రైజెస్ కస్టమర్ డేటాను పంచుకోవడం వల్ల తమ ఆదాయంపై ప్రభావం పడుతుందని ఇన్నాళ్లు ఈ తరహా కీలక డేటాను పంచుకోవడంలో కంపెనీలు వెనకడుగు వేసేవి. స్పామ్ కాల్స్ పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో అటు వినియోగదారులకు, పరిశ్రమకు కూడా శరాఘాతంగా మారిన వేళ టెల్కోలు డేటా బదిలీకి ముందుకు రావడం శుభపరిణామం అని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో కమర్షియల్ సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ 150 నుంచి 170 కోట్ల సందేశాలు వినియోగదారులకు వెళుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.నెలవారీగాచూస్తే 550కోట్ల పైమాటే.

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిస్టింగ్ అదుర్స్..




**ముంబై, సెప్టెంబరు 12:** దేశంలోని అతిపెద్ద ఐపిఒల్లో ఒకటిగా వస్తున్న బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ షేర్లు అరంగేట్రానికి ముందే రికార్డులను సొంతం చేసుకుంది. ఇప్పటికే చాలా మంది పెట్టుబడిదారులు ఐపిఒల్లో షేర్ల కోసం బెట్టింగ్ వేశారు. ఈక్రమంలో ఇన్వెస్టర్లలో ఉత్కంఠ కొనసాగుతోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సోమవారం ప్రారంభమైన కొద్ది గంటల్లోనే అది పూర్తైంది. ఇష్యూ తెరవకముందే కంపెనీ శుక్రవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.1,758 కోట్లను సమీకరించింది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ కోసం ఒక్కో షేరు ధర రూ.66–70గా నిర్ణయించిన విషయం విదితమే. మొత్తం రూ.6,560 కోట్ల విలువైన ఐపిఒలో రూ.3వేల కోట్లకు ఆఫర్‌ఫర్ సేల్ కూడా ఉందని కంపెనీవెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తాజా ఐపిఒ తీసుకురాబడింది. ప్రముఖ అప్పర్ లేయర్ నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు సెప్టెంబరు 2025 నాటికి స్టాక్ ఎక్చేంజీలలో జాబిత చేయబడాలని సెంట్రల్ బ్యాంకు సూచించిన విషయం విదితమే. సెప్టెంబర్ 16న స్టాక్ మార్కెట్లలో జాబితా కానున్నాయి.

## తగ్గిన పామాయిల్ దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశీయంగా తగినంత స్టాక్ ఉండడం, ప్రతికూల మార్జిన్ల కారణంగా ఆగస్టులో భారతదేశ పామాయిల్ దిగుమతులు తగ్గినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రపంచంలోని అతిపెద్ద పామాయిల్ దిగుమతిదారు అయిన భారత్, కీలక ఉత్పత్తిదారులైన ఇండోనేషియా, మలేషియా నుంచి తక్కువ కొనుగోళ్లను జరపడంతో ఆయా దేశాల్లో అధిక స్థాయిలో నిల్వలు పేరుకుపోయాయి. మొత్తం పామాయిల్ దిగుమతులు జులై నుంచి ఆగస్టులో 26శాతం పడిపోయి 797,482 మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని ఎస్‌ఇఎ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే సమయంలో సోయాయిల్ దిగుమతులు 16శాతం పెరిగి 4,54,639 టన్నులకు చేరు కోగా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు 22.5 శాతం తగ్గి 2,84,108 టన్నులకు చేరుకున్నాయి. పామ్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ల దిగుమతులు తగ్గడం వల్ల దేశం మొత్తం ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 17శాతం తగ్గి 1.53 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. పామాయిల్ ధర సోయాయిల్‌తో పోలిస్తే ఎక్కువగా ఉండడం కారణంగా రిఫైనర్లు పామా యిల్ నుంచి సోయాయిల్‌కి మారుతు న్నారు. సెప్టెంబరులో సోయాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను తక్కువ కొనుగోలు చేయడం వల్ల ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు తగ్గవచ్చని సిసిఎన్ రీసెర్చ్ మేనేజింగ్ పార్ట్‌నర్ రాజేష్ పటేల్ అంచనా వేశారు. అదే సమయంలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా 8,00,000 టన్నులకు పెరగవచ్చని అన్నారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయాయిల్, సన్‌ఫ్లవర్ నూనెను దిగుమతి చేసుకుంటుంది.



## మారుతి నుంచి కొత్త సిఎన్‌జి కారు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా మార్కెట్లోకి సిఎన్‌జి కొత్త మోడల్‌ను విడుదల చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న స్విఫ్ట్ వేరియంట్‌లోనే అధిక ఇంధన సామర్థ్యంతో ఎస్–సిఎన్‌జిను తీసుకొచ్చింది. దీని ప్రారంభ ధర రూ.8.19 లక్షలు. ముఖ్యంగా ఈ కారు కిలో సిఎన్‌జితో 32.85 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ లాంచ్‌లో భాగంగా ప్రకటించింది. కొత్త లాంచ్‌తో కంపెనీ తన సెగ్మెంట్‌లో దేశీయఅత్యంత ఇంధన–సమర్థవంతమైన ప్రీమియం హ్యాచ్ బ్యాక్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే దాని పోర్ట్‌ఫోలియోలో 14 సిఎన్‌జి మోడల్‌లను కలిగి ఉంది. మారుతి సుజుకి స్విఫ్ట్ పెట్రోల్‌ను విడుదల చేసిన నాలుగు నెలల తర్వాత ఈ కొత్త వేరియంట్‌ను మార్కెట్లోకి తెచ్చింది. కొత్త స్విఫ్ట్ సిఎన్‌జి 1.2–లీటర్ జెడ్–సిరీస్ డ్యూయల్ వివిటి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది గరిష్టంగా 69.75 పిఎస్ పవర్, 101.8 ఎన్ఎం పీక్ ట్విస్టింగ్ ఫోర్స్‌ను అందిస్తుంది. కారు లోపల 7 అంగుళాల స్మార్ట్ ప్లే ప్రో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, సుజుకి కనెక్ట్ సూట్, వెనక ఎసి వెంట్‌లు, 60:40 స్ప్లిట్ రియర్ సీట్లు, భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్లస్, హిల్ హోల్డ్ వంటి ఫీచర్లను కలిగి ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14